# ఎన్నికల్లో మైలవరం నుంచి పోటీ చేస్తా: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** మైలవరం నుంచి వచ్చే ఎన్నికల్లోను పోటీ చేస్తానని ఆ నియోజకవర్గ ఎంఎల్‌ఏ వసంత కృష్ణ ప్రసాద్(కెపి)స్పష్టం చేసారు.సీఎం జగన్ ఆదేశాలను గౌరవిస్తానన్నారు.అవి తనకు శిరోధార్యమన్నారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సోషల్ మీడియా విశ్వవ్యాపిత సమస్యగా మారిం దన్నారు. తాను సీఎంవోకు వెళ్ళి సీఎం జగన్‌ను కలిసిన మాట నిజమన్నారు. అయితే నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు,నిధుల కేటాయిం పు తదితరంశాలపై సీఎం జగన్ తనతో మాట్లాడన్నారు.ఈ విషయంలో తాను ఎవ్వరి మాటలు పట్టి ంచుకొనవసరం లేదని సీఎం జగన్ స్పష్టం చేసారన్నారు. ఎవ్వరి ప్రయత్నాలు వాళ్ళు చేస్తారు.ఏవో చెప్పుకుంటారు, వాటిని లెక్క చేయకుండా తన పనిని తాను చేసుకోవాలని సీఎం జగన్ సూచించారన్నారు.2019లో గతంలో నందిగామలో సానుభూతి ఓట్లతో తనను ఓడించిన వ్యక్తిపై గెలవా లన్న ఉద్దేశంతోనే మైలవరం నుంచి పోటీ చేసి గెలిచానన్నారు.మైలవరం ప్రజలు ఎప్పుడు తనకు అండగా ఉంటారని స్పష్టం చేసారు..మైలవరం నియో జక వర్గం నుంచి తాను గాని,తన సోదరు డినిగాని అధికార పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలబ డాలనే దిశలో మంత్రి జోగి రమేష్ విస్తృతంగా ప్రయత్నాలు చేసారు.ఈ దశలో వసంత రాజకీయాలకు దూరంగా ఉంటానని,ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించారు.దాంతో వసంతను అధి ష్టానం బుజ్జగించింది.అక్కడి ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా కెపినే మైలవరం నుంచి తిరిగి పోటీలో నిలబడుతున్నారు.

# శివయ్య ఆలయంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి పూజలు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ఎస్‌పిసిర్ భగేల్ కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు.ఆయన రాక సందర్భంగా దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.మంత్రి ఆలయానికి వచ్చిన తరువాత డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్యతో తాము ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. దాంతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య ఆలయ ఇన్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో ఏర్పాటు చేసారు. పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలు తీర్థ ప్రసాదాలను అందించారు.కాగా బిజెపి నాయకులు కోలా ఆనంద్‌కుమార్,బి.చంద్రప్పలు మంత్రిని కలసి స్వాగతం పలికారు.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.


BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

### బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(16-01-24): అక్కయ్యపాలెం జిఎల్; PI90GOL5863327. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5863241, 5913673, 5985243. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5878110, 5905280, 5905514. అనంత్‌పూర్; P567GOL5905306. భీమవరం భీమవరం జీఎల్; P519GOL5869881. చీరాల సంత బజార్ I; P6R9GOL5821779, 5856232, 6001800. కడప; P583GOL5919139. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5821587, 5871303. ద్వారకానగర్ జీఎల్; PI52GOL5857078, 5919552, 5919393, 5923882, 5923967, 5955593, 5985178. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; P566GOL5968236. గుడివాడ; P563GOL5860189, 5868030, 5907417, 5907894, 5907603, 5908057, 5965052, 5975301. గూడూర్; P5N7GOL5969976. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; P443GOL5846256, 5870045, 5947555, 5948003, 5948117, 5954696, 5986454, 5992814. (17-01-24) హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58GOL5868829, 5896193, 5916800. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; P4J6GOL5863910, 5934471, 5946910. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL5807730, 5831379, 5885132, 5953994, 5964589. కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; P469GOL6014544. కంచర పాలెం జిఎల్; PI54GOL5879550, 5943253, 5957136, 5959924, 5968093, 6015763. కాశీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; P6X9GOL5833932, 5907502, 5907646, 5907323, 6005712. కొత్తపేట గుంటూర్; P73FGOL5884156. కూర్మన్నపాలెం జిఎల్; PI57GOL5840327, 5849378, 5855176, 5879834, 5886803, 5913668, 5913746, 5927293, 5976844, 5976938, 6005372, 6014570. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482GOL6002837. (18-01-24) మదనపల్లె; P6Q8GOL5859848, 5934272, 5943176, 5987743. మధురవాడ జీఎల్; PI93GOL5844447, 5905533. మార్కాపూర్; PW03GOL5925676. మర్రిపాలెం జీఎల్; PI94GOL5847672, 5935670. నంద్యాల శ్రీనివాస్ నగర్ జీఎల్; P4J5GOL5954050, 5985211, 5994932, 6015210, 6014607. నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; P6W7GOL5896601, 5914075, 5987382. నెల్లూరు; P468GOL5883698, 5934710, 6001583. నెల్లూరు జిఎల్; P19IGOL5919285, 5958288, 5958471, 5957894, 5959187, 5958120. నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట్ జిఐ; PXB4SGL5838734. నెల్లూరు వేదాయపాలెం జీఎల్; PXB5SGL5835501, 5835228, 5832903. కొత్త గాజువాక జిఎల్; PI53GOL5822748, 5823030, 5823260, 5849094, 5878062, 5928078, 6004787. పాత గాజువాక జిఎల్; PB47GOL5832972, 5846952, 5924148, 5935506, 5955208, 5978371, 5994887, 6002692, 6018165. ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; P564GOL5863000, 5884539, 5917247, 5917068, 5986245, 6005048. పెద్దవాల్తైర్ జీఎల్; PI56GOL5869520, 6005206. పెందుర్తి జీఎల్; PI92GOL5840186, 5840029, 5845294, 5868173, 5868325, 5868266, 5876943, 5913024, 5924693, 5957773, 5964481, 5985812, 5983691, 6001280, 6017615. (19-01-24) రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PW04GOL5846904, 5855800, 5871150, 5904903, 5943345, 5954210, 5978073, 6015473. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; P467GOL5895901. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL5822036, 5855160, 5897284. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5839043, 5924499, 5978132, 5975705, 5986276, 5985497, 5983581, 6003151. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I; PX96GOL5917546, 5917365, 5928837. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; P25WGOL5938132. సూళ్లూరుపేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PT47GOL5808111, 5816407, 5958169, 6002145. (20-01-24) తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; P6F5GOL5845438, 5845800, 5887255, 6016219. తెనాలి; P5L0GOL5859868, 5895549. తిరుపతి; P442GOL5815929, 5876548, 5956605, 5956713, 6003712, 6003864. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL5954349. తిరుపతి లీలామహల్ ఎల్; PNB1SGL6018271. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL5869291, 5880396, 5880233. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలనీ జీఎల్; PA76GOL5916967, 5968454, 5968595. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9SGL5869945, 5914084, 5934703, 5958527, 5977140, 6001133. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL5825980, 5826254, 5830306, 5830255, 5935158, 6006244. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL5875942, 5953985. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL5815661, 5854447, 5967298, 5975698, 5975557, 6016038. విజయవాడ లాబ్బీపేట్ జీఎల్; P409GOL5808942, 5809004, 5824590, 5955527, 5993489, 5993402. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL5978036, 5986072. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL5896544. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL5860471. వైజాగ్; P408GOL5816435, 5815817, 5849312, 5859817, 5884403, 5895601, 5917616, 5976252, 5978533, 6013875. వైజాగ్ గోపాలపట్నం జిఎల్; PB91GOL5849187, 5887527, 5955749, 6015961. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; P470GOL5831169, 5917817, 5955046, 5955520, 5954913, 5956143.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

emtpy file:Layout 1 1/1/02 9:00 AM Page 1



## జగన్‌రెడ్డి హామీలు నీటిమూటలే : బుద్ధ



విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఎన్నికలకు ముందు పాదయాత్రలో జగన్‌రెడ్డి ఉమ్మడి విశాఖ జిల్లాలో 44 హామీలు బహిరంగ సభల్లో ఇచ్చి ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని, ఇచ్చిన హామీలను 95.5శాతం అమలు చేశామని గొప్పలు చెప్పిన జగన్‌రెడ్డి నూటికి నూరుశాతం ఏ ఒక్క హామీని అమలు చేయకుండా నాలుగు సంవత్సరాల ఆరు మాసాలు కాలం గడిపేసారని, ఇది ముమ్మాటికీ విశాఖ అనకాపల్లి జిల్లా ప్రజలను మోసం చేయడమేనని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తామని నియోజకవర్గానికి యూనిట్‌గా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కోపరేటివ్ రంగంలో డైరీలను ఏర్పాటు చేస్తామని బ్రాండిక్స్ ఉద్యోగులకు న్యాయం చేస్తామని నావెల్ బాధితులకు కేంద్రంతో మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పిన వాగ్దానాలను గాలికి వదిలేసారని, చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని నష్టాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలను ఆదుకుంటామని, మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరణ చేస్తామని చోడవరం షుగర్ ఫ్యాక్టరీకి బకాయిలు ఉన్న 100 కోట్లు చెల్లిస్తామని పరిశ్ర మంలో స్థానికులకే 75శాతం ఉద్యోగాలు ఆశలు కల్పించి వారికి తీరని అన్యాయం చేశారన్నారు. అసైన్డ్ భూములకు రక్షణ కల్పిస్తామని చెప్పి వైసీపీ పెత్తందారులకు అప్పనంగా అప్పటించడానికి జీవో విడుదల చేశారని పాయకరావుపేటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు ఊసే లేదని నక్కపల్లి ఆసుపత్రిలో 30పడకల ఆసుపత్రిగా మారుస్తామని చెప్పి కాగితాలకే పరిమితమైందని ఆడుదాం ఆంధ్ర అని చెప్పి విశాఖపట్నంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నమ్మబలికి మోసం చేశారని కేజీహెచ్ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు డాక్టర్లు నర్సులు నియమిస్తామని చెప్పి కేజీహెచ్ బ్యాంకులకు తాకట్టు పెట్టారని నర్సీపట్నంలో పెద్ద బోడ్డేపల్లి రెసిడెన్సియల్ స్కూల్ ను కాలేజీగా మారుస్తామని చెప్పి శంకుస్థాపన కూడా నోచుకోలేదని నాతవరం మండలంలో సరుగుడు వరకు రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని చెప్పి ఒక్క రూపాయిగా నిధులు మంజూరు చేయలేదని నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి చేస్తామని హామీలు ఓరెత్తించారని ఉత్తరాంధ్ర బాబు జగ్జీవన్ రామ్ సుజల స్రవంతి పథకాన్ని పూర్తిచేసి త్రాగునీరు సాగునీరు పరిశ్రమలకు నీరుఅందిస్తామని చెప్పి ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయకుండా కాలయాపనతో పబ్బం గడుపుకుంటూ అటు రైతాంగాన్ని ఇటు విశాఖ వాసులను నట్టేట ముంచేసారని, పోలవరాన్ని పూర్తిచేసి రైవాడకు నీరు అందిస్తామని చెప్పి మాయ చేశారని పోలవరం ప్రాజెక్టును అవినీతియమం చేసి కాంట్రాక్టులకు ప్రాజెక్టు వ్యయం పెంచి రేట్లకు తమ బినామీలకు నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టర్లుకు కట్టబెట్టారని, అనకాపల్లి జిల్లా ప్రజలు జగన్ మాటలు నమ్మి అందలం ఎక్కిస్తే ఒక్క హామీని నెరవేర్చుకండా మాటాలతో కాలయాపన చేసి పేదలకు పట్టాల పేరుతో బడుగు బలహీన హరిజన గిరిజన భూములను వైసీపీ చోట మోట నాయకులుకు కొనుగోలు చేసి బలవంతంగా లాక్కొని ప్రభుత్వానికి రైతుల నుంచి కొనిపదిరెట్లు అధికంగా అమ్ముకుని సొమ్ము చేస్తున్నారని జగన్ హామీలు నీటి మూట లేవని నాగ జగదీష్ ఏద్దేవా చేశారు. రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు ధనాల విష్ణుచౌదరి, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కొట్ని రామకృష్ణ పార్లమెంటు ఆర్గనైజింగ కార్యదర్శి కుప్పిలి జగన్, 83వ వార్డు ప్రధాన కార్యదర్శి మల్లా శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## తాసుబెల్లి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడిగా గంట్ల

### -నియామక పత్రాన్ని అందజేసిన చైర్మన్ - జనవరి 28న సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు



విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

సమాజ సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న ప్రతిష్టాత్మకంగా తాసుబెల్లి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులుగా సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార ్యదర్శి గంట్ల శ్రీనుబాబు నియమిస్తూ ఫౌండేషన్ చైర్మన్ టి.శంకరనాయుడు ప్రకటించారు. ఇందుకు సంబందించి నియామక ఉత్తర్వులను శుక్రవారం ఇక్కడ అక్కయ్యపాలెం లోని సంస్థ కార్యాలయంలో శ్రీనుబాబు చైర్మన్‌చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ శంకరనాయుడు మాట్లాడుతూ సామాజిక సేవలో గంట్ల శ్రీనుబాబు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సింహాచలం దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా నేవల్ డాక్‌యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షునిగా విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యుడిగా, పలు దేవాలయాల స్వచ్ఛంధ సంస్థల గౌరవ అధ్యక్షుడిగా నిరంతరం తనవంతు సేవలందిస్తున్నారని అందువల్లే తమ సంస్థలో భాగస్వాములు కావాలని కోరామన్నారు ఇదిలా వుండా తమ సంస్థ నిరంతరం రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత విద్యతో పాటు అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో తమ సంస్థ సేవలను మరింత విస్తృతం చేశామన్నారు. 25ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో జనవరి 28న సిల్వర్ జూబ్లీ వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. దేశ వ్యాప్తంగా నలుమూలల సేవలందిస్తున్న సేవా తత్పరులకు భారత సేవారత్న అవార్డులు అం దజేస్తు న్నట్లు చెప్పారు. అక్కయ్యపాలెం సాయిబాలజీ ఫంక్షన్ హాల్‌లో ఈ సిల్వర్ జూబ్లీ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఆయా కార్యక్రమాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని శంకరనాయుడు కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎర్రంశెట్టి సురేష్, అఖిల తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చైర్మన్ శంకరనాయుడు గంట్ల శ్రీనుబాబు సింహాద్రినాధుడి చిత్రపటాన్ని బహుకరించారు. తన సేవలను గుర్తించి తనను ప్రతిష్టాత్మకమైన సంస్థకు గౌరవ అధ్యక్షులుగా నియమించినందకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా తమ వంతు సేవలందించడం జరుగుతుందన్నారు.

## ఆలిండియా మేజర్ పోర్ట్స్ పోటీల్లో విజేతలకు అభినందనలు

### -నేడు ఘంటసాల,ఎన్టీఆర్, ఏఎన్ఆర్ శతజయంతి వేడుకలు



జగదాంబ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టుట్రస్టులో ఉద్యోగం చేస్తూ ఆలిండియా మేజర్‌పోర్ట్స్ సింగింగ్ కాంపిటేషన్‌లో క్లాసికల్‌లో, లైట్‌మూజిక్‌లో ద్వితీయస్థానం కైవసం చేసుకున్న పోర్టు ఉద్యోగి ఫణిభూషణ్, బాక్సింగ్‌లో షార్ట్‌పుట్ త్రోలోను విదేశాల్లో ప్రధమస్థానం పొందిన బాక్సర్, గాయకుడు జి.రామకృష్ణకు అభినందనలు తెలుపుతూ ఇద్దరికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని స్వరార్చన భూపతిరావును, స్వరమాధుర్యం ఎంవిఆర్ నాగేశ్వరరావును ఎమ్మెల్యే వాసుపల్లి గణేషకుమార్ అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఘంటసాల, ఎన్టీఆర్,ఎఎన్ఆర్ శతజయంతి వేడుకల సందర్భంగా ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఈనెల 30వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు జరగనున్న కార్యక్రమానికి అందరూ హాజరుకావాలన్నారు. ఈ సంగీత కార్యక్రమానికి ప్రముఖ గాయనీ, గాయ కులు ఆలపిస్తారని ముఖ్యఅతిధిగా పోర్టు ట్రస్టు సెక్రటరీ టి.వేణుగోపాల్, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, సిఐ లూథర్‌బాబు హాజరుకానున్నారని, ఈ కార్యక్రమానికి సోమేష్ బృందంచే వాయిద్య సహకారం ఉంటుందని, వ్యాఖ్యాతగా రూపవాణి వ్యవహరిస్తారని నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థులకు ఆటలూ అవసరమే : కలెక్టర్

### - విశాఖ వేలీ పాఠశాల గేమ్స్ ఫిస్టా .. 2023- 24 ప్రారంభం



జ్ఞానాపురం , డిసెంబరు 29, ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా ప్రావీణ్యం సంపాదించాలని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జునరావు అన్నారు. స్వాగతం అంటూ బాలలు ఆలపించిన నృత్యంతో కార్యక్రమం ప్రారంభమైంది. శుక్రవారం విశాఖ వేలీ పాఠశాలలో నిర్వహించిన గేమ్స్ ఫీస్టా 2023-24లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యతో పాటు విద్యార్థులు ఆట, పాటల్లో కూడా ప్రావిణ్యం సంపాదించాలన్నారు. తల్లిదండ్రులు కూడా బాలలకు గేమ్స్‌లో ప్రోత్సాహం కల్పించాల ని కోరారు. ఆటల్లో విద్యార్థులకు ఎంతో వికాసం లబిస్తుందన్నారు. విశాఖవేలీ పాఠశాల చైర్మన్‌గా తనకు బాలలు చూపిస్తున్న ప్రదర్శనలు అబ్బురపర్చుతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన గేమ్స్, ఇతర పోటీల్లో పతకాలు సాదించిన విద్యార్థినీ, విద్యార్థులకు కలెక్టర్ మెడల్స్, బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి పాఠశాల కీర్తిని మరింత ఇనుమడించారు. పాఠశాల నిర్వహించిన గేమ్స్‌లో విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులను అందజేశారు. ఎన్‌సిసి నేవీ, ఆర్మీ వింగ్స్‌కు చెందిన కేడెట్‌లు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్‌ను కలెక్టర్ అబినందించారు. ప్రిన్సిపాల్ స్వయంగా రూపకల్పన చేసిన ' మాది వివిఎస్ పాఠశాల' అనే గీతం సభికులను ఆకట్టుకుంది. బాలికలు నిర్వహించిన కరేటేతో పాటు అగ్నికీలల మధ్య దూకడం, ఇటుకలు పగుల గొట్టే సన్నివేశాలు అలరించాయి. బాలికలు మోటార్‌బైక్‌పై భారత్‌మాతాకు జై అంటూ నిర్వహించిన బైక్‌రైడ్ సబికుల హర్షధ్వానాలతో మారుమోగింది. వందలాది మంది విద్యార్థులతో పాటు వేలాది మంది పేరెంట్స్ కూడా ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి విచ్చేశారు. ప్రిన్సిపాల్ పాఠశాలలో నిర్వహించిన ఈ తరహా కార్యక్రమాలపై పేరెంట్స్ అబినందించారు.

## నైతిక విలువలు పెంపొందించే విధంగా విద్య ఉండాలి

### - ఘనంగా వి.టి.స్కూల్ సూపర్ ప్లాటినం వేడుకలు



విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించేదిగా విద్యావిధానం ఉండాలని ప్రముఖ గుండె వైద్యనిపుణులు సివి రావు అన్నారు. శుక్రవారం సీతంపేటలో విటి స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన పాఠశాల 77వ వసంతాల సంబరాలు మెగా జూబ్లీ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రతీ వ్యక్తి అభ్యున్నతికి పునాది రాయిగా నిలుస్తుందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పారిశ్రామిక ప్రగతికి భాగమయ్యే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. వ్యక్తి ప్రగతికి మార్గం చూపేదిగా విద్య నిలుస్తుందని చెప్పారు. పాఠశాలలో నిపుణులైన అధ్యాపకులు బోధనను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ప్రముఖ న్యాయవాది పి వి నారాయణరావు మాట్లాడుతూ విద్యతోపాటు విలువలను నేటి తరానికి అందించడంలో వి టి స్కూల్ ముందుందన్నారు. ఈ పాఠశాల నుంచి విద్యాభ్యాసం పూర్తిచేసి నేడు దేశ విదేశాలలో ఎందరో ఉన్నతంగా స్థిరపడ్డారన్నారు. ఇందటి సుదీర్ఘ ప్రస్థావనాన్ని కలిగిన విటి స్కూల్ విశాఖ చరిత్రలో తనకుంటూ ఒక పేజీని పదిలంచేసుకుందన్నారు. తమ పాఠశాలలో చదవుకున్న విద్యార్థులు నేడు ప్రపంచ వ్యాప్తంగా విభిన్న వృత్తుల్లో ఉన్నత స్థానాలలో స్థిరపడటం తమకు అమితమైన సంతృప్తిని ఇస్తోందన్నారు. నాటి నుంచి నేటి వరకు అత్యుత్తమ ప్రమాణాలతో ప్రజల ఆదరాభిమానులను పొందుతూ తమ పాఠశాల నాణ్యమైన విద్య అందరికీ చేరువ చేసే దిశగా కృషి చేస్తోందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పి. రమణరావు మాట్లాడుతూ పాఠశాల 77వ వార్షికోత్సవాలలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనతో మోగా జూబ్లీ వేడుకలను ప్రారంభించామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు సూపర్ వేడుకలల్లో భాగంగా ఎందరో మహానుభావులు అంటూ చిన్నారుల శాస్త్రీయ నృత్యప్రదర్శనతో వేడుకలను ప్రారంభించారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు జెకాం ఓ దిక్సూచి



జగదాంబ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు జెకాం ఒక దిక్సూచి అని జూనియర్ ఛాంబర్ ఆఫ్ కామర్స (జెకాం) ఒక దిక్సూచి అని జెకాం విశాఖపట్నం 2.0 గ్రూప్ కోచ్ ఎస్.రాజశేఖర్ అన్నారు. సంస్థ వార్షిక సంబరాలు శుక్రవారం ఆరిఫ్ సీరిసార్ట్స్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగాటేబుల్ కోచ్ రాజశేఖర్ మాట్లాడుతూ జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ సంస్థకు అనుబంధంగా జెసీస్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. మారుతున్న ప్రపంచ వాణిజ్యరంగానికి అనుగుణంగా యంగ్ బిజినెస్ లీడర్స్‌ను శక్తివంతంచేసి వ్యాపార అవకాశాలను అభివృద్ధి చేయడం జెకాం మిషన్‌లో భాగమని ఆయన పేర్కొన్నారు. టేబుల్ చైర్మన్ బి.చైతన్యరాజీవ్‌సంస్థ వార్షిక నివేదికను సమర్పించారు. ఆయన నేతృత ్వంలో ఎన్నో ఘన విజయాలు సాధించింది. తమ టేబుల్ సాధించిన విజయాలను ఆయన వివరించారు. ప్రస్తుత 48 మంది వివిధ రంగాలకుచెందిన వ్యాపార, పారిశ్రామికవేత్తలుసభ్యులుగా అభివృద్ధిపథంలో నడుస్తుందన్నారు. సంస్థ నిర్వహించిన కార్యక్రమాల ద్వారా కొత్తగా బిజినెస్ ప్రారంభించిన ఎందరో యంగ్ ఎంట్రపెన్యూర్స్‌కి ప్రోత్సాహం లభించిందన్నారు. కోట్ల రూపాయలు లావాదేవీలు జరగాలన్నది తమ లక్ష్యంకాగా దాన్ని అధిగమించి వ్యాపార లావాదేవీలు జరిగాయన్నారు.నూతన చైర్మన్‌గా డి.శివగుప్తా, సెక్రటరీగా కెఎంకె రమేష్, ట్రెజరర్ వి.శ్రీరంగా, డైరెక్టర్స్ ఎస్.నవ్య,రుషి ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఎం.హేమంత్, సూర్యతేజ, కె.లక్ష్మణరావు, కె.సురేష్, వి.ప్రవీణ్, కె.మారుతీ,పి.వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధం ఎక్కడ జగనన్న

### - వైసీపీ వాగ్ధానంపై భగ్గుమన్న మహిళలు



విశాఖసిటీ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

తాము అధికారంలోకి రాగానే దశలవారీగా మద్యనిషేధం చేస్తామని గద్దెనెక్కిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు నాటి వాగ్ధానాన్ని అమలు చేయకపోగా ఇంకా మద్యాన్ని పెంచి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఎపి.మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం.డి.బేగం ఆరోపించారు. మద్యాన్ని నియంత్రిస్తామని ఎన్నికల వాగ్దానాన్ని తుంగలో తొక్కిన జగన్‌మోహన్‌రెడ్డి విధానాలను నిరసిస్తూ శు క్రవారం హెచ్‌బి.కాలనీలో గల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బేగం మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడుజగన్‌తాము అధికారంలోకి రాగానే మహిళ పుస్తులు తెంపే మద్యాన్ని నియంత్రిస్తామని చెప్పి అధికారం చేపట్టారని ఆమె తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత మద్యనియంత్రణ చేయకపోగా మద్యాన్ని ఏరులై పారిస్తూ పరిపాలన సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ కి మహిళలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె హెచ్చరించారు. దేవుడమ్మ, అరుణ, కె.రజనీ, బి.పుష్పలత, భారతి పాల్గొన్నారు.

## న్యాయవాదుల నిరాహార దీక్షకు టిడిపి సంఘీభావం



విశాఖసిటీ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

న్యాయవాదుల నిరాహార దీక్షకు టిడీపీ లీగల్ సెల్ సంఘీభావం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం పై జిల్లా కోర్ట్ ఆవరణలో జరుగుతున్న నిరసనలో విశాఖపట్నం బార్ అసోషియేషన్ చేస్తున్న రిలే నిరాహార దీక్షకు టిడీపీ అధ్యక్షులు కె.వి.స్వామి నాయకులు పతివాడ గిరిధర్, పార్థసారథి, శోభన్‌బాబు, సి.రమాదేవి అనురాధ, మీనా, వేణు, సుబ్రహ్మణ్యం, రాంప్రసాద్, ఆర్.విశ్వనాథ్, యు.సూర్యనారాయణ తదితర లీగల్‌సెల్ కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## నారాయణ మెడ్ సిటీలో అరుదైన శస్త్రచికిత్స



ఆరిలోవ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఆరిలోవ హెల్త్ సిటీలో గల నారాయణ మెడ్ సిటీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో జి. కమలాకర్ (40) అనే వ్యక్తి మూత్రపిండాలు, గుండె, ప్యాంక్రియాటిక్ ఇన్ఫెక్షన్‌తో ప్రాణాపాయ స్థితిలో వెంటిలేటర్ పై శ్వాస తీసుకుంటు వేరొక ఆసుపత్రిలో ప్రాణం కోసం పోరాడుతున్న వ్యక్తిని కుటుంబ సభ్యులు ఈ నెల 19న నారాయణ మెడ్ సిటీ హాస్పటల్స్‌లో చేర్పించారు. ఆసుపత్రి చైర్మన్, వైద్యులు డాక్టర్ టి. నారాయణరావు, డాక్టర్ డి. విజయకుమార్‌రావు, డాక్టర్ టి. ఆదిత్య, డాక్టర్ గాయత్రి, డాక్టర్ బి. అమృత్ లను బంధువులు కలిసి కమలాకర్ రావు ఆరోగ్య పరిస్థితుల గురించి వివరించారు. అప్పటికే కమలాకర్ రావు బ్లడ్ ప్రెజర్, పల్స్ వాల్యూస్ రికార్డ్ అవ్వట్లేదు. ప్యాంక్రియాస్ ఇన్ఫెక్షన్ వలన శరీరంలో కొన్ని ఆర్గాన్స్ చెడిపోవడంతో వెంటనే హాస్పటల్ వైద్యబృందం స్పందించి ఎంతో చొరవతో శ్రమించి ప్రాణాలతో పోరాడుతున్న కమలాకర్‌రావును కేవలం రెండు రోజుల్లోనే వెంటిలేటర్ తో శ్వాస తీసుకున్న పరిస్థితి నుంచి సాధారణ ఆరోగ్య పరిస్థితికి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఆసుపత్రి లో అత్యంత అధునాతనమైన అంతర్జాతీయ స్థాయి వైద్య విదానంతో వైద్య పరికరాలతో నైపుణ్యం గల వైద్య బృందం కలిగి ఉండడం వల్ల కమలాకర్‌రావు అతి తొందరగా కోలుకున్నారని వైద్యులు పేర్కొన్నారు. వైద్య బృందానికి, నర్సింగ్ స్టాఫ్‌కు, సిబ్బందికి చైర్మన్ నారాయణరావు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపిలో స్వేచ్ఛలేకే పార్టీ, పదవికి రాజీనామా

### - పార్టీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు తోట నగేష్



జగదాంబ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ప్రజా పోరాటాలకు స్వేచ్ఛ లేకనే తాను తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు బిజెపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు తోట నగేష్ పేర్కొన్నారు. శుక్రవారం ద్వారకానగర్ పౌర గ్రంథా లయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ కాలం పనిచేసానని, గతంలో విశాఖ ఉమ్మడి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా పనిచేసానన్నారు. పాయకరావుపేట నియెజకవర్గంలో 2004 నుంచి ఇరిగేషన్ కింద 29 వేల ఎకరాలకు గునీరు అందేలా కృషిచేశానన్నారు.రాష్ట్రంలోనే తొలి ఎసి సదుపాయం గల గ్రంధాలయంను పాయకరావుపేటలో ఏర్పాటు చేసామని గుర్తుచేసారు. జిల్లాలో చెరకు రైతుల కాయిల వసూళ్ళకు కృషిచేసానని, రాజుష్టంలో బిజెపి అధ్యక్షుడు కన్నాలక్ష్మీనారాయణ హయాంలో 2019 సంవత్సరంలో బిజెపిలోచేరానన్నారు. బిజెపి పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ప్రధాని మోడీ సభ పాసులు అమ్ముకున్నారని, అందుకే తాను ఆయనపై ఫిర్యాదు చేసానన్నారు.రాష్ట్రంలో బిజెపికి పొత్తు తప్పనిసరి అన్నారు. పురంధేశ్వరి హామీతోనే తాను బిజెపిలో కొనసాగుతున్నానని, బిజెపి చిడతల పార్టీని, ఉద్యమాలకు దూరంగా ఉంటుందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలు దారుణం, అధికార ప్రతిపక్షాలు కూడా పోరాటం చేయడంలేదని దుయ్యబ ట్టారు. అనకాపల్లి కొత్త జిల్లా ఏర్పాటును వ్యతిరేకించడం జరిగిందన్నారు. నర్సీపట్నం కేంద్రంగా ఎస్ఆర్ జిల్లా కావాలి అని అడిగామని, బిజెపి రాష్ట్ర కమిటీలో నేతలకు న్యాయం జరగలేదన్నారు. రాష్ట్రంలో ప్రజల సమస్యల మీద బిజెపి ఉద్యమం చేయడం లేదన్నారు. అంగన్వాడీ బృంది సమ్మె మీద కూడా రావటం చేయలేని దుస్థితిలో ఉన్నామని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి ఒంటరిగా పోటీచేస్తే ఒక్కో నియోజకవర్గంలో 2,500కు మించి ఓట్లు రావని ఆయన స్పష్టం చేసారు. బిజెపి కోటరీ ఢిల్లీలో కూర్చుని పనులు జరుపుకుంటాయని ఆరోపించారు.కేంద్రం రాష్ట్రానికి అన్ని ఇచ్చామంటు న్నారని కనీసం ఉచిత గ్యాస్ పథకం కూడా ఇవ్వలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. షుగర్ ఫ్యాక్టరీలను కేంద్రం ఆదుకునే అవకాశం ఉన్నా, కనీసం పట్టించుకోవడం లేదని విమ ర్శించారు. స్థానిక సమస్యలపై ఉద్యమం కోసమే బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యుడి పదవికి రాజీనామా చేస్తున్నాని ప్రకటించారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి తాను రాజీనా మా లేఖను పంపుతున్నానని విలేకరులకు రాజీనామా పత్రాన్ని చూపించారు.పాయకరావుపేటలో పైప్‌లైన్‌ప్రాజెక్ట్‌కి వ్యతిరేకంగా మత్స్యకారుల కోసం పోరాటం చేస్తే బిజెపి నేతలు ఎవరూ రాలేదన్నారు. అనుచరులు, శ్రేయోభిలాషులతో చర్చించిన మీదట తాను ఏ పార్టీలో చేరుతానో త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు.

## ఏఎంఏఎల్ కాలేజీ నేత కిషోర్ కుమార్ విరాళం



విశాఖసిటీ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

కాలేజీ విద్యార్థులకు మెరుగైన సదుపాయాల కోసం తెలుగుదేశం యువనేత ఆడారికిషోర్‌కుమార్ అనకాపల్లి ఏఎంఏఎల్ కాలేజీకి 20వేల రూపాయలు విరాళం అదించారు. శుక్రవారం తన జన్మదినోత్స వం సందర్భంగా తాను చదువుకున్న కళాశాల అభివృద్ధి కోసం ఈ విరాళాన్ని కళాశాల ప్రిన్సిపాల్ నిర్వాహకులకు అందించారు. ఈసందర్భంగా ఆడారి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ తాను విద్యార్థిగా ఓనమాలు దిద్దుకున్నది అదేపాఠశాలలోఅని తాను నేడు సమాజంలో నాయకునిగా ఎదగడానికి ఇక్కడే భీజం పడిందన్నారు. ఈ కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షునిగా ఎదిగానని ,తదుపరి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో సైతం విద్యార్థి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైనట్టు తెలిపారు. తాను చదువుకున్న కళాశాలలోని విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ లభించడం కోసం సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియజేశారు. విద్యార్థులకు సాంకేతిక పరమైన శిక్షణ కూడా ఏర్పాటు చేసి, అతి త్వరలోనే విద్యార్థుల ఉపాధి కోసం జాబ్‌మేళా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ గల్లా జయబాబు, యాజమాన్యం, పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షులు బొడ్డేటి అప్పారావు, సూపరింటెండెంట్ అనురాధ, ఫిజకల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కేవిఎస్ నాయుడు, అధ్యాపకులు విద్యార్థులు ఆడారి కిషోర్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## ఓటరు జాబితా రూపకల్పనలో పెండింగ్ వద్దు : కలెక్టర్

జగదాంబ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

జిల్లాలో ఎటువంటి పెండింగ్ ఫారాలు లేకుండా తగిన చర్యలు చేపడతామని జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖారుజన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు వివరించారు. పెండింగ్ దరఖాస్తులు, పోలింగ్ కేంద్రాలలో వసతులు వగైరా సమాచారంపై రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ముఖష్‌కుమార్ మీనాశుక్రవారం జిల్లాకలెక్టర్లతో విజయవాడ నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున జాయింట్‌కలెక్టర్‌కె.ఎస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 865 మాత్రమే ఫారం 6,7,8 పెండింగ్ ఉన్నాయని, వాటిని వారంలోగా పరిశీలించి పూర్తిచేస్తామన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఎఆఆర్ఒల నుండి సమాచారం పొంది తగిన ఏర్పాట్లు చేయిస్తామన్నారు. ఎని ్నకలకు సరిపడా స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ కేంద్రాలను ఇప్పటికే గుర్తించామనిచెప్పారు. పిడబ్ల్యుడి ఓటర్లకు సంబంధించిన వివరాలను ఈఆర్ఒలతో మరోసారి పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన ఎన్నికల పరిశీలకులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బంది విషయమై చర్యలు చేపట్టినట్టు వివరించారు. ఈ సమావేశంలో ఈఆర్ఒలు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

విశాఖసిటీ,డిసెంబర్ 29, ప్రభాతవార్త

నగర పరిధిలోని చినగదిలి వద్ద ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున తనిఖీ చేసారు. నెలవారీ తనిఖీలో భాగంగా శుక్రవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాముల లోపల ఉన్న వీవీ ప్యాట్లను, ఇతర సామగ్రిని పరిశీలించారు. సిసి కెమెరాల పనితీరును పరిశీలించి సిబ్బందికి అధికారులకు పలు సూచనలు చేసారు. భద్రతా ప్రమాణాలు పాటించాలని , పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట వివిధ పార్టీల ప్రతినిధులు , ఎన్నికల విభాగం రెవెన్యూ, తదితరులు ఉన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I,BOGGAVARAPU VINAY KUMAR BABU S/o Boggarapu Maly adri Rao resident of Dr: 39/36/54 marripalem VSKP have changed my name to BOGGARAPU VINAY KUMAR vide affidavit dated (27/12/2023) at (Visakhapatnam )

(Ro.No.42446)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగాపాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
ఆశీలమెట్ట బ్రాంచ్, ప్లాట్ నెం.103, డి.నెం.47-7-41, 4వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0891-2754240, 2703643, ఇ-మెయిల్ : asilme@bankofbaroda.com

బంగారు నగల వేలం ప్రకటన

దిగువ పేర్కొనబడిన వ్యక్తులు మా బ్యాంక్ నందు బంగారు నగలు తాకట్టు పెట్టి మా బ్యాంకు ద్వారా ఋణం పొందియున్నారు. సదరు ఋణములను చెల్లింపు పై ఎన్ని నోటీసులు పంపినను చెప్పిన గడువులోగా చెల్లించనందువలన బ్యాంకు నిబంధనల ప్రకారం బంగారు నగు బహిరంగ వేలము వేయుటకు నిర్ణయించడమైనది. సదరు ఋణగ్రహీతలు బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించి బకాయి మొత్తాన్ని **తేది.16.01.2024 లోగా** చెల్లించవలెను. లేని యెడల **తేది.17.01.2024 బుధవారం మధ్యాహ్నం 3 గం॥లకు ఆశీలమెట్ట బ్రాంచ్** ఆవరణములో బంగారు నగలు వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచినవారు **తేది.17.01.2024 మధ్యాహ్నం 3 గం॥లలోపు** ధరావత్తు సొమ్ము చెల్లించవలెను. ఆర్.బి.ఐ వారి ఉత్తర్వులు ప్రకారం ఒక ఋణగ్రహీతకు మంజూరు చేయబడిన వివిధ ఋణములలో ఏదైన ఒక ఋణము నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా గర్తించబడినచో అతనికి లేదా ఆమెకు చెందిన మిగతా అన్ని ఋణములు నిరర్థక ఆస్తులుగా పరిగణించబడును.

**షరతులు & నిబంధనలు :** 1) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 2) ఏవిధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గాని, వాయిదా వేయుటకు గాని వేలం ఆపుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 3) అడ్రస్సు నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని,పాన్‌కార్డు కాపీని గాని జతపరచవలెను. 4) ఈ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియపరిచినట్లుగా భావించవలెను. 5) అప్పులు నోటీసులు అందనివారు & నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి **తేది.16.01.2024** తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 6) ఈ ప్రకటన ఖర్చు ఇందులో కనబరిచిన వారే భరించవలెను.

| ఖాతా నెంబర్లు | ఖాతాదారు పేరు & చిరునామా | బంగారు స్థూల బరువు |
|---|---|---|
| 12700600003675<br>12700600003777<br>12700600003899 | శ్రీ రమేష్ కుమార్ నాయుడు, తండ్రి. సాంబమూర్తి నాయుడు, డోర్‌నెం. 11-246/1, చాందనపురి కాలనీ, ప్రహ్లాదపురం, విశాఖపట్నం-530027 | 19.37 గ్రా॥లు<br>19.80 గ్రా॥లు<br>23.26 గ్రా॥లు |

తేది : 30.12.2023
స్థలం : విశాఖపట్నం

సం/- బ్రాంచ్ మేనేజర్
బ్యాంక్ ఆఫ్ బరోడా

30-12Pg5fVS:Layout 1 1/1/02 8:19 AM Page 1



Ref.B1/178/2023 ది. 27-12-2023

ఫారమ్ నెం. VII

(2013 సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ పునరావాసం ,పునఃస్థాపనలో నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 125, సబ్ రూల్ (1) ననుసరించి.

## రూఢీ ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో నిర్దిష్టపరిచిన కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్, ప్రాజెక్ట్ నిర్మాణము నిమిత్తం అవసరమైనట్లు స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది **అల్లురిసీతరామరాజు** జిల్లా **చింతూరు మండలం, ఎ .జి. కోడేరు** గ్రామముకు సంబంధించిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా కట్టడములు ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30 వ చట్టం లోని 19(1) విభాగం అనుసరించి చేయబడినది.

స్పెషల్ కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం తూర్పు గోదావరిజిల్లా వారు 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించి షెడ్యూలు దాఖలా కట్టడములు మరియు చెట్లు ప్రజాప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్, ప్రాజెక్ట్ నిర్మాణము నిమిత్తం అవసరమైనవి ఇందుములముగా ప్రకటన చేసియున్నారు.

### షెడ్యూలు

మండలము: చింతూరు — గ్రామము : ఎ .జి. కోడేరు

| క్ర.సం | సర్వే .నెం | వర్గీకరణ | ఇంటి నెం | ప్లాట్ . నెం | ఇంటి యజమాని పేరు తండ్రి / భర్త | సరిహద్దులు తూ | ప | ఉ | ద | ఇండ్లు మరియు కట్టడముల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 51 | గ్రామ కంఠం | 3-466 | 1 | పండా రాజు తండ్రి కిట్టయ్య | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రమేష్ బాబు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు |
| 2 | 51 | గ్రామ కంఠం | 3-38 | 2 | సున్నం చిన్నక్క భర్త ముత్తయ్య | రోడ్డు | బల్లం .రామచంద్రం | దారి | అగరం.సీతయ్య | తాటాకు ఇల్లు, బాత్రూమ్-1 మామిడి-2, సీతాఫలం-3, జామ -1 ,రేగు-1, కుంకుడు-3, నిమ్మ-1 |
| 3 | 51 | గ్రామ కంఠం | 3-40 | 3 | కుర్సం కాంతమ్మ భర్త అప్పారావు | రోడ్డు | ఖాళీ స్థలం | సున్నం చిన్నక్క | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, చింత-1 ,కుంకుడు-1, జామ-1, సీతాఫలం-1, బాత్రూమ్-1 |
| 4 | 51 | గ్రామ కంఠం | 3-41 | 4 | అగరం సీతయ్య తండ్రి వీరయ్య | సీత | కురుసం తమ్మయ్య | సున్నం చిన్నక్క | ఖాళీ స్థలం | ఆర్.సి.సి. బిల్డింగ్ |
| 5 | 51 | గ్రామ కంఠం | 3-36 | 5 | గడదేశి సీత భర్త లిఖలయ్య | రోడ్డు | సీతయ్య | సున్నం చిన్నక్క | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు |
| 6 | 51 | గ్రామ కంఠం | 3-460 | 6 | షేక్ కాసింబీ తండ్రి .ఫిరోజ్ | షేక్.అలియ బేగం | ఖాళీ స్థలం | దారి | మడకం. తాజమహల్ | సిమెంట్ గోడల రేకుల ఇల్లు , బాత్రూమ్-1 |
| 7 | 51 | గ్రామ కంఠం | 3-27 | 7 | అగరం చినవీరయ్య తండ్రి ముత్తయ్య | సాయి కుమార్ | బుడిపిట సుశీల | దారి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు |
| 8 | 51 | గ్రామ కంఠం | 3-28 | 8 | కారం సాయి కుమార్ తండ్రి సాయిబాబు | రామారావు | వీరయ్య | దారి | ఖాళీ స్థలం | రేకుల ఇల్లు కొబ్బరి-1, చింత-2, బాత్రూమ్-1 |
| 9 | 51 | గ్రామ కంఠం | 3-29 | 9 | బుడిపిట సుశీల భర్త వెంకటేశ్వర్లు | వీరయ్య | ఖాళీ స్థలం | దారి | అగరం.రాములమ్మ | రేకుల ఇల్లు ,బాత్రూమ్ |
| 10 | 51 | గ్రామ కంఠం | 3-30 | 10 | అగరం ఆదెమ్మ భర్త సంకురు | అగరం. రాములమ్మ | దారి | ఖాళీ స్థలం | దారి | రేకుల ఇల్లు వంట పాక-1, అరటి-1,జామ-1, బాత్రూమ్-1 |
| 11 | 51 | గ్రామ కంఠం | 3-31 | 11 | అగరం రాములమ్మ భర్త సుబ్బయ్య | ఖాళీ స్థలం | ఆదెమ్మ | సుశీల | ఖాళీ స్థలం | రేకుల ఇల్లు, కుంకుడు-1 |
| 12 | 51 | గ్రామ కంఠం | 3-32 | 12 | అగరం రమేష్ బాబు తండ్రి సంకూరు | ఖాళీ స్థలం | దారి | దారి | ఖాళీ స్థలం | తాటాకుల ఇల్లు, బాత్రూమ్-1, చింత-2, దానిమ్మ-3, గనుక-1, టేకు -1 |
| 13 | 51 | గ్రామ కంఠం | 3-457 | 13 | పండా సీతమ్మ భర్త రాజయ్య | ఖాళీ స్థలం | దారి | ఖాళీ స్థలం | బీరబోయి న.ఏసు | రేకుల ఇల్లు బాత్రూమ్-1, మామిడి-1, కరివేపాకు-1 |
| 14 | 51 | గ్రామ కంఠం | 3-453 | 14 | బీరబోయిన లక్ష్మణరావు తండ్రి రామయ్య | ఖాళీ స్థలం | అగరం సత్తిబాబు | ఖాళీ స్థలం | అగరం కాంతమ్మ | రేకుల ఇల్లు, గానుగ-1, టేకు-2 ,జామ-1, ఉసిరి-2, సీతాఫలం-3 |
| 15 | 51 | గ్రామ కంఠం | 3-452 | 15 | అగరం కాంతమ్మ భర్త రామిశెట్టి | దారి | అగరం సత్తిబాబు | బీరబోయిన లక్ష్మణరావు | రామకృష్ణ | రేకుల ఇల్లు |
| 16 | 51 | గ్రామ కంఠం | 3-451 | 16 | బీరబోయిన రామకృష్ణ తండ్రి రాజులు | దారి | అగరం సత్తిబాబు | బీరబోయిన సీతమ్మ | దారి | రేకుల ఇల్లు |
| 17 | 51 | గ్రామ కంఠం | 3-451/1 | 17 | బీరబోయిన సీతమ్మ భర్త రాజులు | రామకృష్ణ | దారి | అగరం.సత్తిబాబు | దారి | తాటాకు ఇల్లు, బాత్రూమ్-1,వేప -1, అరటి-1, |
| 18 | 51 | గ్రామ కంఠం | 3- | 18 | అగరం రామారావు తండ్రి చిన వీరయ్య | బేగం | అగరం వీరయ్య | దారి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, బాత్రూమ్-1,బొప్పాయి-4, తాటి చెట్లు-1 |
| 19 | 51 | గ్రామ కంఠం | 3-448 | 19 | సున్నం కన్నారావు తండ్రి /ఓ రామయ్య | దారి | సున్నం రామయ్య | దారి | దారి | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్-1,కుంకుడు-1,జామ-2,నిమ్మ-1 |
| 20 | 51 | గ్రామ కంఠం | 3-447 | 20 | సున్నం రామయ్య తండ్రి వీరయ్య | దారి | పైడ.పొధయ్య | దారి | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల ఇల్లు ,వంట పాక-1 బాత్రూమ్-1, చింత-2, కరివేపాకు-1. |
| 21 | 51 | గ్రామ కంఠం | 3-449 | 21 | అగరం సత్తిబాబు తండ్రి వీరయ్య | బీరబోయిన.లక్ష్మన రావు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | బీరబోయి న.సీతయ్య | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్-1,నిమ్మ-1సీతాఫలం-1, వంటపాక. |
| 22 | 51 | గ్రామ కంఠం | 3-445 | 22 | పైడ బొజ్జి తండ్రి బోండి | దారి | పైడ ముతయ్య | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల ఇల్లు |
| 23 | 51 | గ్రామ కంఠం | 3-445 | 23 | పైడా ముత్తయ్య తండ్రి బొజ్జి | పైద .బొజ్జి | ఖాళీ స్థలం | దారి | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల ఇల్లు,వంట పాక-1 బాత్రూమ్-1, సీతాఫలం -1, |
| 24 | 51 | గ్రామ కంఠం | 3.25 | 24 | అగరం భూబమ్మ భర్త ముత్తయ్య | జారి.రాజమ్మ | అగరం.రామయ్య | ఖాళీ స్థలం | ముత్యాలు | తాటాకు ఇల్లు బాత్రూమ్-1మామిడి-1, జామ-1, నిమ్మ-1 |
| 25 | 51 | గ్రామ కంఠం | 3-26 | 25 | జారి రాజమ్మ భర్త సుబ్బయ్య | దారి | అగరం.భుబమ్మ | పైడి.ముతయ్య | ముత్యాలమ్మ | ఆర్.సి.సి బిల్డింగ్, బాత్రూమ్-1, జామ1, నిమ్మ-1 |
| 26 | 51 | గ్రామ కంఠం | | 26 | ముత్యాలమ్మ దేవాలయం అగరం లాలయ్య | బోర్ | ఖాళీ స్థలం | జారి.రాజమ్మ | రోడ్డు | ఆర్.సి.సి రేకుల ఇల్లు, వేప-1,జామ-1,సీతాఫలం-2 |
| 27 | 51 | గ్రామ కంఠం | 3-34 | 27 | అగరం లక్ష్మణరావు తండ్రి రామయ్య | ఖాళీ స్థలం | అగరం.రామయ్య | ఖాళీ స్థలం | రోడ్డు | సిమెంట్ గోడల రేకుల ఇల్లు ,వంట పాక-1,పశువుల పాక-1, సపోటా-1,నిమ్మ-1, మోటర్, మరుగు దొడ్డి. |
| 28 | 51 | గ్రామ కంఠం | 3-33 | 28 | అగరం రామయ్య తండ్రి సుబ్బయ్య | అగరం. లక్ష్మన్ రావు | దారి | ఖాళీ స్థలం | రోడ్డు | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్-1, పశువుల పాక-1, మేకల పాక-1 , జామ-3, మామిడి-1, చింత2 |
| 29 | 51 | గ్రామ కంఠం | 3-35 | 29 | బల్లెం లక్ష్మి నరుసు తండ్రి ధర్మయ్య | అగరం. రామయ్య | బల్లం.దుర్గ | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల ఇల్లు, బాత్రూమ్-1,జామ-2, నిమ్మ-2, సీతాఫలం-1, కోళ్ళ పాక -1 |
| 30 | 51 | గ్రామ కంఠం | 3-37 | 30 | బల్లెం ముత్తమ్మ భర్త ధర్మయ్య | బల్లెం లక్ష్మి నరుసు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, బాత్రూమ్-1,చింత-1, పశువుల పాక-1 |
| 31 | 51 | గ్రామ కంఠం | 3-3 | 31 | బల్లెం రామచంద్రయ్య తండ్రి కిష్టయ్య | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | దారి | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల ఇల్లు వంట పాక -1, బాత్రూమ్ -1,పశువుల పాక -1,చింత-1,రేగు-2, సీతాఫలం-2,కరివేపాకు- 1, |
| 32 | 51 | గ్రామ కంఠం | 3-32 | 32 | గూడెం చిరంజీవి తండ్రి రాజులు | ఖాళీ స్థలం | దారి | బీరబోయి న.ఏసు | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, సీతాఫలం-2, మరుగు దొడ్డి |
| 33 | 51 | గ్రామ కంఠం | 3-29 | 33 | గూడెం మహేష్ తండ్రి రాజులు | ఖాళీ స్థలం | దారి | గూడెం చిరంజీవి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు |
| 34 | 51 | గ్రామ కంఠం | 3-456 | 34 | బీరబోయిన యేసు తండ్రి బాబూరావు | ఖాళీ స్థలం | దారి | పండ.సీతమ్మ | గూడెం చిరంజీవి | తాటాకు ఇల్లు, చింత-2, ఈత-1, నిమ్మ-1 |
| 35 | 51 | గ్రామ కంఠం | 3-26/6 | 35 | షేక్ అలియా బేగం భర్త షేక్ మహమద్ షా | దారి | దారి | మడకం.తజమహల్ | దారి | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్ -1 చింత-1,జామాయిల్-1, కుంకుడు-1 |
| 36 | 51 | గ్రామ కంఠం | 3-280 | 36 | సున్నం సుబ్బయ్య తండ్రి / రామయ్య | బల్లం.లక్ష్మణ | దారి | అగరం.సత్తిబాబు | బీరబోయి న.సీతమ్మ | ఆర్.సి.సి బిల్డింగ్ |
| 37 | 51 | గ్రామ కంఠం | 3-453/1 | 37 | బీరబోయిన కన్నమ్మ భర్త ముత్తయ్య | రోడ్డు | సున్నం సుబ్బయ్య | అగరం. కాంతమ్మ | బీరబోయి న. రాజులు | ఆర్.సి.సి బిల్డింగ్ |
| 38 | 51 | గ్రామ కంఠం | 1-156 | 38 | అగరం నాగయ్య తండ్రి అప్పన్న | ఎ బుబమ్మ | ఎ లక్ష్మణరావు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఆర్.సి.సి బిల్డింగ్ |
| 39 | 130 | జిరాయితీ మెట్ట | 3-48 | 39 | పండా కాంతమ్మ భర్త సుబ్బయ్య | పండ.సత్యనారాయణ | ఖాళీ స్థలం | దారి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు |
| 40 | 130 | జిరాయితీ మెట్ట | 3-81 | 40 | షేక్ సహజిత్ అలీ తండ్రి మహమద్ సాయిబు | అగరం. దులయ్య | బల్లెం.సునీల్ | రోడ్డు | ఖాళీ స్థలం | రేకుల ఇల్లు , బాత్రూమ్-1, వేప -3 |
| 41 | 130 | జిరాయితీ మెట్ట | 3-82 | 41 | అగరం ధులయ్య తండ్రి బజారు | సున్నం సుబ్బయ్య | షేక్.సహజిత్ అలీ | రోడ్డు | అగరం.వినోద్ | తాటాకు ఇల్లు, బాత్రూమ్ 1,బొప్పాయి -1 |
| 42 | 130 | జిరాయితీ మెట్ట | 3-83 | 42 | సున్నం సుబ్బయ్య తండ్రి నారయ్య | రోడ్డు | అగరం ధులయ్య | రోడ్డు | సేగం రాములమ్మ | తాటాకు ఇల్లు, బాత్రూమ్-1, తురాయి -1 |
| 43 | 130 | జిరాయితీ మెట్ట | 3-427 | 43 | అగరం బజారు భర్త సీతయ్య | ఖాళీ స్థలం | రోడ్డు | అగరం ధులయ్య | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, బాత్రూమ్ -1, చింత-1, తాటి-3 |
| 44 | 130 | జిరాయితీ మెట్ట | 3-95 | 44 | ధర్మల భద్రయ్య తండ్రి వీరయ్య | సేగం రాములమ్మ | సచివాలయం | అగరం.బజారమ్మ | అగరం కనకమ్మ | తాటాకు ఇల్లు, వంట పాక -1 బాత్రూమ్ -1, చింత-1, కుంకుడు-1 |
| 45 | 124 | గ్రామ కంఠం | 3-65 | 45 | పూజారి రాజమ్మ భర్త నాగయ్య | ఖాళీ స్థలం | బీరబోయిన .ముతమ్మ | ఖాళీ స్థలం | పుజలి లక్ష్మి | రేకుల ఇల్లు, వంట పాక-1 , బాత్రూమ్-1, జామ-1,మామిడి-1 |
| 46 | 124 | గ్రామ కంఠం | 3-60 | 46 | బీరబోయిన ముత్తయ్య తండ్రి ముత్తయ్య | పూజారి. రాజమ్మ | బీరబోయిన .రాజమ్మ | సోడి జోగయ్య | సోడి బోరయ్య | రేకుల ఇల్లు , పశువుల పాక-1 ,కరివేపాకు-1 |
| 47 | 124 | గ్రామ కంఠం | 3-52 | 47 | ధర్మల పొధయ్య తండ్రి తమ్మయ్య | పరిపిక రామిశెట్టి | ఖాళీ స్థలం | దారి | కుర వెంకయ్య | తాటాకు ఇల్లు, వంట పాక బాత్రూమ్-1, తాటి-4, మేకల పాక-1 |
| 48 | 124 | గ్రామ కంఠం | 3-54 | 48 | బీరబోయిన బుచ్చయ్య తండ్రి సీతయ్య | దారి | దారి | దమ్ముల రాజయ్య | పండ రాజయ్య | తాటాకు ఇల్లు,వంట పాక బాత్రూమ్-1, తాటి-2, చింత-1 , వంటపాక-1 |
| 49 | 124 | గ్రామ కంఠం | 3-46 | 49 | పండా సత్యనారాయణ తండ్రి సుబ్బయ్య | దారి | పండ.కాంతమ్మ | దారి | ఖాళీ స్థలం | పెంకుటిల్లు , బాత్రూమ్-1 జామ-3, నిమ్మ-1, తాటి-2,ఈత-2, మోటర్ |
| 50 | 124 | గ్రామ కంఠం | 3-66 | 50 | పూజారి లక్ష్మి భర్త శ్రీను | ఖాళీ స్థలం | దారి | పూజారి రాజమ్మ | బీరబోయిన బొర్రయ్య | సిమెంట్ గోడల రేకుల ఇల్లు , వంట పాక -1, బాత్రూమ్ -1, జామ-1, మామిడి-1, గానుగ-1 |
| 51 | 124 | గ్రామ కంఠం | 3-68 | 51 | బీరబోయిన బొర్రయ్య తండ్రి భూచ్చయ్య | దారి | బీరబోయి న.రాములమ్మ | పూజారి లక్ష్మి | ధర్మల ముత్తయ్య | సిమెంట్ గోడల రేకుల ఇల్లు ,వంట పాక -1 బాత్రూమ్-1 ,చింత-1 |
| 52 | 124 | గ్రామ కంఠం | 3-67 | 52 | ధర్మల చంద్రయ్య తండ్రి తమ్మయ్య | ఖాళీ స్థలం | దారి | ఖాళీ స్థలం | ధర్మల కమలమ్మ | తాటాకు ఇల్లు ,బాత్రూమ్-1, మేకల పాక-1 |
| 53 | 124 | గ్రామ కంఠం | 3-464 | 53 | ధర్మల అచ్చమ్మ భర్త అప్పారావు | ఖాళీ స్థలం | ధర్మల.కమలమ్మ | ఖాళీ స్థలం | ధర్మల ముత్తయ్య | రేకుల ఇల్లు , బాత్రూమ్-1 , పశువుల పాక-1 |
| 54 | 124 | గ్రామ కంఠం | 3-56 | 54 | ధర్మల కమలమ్మ భర్త నాగయ్య | ఖాళీ స్థలం | దారి | ధర్మల చంద్రయ్య | ధర్మల ముత్తయ్య | సిమెంట్ గోడల రేకుల ఇల్లు ,వంట పాక -1, బాత్రూమ్-1 , పశువుల పాక -1 |
| 55 | 124 | గ్రామ కంఠం | 3-58 | 55 | ధర్మల ముత్తయ్య తండ్రి వెంకయ్య | ఖాళీ స్థలం | దారి | దమ్ముల కమలమ్మ | కుర కన్నమ్మ | సిమెంట్ గోడల రేకుల ఇల్లు వంట పాక -1 బాత్రూమ్-1, పశువుల పాక -1, నిమ్మ-1 |
| 56 | 124 | గ్రామ కంఠం | 3-55 | 56 | ధర్మల నాగమ్మ తండ్రి తమ్మయ్య | దారి | ధర్మల.కమల | బీరబోయిన బుర్రయ్య | ధర్మల రాజయ్య | రేకుల ఇల్లు, బాత్రూమ్-1,చింత-1, జామ-1,నిమ్మ-2,సీతాఫలం-1 |
| 57 | 124 | గ్రామ కంఠం | 4-465 | 57 | ధర్మల కమల భర్త కిరణ్ | నాగమ్మ | పరిపిక రామిశెట్టి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రేకుల ఇల్లు , వంట పాక |
| 58 | 124 | గ్రామ కంఠం | 3-464/1 | 58 | ధర్మల రాజయ్య తండ్రి ముత్తయ్య | దారి | కుర.వెంకయ్య | ధర్మల నాగమ్మ | బీరబోయిన బుచమ్మ | తాటాకు ఇల్లు, కోళ్ళ పాక |
| 59 | 124 | గ్రామ కంఠం | 3-47 | 59 | కూర ముత్తయ్య తండ్రి రామయ్య | ఖాళీ స్థలం | కుర.వెంకయ్య | ధర్మల ముత్తయ్య | దారి | సిమెంట్ గోడల రేకుల ఇల్లు , జామ-1 |
| 60 | 124 | గ్రామ కంఠం | 3-47/2 | 60 | కూర కన్నమ్మ భర్త రామయ్య | కుర.ముతయ్య | కుర.దేశయ్య | ధర్మల ముత్తయ్య | దారి | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్ -1,మామిడి-2, సీతాపలం-1, బొప్పాయి-1 |
| 61 | 124 | గ్రామ కంఠం | 3-47/1 | 61 | కూర దేశమ్మ తండ్రి రామయ్య | కుర.వెంకయ్య | దారి | ధర్మల ముత్తయ్య | దారి | తాటాకు ఇల్లు , కోళ్ళ పాక -1 సీతాపలం-1, |
| 62 | 124 | గ్రామ కంఠం | 3-44 | 62 | ధర్మల పొధయ్య తండ్రి సుబ్బయ్య | ఖాళీ స్థలం | దారి | రోడ్డు | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల ఇల్లు ,వంట పాక-1, బాత్రూమ్-1 ,మామిడి-1, తాటి-5, |
| 63 | 124 | గ్రామ కంఠం | 1-28 | 63 | వేగి శ్రీను తండ్రి పాండవులు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | పండ లక్ష్మణ | తాటాకు ఇల్లు , బాత్రూమ్-1 |
| 64 | 124 | గ్రామ కంఠం | 3-69 | 64 | మడకం లాలయ్య తండ్రి సాధకుడు | రోడ్డు | రోడ్డు | మడకం వీరమ్మ | యం.పి.పి . స్కూల్ | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్-1 ,మామిడి-1,జామ-10, సీతాఫలం-1,నిమ్మ-1, మోటార్-1, కిరణా షాప్-1, ప్రహరి గోడ. |
| 65 | 124 | గ్రామ కంఠం | 3-69/1 | 65 | మడకం వీరమ్మ తండ్రి సాధు | గ్రామ పంచాయతీ | రోడ్డు | ఖాళీ స్థలం | మడకం లాలయ్య | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్ -1 ,మామిడి-1, గానుగ-1, బత్తాయి-1, ప్రహరి గోడ. |
| 66 | 124 | గ్రామ కంఠం | 3-42 | 66 | బత్తుల సీతమ్మ భర్త హనుమంతురావు | రోడ్డు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రోడ్డు | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్ -1 వేప-2, గానుగ-1, చింత-1, తాటి-3 |
| 67 | 124 | గ్రామ కంఠం | 3-80 | 67 | బల్లెం సునీల్ కుమార్ తండ్రి రామ చంద్రం | షేక్.అలీ | గ్రామ పంచాయతీ | రోడ్డు | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల ఇల్లు ,చర్చి, బాత్రూమ్-1, 25 అడుగుల ప్రహరి గోడ. |
| 68 | 130 | జిరాయితీ మెట్ట | | 68 | గ్రామ సచివాలయం ( ఆర్.సి.సి బిల్డింగ్ ) | ఖాళీ స్థలం | ఎం.పి.పి స్కూల్ | రోడ్డు | ఖాళీ స్థలం | ఆర్.సి.సి బిల్డింగ్ బాత్ రూమ్స్ ,మోటర్ |
| 69 | 130 | జిరాయితీ మెట్ట | | 69 | ఎం.పి.పి స్కూల్ ( ఆర్.సి.సి బిల్డింగ్ ) | సచివాలయం | రోడ్డు | రోడ్డు | రచ్చబండ | ఆర్.సి.సి బిల్డింగ్ బాత్ రూమ్స్ ,మోటర్, బోర్, గానుగ-1, ప్రహరి గోడ |
| 70 | 124 | గ్రామ కంఠం | | 70 | చర్చి (రేకుల షెడ్ ) | దారి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల షెడ్ |
| 71 | 130 | జిరాయితీ మెట్ట | 3-79 | 71 | సున్నం భద్రయ్య తండ్రి ముత్తయ్య | భద్రయ్య | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రోడ్డు | తాటాకు ఇల్లు, వంటపాక, బాత్రూమ్1,మామిడి-2, సీతాపలం-1,కొబ్బరి-1 |
| 72 | 130 | జిరాయితీ మెట్ట | 3-52 | 72 | ధర్మల నవీన్ తండ్రి పొధయ్య & బీరబోయిన లక్ష్మి భర్త అలీ | సున్నం భద్రయ్య | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రోడ్డు | రేకుల ఇల్లు, చేపల షెడ్-1,మోటార్-1, టెంట్ హౌస్. |
| 73 | 130 | జిరాయితీ మెట్ట | 3-93 | 73 | అగరం చెంచయ్య తండ్రి వెంకయ్య | రోడ్డు | రోడ్డు | అగరం బజారమ్మ | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల ఇల్లు వంట పాక -1, బాత్రూమ్-1 ,మామిడి-2, టేకు-5, చింత-1 |
| 74 | 130 | జిరాయితీ మెట్ట | 3-93 | 74 | అగరం పిచ్చమ్మ భర్త వీరయ్య | రోడ్డు | అగరం.కనకమ్మ | అగరం బుచమ్మ | సంగం రాములమ్మ | తాటాకు ఇల్లు, చింత-1 |
| 75 | 124 | గ్రామ కంఠం | 3-63 | 75 | పండా లక్ష్మరావు తండ్రి సుబ్బయ్య | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | సోడి జోగారావు | సిమెంట్ గోడల రేకుల ఇల్లు ఎ.సి.సి వంట పాక-1 ,బాత్రూమ్-1 ,జామ-2 ,మామిడి-2, బొప్పాయి-1 |
| 76 | 124 | గ్రామ కంఠం | 3-59/1 | 76 | సోడి జోగారావు తండ్రి రామయ్య | ఖాళీ స్థలం | సోడి.ముతమ్మ | పండ లక్ష్మన రావు | బీరబోయిన ముత్తమ్మ | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్-1 ,జామ-2, వేప-2, నిమ్మ-3,మామిడి-2, |
| 77 | 124 | గ్రామ కంఠం | 3-62 | 77 | సోడి ముత్తమ్మ భర్త రాముడు | సోడి జోగారావు | బీరబోయిన.ముతమ్మ | పండ లక్ష్మన రావు | బీరబోయిన ముత్తమ్మ | రేకుల ఇల్లు |
| 78 | 124 | గ్రామ కంఠం | 3-61 | 78 | బీరబోయిన సీతమ్మ తండ్రి వీరయ్య | సోడి జోగారావు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | రేకుల ఇల్లు , మామిడి-2, బొప్పాయి-2, తాటి-2, సీతాఫలం-3 |
| 79 | 124 | గ్రామ కంఠం | 3-59 | 79 | బీరబోయిన రాజమ్మ భర్త ముత్తయ్య | దారి | ఖాళీ స్థలం | దారి | పార్శిక రామిశెట్టి | తాటాకు ఇల్లు , బాత్రూమ్-1 మామిడి-1, కొబ్బరి-1, చింత-5 |
| 80 | 124 | గ్రామ కంఠం | 3-50 | 80 | కూర సుబ్బయ్య తండ్రి మల్లయ్య | దారి | ఖాళీ స్థలం | కుర వెంకయ్య | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు ,వంట పాక-1 బాత్రూమ్-1 ,మామిడి-1, సీతాపలం1, కరివేపకు-1 |
| 81 | 124 | గ్రామ కంఠం | 3-51 | 81 | కూర వెంకయ్య తండ్రి మల్లయ్య | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | దమ్ముల పండయ్య | కుర సుభయ్య | సిమెంట్ గోడల రేకుల ఇల్లు సీతాపలం-1, చింత-1 , వంట పాక -1, పశువుల పాక -1 |
| 82 | 124 | గ్రామ కంఠం | 3-53 | 82 | పార్శిక రామిశెట్టి తండ్రిచంద్రయ్య | దముల. కమల | ధమ్ముల్ల .పొధయ్య | బీరబోయి న రాజమ్మ | కుర సుభయ్య | తాటాకు ఇల్లు , బాత్రూమ్-1, సీతాపలం-1, తాటి-2, చింత-1 |
| 83 | 124 | గ్రామ కంఠం | 3-49 | 83 | పాండా రాజయ్య తండ్రి ముత్తయ్య | దారి | ఖాళీ స్థలం | బీరబోయి న చిట్టమ్మ | పండ సుభాలక్ష్మి | సిమెంట్ గోడల రేకుల ఇల్లు టేకు-2 ,నిమ్మ-1, సీతాపలం-1, వంట పాక -1 బాత్రూమ్-1 |
| 84 | 124 | గ్రామ కంఠం | 3-49/1 | 84 | పండా సుబ్బలక్ష్మి తండ్రి రాజయ్య | దారి | ఖాళీ స్థలం | పండ రాజమ్మ | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల ఇల్లు టేకు-1, సీతాపలం-1, జామ-1, కొబ్బరి-1, బాత్రూమ్-1 |
| 85 | 124 | గ్రామ కంఠం | 3-46/1 | 85 | బీరబోయిన శంకరరావు తండ్రి ముత్తయ్య | రోడ్డు | పండ.సత్యనారాయణ | రోడ్డు | ఖాళీ స్థలం | సిమెంట్ గోడల రేకుల ఇల్లు గదులు-4, బాత్రూమ్-1 |
| 86 | 124 | గ్రామ కంఠం | 3-45 | 86 | బల్లెం వెంకటేశ్వర్లు తండ్రి కృష్ణయ్య | ఖాళీ స్థలం | రోడ్డు | రోడ్డు | ధర్మల పొధయ్య | సిమెంట్ గోడల రేకుల ఇల్లు, బాత్రూమ్-1, వేప-1, మోటర్-1, చర్చి, బాత్రూమ్-1 |
| 87 | 124 | గ్రామ కంఠం | 3-43 | 87 | బల్లెం అనిల్ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు | ఖాళీ స్థలం | రోడ్డు | రోడ్డు | బల్లెం వెంకటేశ్వర్లు | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్-1, |
| 88 | 128 | గ్రామ కంఠం | 3-71 | 88 | సున్నం ముత్తయ్య తండ్రి రామయ్య | రోడ్డు | రోడ్డు | ఖాళీ స్థలం | సోడి.సుబ్బయ్య | సిమెంట్ గోడల రేకుల ఇల్లు మామిడి-2,చింత-1,తాటి-3,వంట పాక-1,కోళ్ళ పాక-1 |
| 89 | 128 | గ్రామ కంఠం | 3-72 | 89 | సున్నం లక్ష్మి భర్త సూరయ్య | ఖాళీ స్థలం | రోడ్డు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు , బాత్రూమ్-1 వంట పాక-1 |
| 90 | 128 | గ్రామ కంఠం | 3-70 | 90 | సోడి సుబ్బయ్య తండ్రి రామయ్య | రాఘవయ్య | ఖాళీ స్థలం | సున్నం ముత్తయ్య | సవలం. నాగయ్య | తాటాకు ఇల్లు , తాటి-3, మరుగు దొడ్డి-1. |
| 91 | 128 | గ్రామ కంఠం | 3-423 | 91 | సోడి రాఘవయ్య తండ్రి సుబ్బయ్య | రోడ్డు | సున్నం .సుబ్బయ్య | సున్నం ముత్తయ్య | సవలం నాగయ్య | సిమెంట్ గోడల రేకుల ఇల్లు టేకు-4, చింత-1, యర్ర చందనం-1,మరుగుదొడ్డి, మోటర్-1, మేకల పాక-1, ప్రహరి గోడ, మోటర్-1. |
| 92 | 128 | గ్రామ కంఠం | 3-74 | 92 | సవలం నాగయ్య తండ్రి చిన్నబ్బి | రోడ్డు | ఖాళీ స్థలం | రాఘవయ్య | సవలం చిన్నయ్య | తాటాకు ఇల్లు , బాత్రూమ్-1,నిమ్మ-1, చింత-1 ,తాటి-1,కుంకుడు-1 |
| 93 | 128 | గ్రామ కంఠం | 3-73 | 93 | సవలం చిన్నబ్బి తండ్రి సుబ్బయ్య | రోడ్డు | ఖాళీ స్థలం | సవలం నాగయ్య | తెల్లం సీతమ్మ | సిమెంట్ గోడల రేకుల ఇల్లు బాత్రూమ్-1, చింత-1, తాటి-1, మేకల పాక-1 |
| 94 | 128 | గ్రామ కంఠం | 3-75 | 94 | తెల్లం సీతమ్మ భర్త సుబ్బయ్య | రోడ్డు | ఖాళీ స్థలం | సవలం చిన్నబ్బి | సున్నం సుభయ్య | తాటాకు ఇల్లు , టేకు-1,జామ-1, వెదురు-1,కుంకుడు-1, వేప-1, మేకల పాక -1 |
| 95 | 128 | గ్రామ కంఠం | 3-79/1 | 95 | సున్నం సుబ్బారావు తండ్రి భూచ్చయ్య | రోడ్డు | ఖాళీ స్థలం | తెల్లం సేతమ్మ | ప్రభుత్వ బోరు | తాటాకు ఇల్లు , బాత్రూమ్-1, చింత-1, మామిడి-1 , తురాయి-1 |
| 96 | 128 | గ్రామ కంఠం | 3-76 | 96 | సున్నం అచ్చమ్మ భర్త భుచ్చయ్య | రోడ్డు | ఖాళీ స్థలం | సున్నం ముత్తయ్య | సోడి రాఘవయ్య | తాటాకు ఇల్లు |
| 97 | 130 | జిరాయితీ మెట్ట | 3-89 | 97 | పీసం బొర్రయ్య తండ్రి వీరయ్య | రోడ్డు | ఖాళీ స్థలం | బోర్ | పూసం భద్రయ్య | సిమెంట్ గోడల రేకుల ఇల్లు, బాత్రూమ్-1, తాటి-1, మామిడి-2 |
| 98 | 130 | జిరాయితీ మెట్ట | 3-78 | 98 | పీశం భద్రయ్య తండ్రి బొర్రయ్య | రోడ్డు | సున్నం భద్రయ్య | పీసం బొర్రయ్య | రోడ్డు | RC బిల్డింగ్, బాత్రూమ్-1, మామిడి-3, జామ-1, నిమ్మ-1, ఉసిరి-1, కొబ్బరి-1,సీతాపలం01, చింత-1 |

# ప్రపంచవ్యాప్తంగా పెరిగిన కరోనా కేసులు

## జెఎన్1 వేరియంట్ కొన్ని దేశాల్లో వేగంగా వ్యాప్తి

రాజవొమ్మంగి మండలంలో జగన్నన సురక్ష రెండో విడత ప్రారంభమయ్యే కార్యక్రమ వివరాలను యంపిడిఓ విజయ రంగారావు శుక్రవారంతెలిపారు. జనవరి ఐదో తేదీన రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, 9 తేదీన అమీనాబాద్ యంపిపి పాఠశాల, 19 తేదీన వట్టిగడ్డ సచివాలయం, 27న వాతంగి సచివాలయం, ఫిబ్రవరి రెండో తేదీన బడదనాంపల్లి పాత సచివాలయం, 6తేదీన వంచంగి సచివాలయం, 13న గడుఓకుర్తి సచివాలయం, 20న దూసరపాము యంపిపి పాఠశాల, 27న శరభవరం యంపిపి పాఠశాల వద్ద వైద్య శిబిరాలు జరుగుతాయన్నారు. మార్చి ఐదో తేదీన లోదొడ్డి ఆశ్రమపాఠశాల, 12న చికిలింత సచివాలయం, 19 కింద్ర సచివాలయం, 26న చెరుకుంపాలెం సచివాలయం వద్ద జరిగే కార్యక్రమంతో వైద్యశిబిరాలు ముగింపు ఉంటుందన్నారు.

## 250 మంది విద్యార్థులకు సికెల్ సెల్ఎనీమియా పరీక్షలు : డా.యామిని ప్రియ

**రాజవొమ్మంగి, డిసెంబరు 29, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్సి పరిధిలో 8పాఠశాలల్లో 250 మంది విద్యార్థినీ విద్యార్థులు సికెల్ సెల్ ఎనీమియా వైద్యపరీక్షలను నిర్వహించడం జరిగిందని పిహెచ్సి డా.యామిని ప్రియ శుక్రవారం తెలిపారు. జెడ్డంగి, బోర్నగూడెం, అమీనాబాద్, వాతంగి, లోదొడ్డి గ్రామాల్లో గల గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాలలు, వంచంగి, బలిజిపాడు, చికిలింతలో గల యంపిపి పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్షలను చేయగా 10 మందికి అనుమానిత లక్షణాలు ఉన్నాయని ఎఎన్ఎమ్లు ప్రాదమికంగా గుర్తించారన్నారు. డిసెంబరు27 తేదీ నుండి జనవరి 12 తేదీవరకూ కుష్ఠి వ్యాధి నివారణలో భాగంగా ఇంటింటా ఆశలు, ఎఎన్ఎమ్లు సర్వే చేస్తున్నారని డా.నాగార్జున అన్నారు.

## కార్మిక ప్రయోజనాలను కాలరాస్తే ఊరుకోం...ఉక్కు ఉద్యమాన్ని నీరుగారిస్తే సహించం

### -నాన్ జేసిఎం కార్మిక సంఘాలు



**గాజువాక డిసెంబర్29, ప్రభాతవార్త**

కార్మిక ప్రయోజనాలను కాల రాసినా...ఉక్కు ఉద్యమాన్ని నీరు గార్చిన... సహించేదిలేదని, దీనికి కారణమైన ఎఐటియుసి, ఐఎన్టి యుసి, సిఐటియులు తగిన మూ ల్యం చెల్లించుకోక తప్పదని నాన్ జేసిఎం కార్మిక సంఘాల నేతలు హెచ్చరించారు. శుక్రవారం విశాఖ స్టీల్ప్లాంట్ రష్యన్ కాంప్లెక్స్ వద్ద నున్న ఒక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాన్ జెసియం సంఘం నాయకులు పాల్గొని మాట్లాడుతూ ఎఐటియుసి, ఐఎన్టియుసి,సిఐటియుల విధానాలపై ధ్వజమెత్తారు. స్టీల్ప్లాంట్ ను జిందాల్ కంపినీకి అప్పుజెప్పడంలో ఆ మూడు ప్రధాన కార్మిక సంఘాలే కార ణమని, ఉక్కు యాజమాన్యంతో కుమ్మక్కైయ్యాయని ఆరోపించారు. ఉక్కు ప్రవేటీ కరణకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటంలో భాగస్వాములైన నాన్ జేసిఎం కార్మికయూనియన్లను చిన్న చూపు చూడడం,విషయాలను తెలయజేయక పోవడం మంచిపద్దతి కాదని మండి పడ్డారు. దీని వలన కార్మికులు అనేక ఆర్థిక ప్రయోజనాలు నష్టపోయారని అన్నారు. ఉక్కు ఉద్యమం ప్రారంభమయ్యే నాటికి 913కోట్లతో లాభాల్లో ఉన్న స్టీల్ప్లాంట్ ఇప్పుడు 1000రోజులలో రూ.3000 కోట్లు నష్టాలకు చేరిందని, కాని ఆ మూడు యూనియన్లు ఏనాడూ స్పందించ లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. అనేక ఆంక్షలతో ప్లాంట్ను నష్టాల దారి పట్టించా రని, కార్మిక వేతనలలో కోత,ప్రయోజనాలపై వేటు వేసారని అయినా ఆ మూడు యూనియన్లు ఏనాడూ నిలదీయలేదని ఆందోళన వ్యక్తం చేసారు. సుమారు 1054రోజులుగా ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉక్కు ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే ఈ మూడు ప్రధాన కార్మిక సంఘాలు ఉద్యమాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఇదే విధంగా కొనసాగితే ఉక్కులోని బి ఎఫ్-1,బి ఎఫ్-2లను కూడా జిందాల్కు వశం అవుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రలోభాలకు లొంగి ఉక్కును జిందాల్ కు మార్గం సుగమం చేసారని ఆ మూడు యూనియన్లపై కార్మిక వర్గం కొరడై కూస్తుందని అన్నారు. ఉక్కు పరిశ్రమను ప్రక్షాళన చేయాలని,రిటైర్ అయిన వారు ఇద్దరు, బయట వారు ఒకరు పోరాట కమిటీ చైర్మన్గా ఉండి కార్మిక జీతాలు, జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేధనలు వ్యక్తం చేసారు. తక్షణమే చైర్మన్లుగా పోరాట కమిటీలో ఇతర కార్మిక సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేసినా జలగల్లాగా వేలాడుతూ ఉక్కును జిందాల్ కు దారా దత్తం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆ మూడు యూనియన్లకు తగిన బుద్ధి చెబుతామని, నాన్ జేసియం 16 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చి, సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని, ప్లాంట్ను కాపాడుకోవడానికి కృషి చేస్తామని అన్నారు. వచ్చే వారం బిసి గేటు వద్ద ధర్నా, అనంతరం ఢిల్లీకి వెళ్ళి ఉక్కు మంత్రిని, కార్యదర్శిని కలసి సమస్యను వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వరసాల శ్రీనివాసరావు, మస్తానప్పా, నమ్మి సింహాద్రి, శ్రీనివాస్నాయుడు, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్రెడ్డి ఫేక్ హామీలపై పుస్తకావిష్కరణ

**గాజువాక డిసెంబర్29, ప్రభాతవార్త**

నవరత్నాలంటూ అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మో హన్రెడ్డి నవమోసాలు చేసి, ఎన్నికలముందు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చకుండా ఫేక్ హామీల ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక తెదేపా కార్యాల యంలో జగన్మోహన్రెడ్డి మోసపూరితమైన పాలన, ఫేక్ హామీలపై ఒక పుస్తకాన్ని ఆవిష్కరించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ అన్ని రంగాలను కుదేల్ చేసాడని, అన్ని సామాజిక వర్గాలను నడ్డి విరిచాడని మండిపడ్డారు. 730హామీలిచ్చి 621హామీలను తుంగలో తొక్కా డని ధ్వజమెత్తారు. బిసీ ఎస్సీఎస్టీ సబ్ప్లాన్ క్రింద 1.14లక్షల కోట్లు దారి మళ్ళించి సామాన్యుల గొంతును కోసాడని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెదేపా ప్రభుత్వంలో అమలు పరిచిన 120 సంక్షేమ పథకాలను రద్దు చేసి సామాన్యుల నడ్డి విరిచాడని అన్నారు. మద్యపానం నిషేదం అంటూనే 2 లక్షల కోట్ల నాసిరకం మద్యం అమ్మి 30లక్షల మందిని అనారోగ్యం పాలు చేసి 30వేల మంది మరణానికి కారణం అయ్యాడని ఆరోపించారు. దమ్ముంటే తెదేపాతో చర్చకు రావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి సవాల్ విసిరారు. ప్రజలు అన్నీ గమనిస్తారని, రానున్నది తెదేపా...జనసేన ప్రభుత్వం అని అన్నారు. తెదేపాతోనే అభివృద్ధి, సంక్షేమం అని అన్నారు. నియోజకవర్గం సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్, నాయకులు పుచ్చ విజయకుమార్, కార్పోరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, నాయకులు గోమాడ వాసు, రట్టివాసు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పియం జన్మన్ కార్యక్రమము ద్వారా కొండారెడ్లకు మౌళిక సౌకర్యాలు : చింతూరు ఐటిడిఎ పిఓ కావూరి చైతన్య

**చింతూరు డిశంబర్ 29 ప్రభాతవార్త**



పియం జన్మన్ కార్యక్రమము ద్వారా కొండారెడ్ల గ్రామాల్లో మౌళిక సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య తెలి పారు.ఈ కార్యక్రమము గురించి ఐటిడిఎ ద్వారా చేపడు తున్న కార్యక్రమాలపై శుక్రవారం రాత్రి విలేఖరుల సమా వేశం ఏర్పాటు చేశారు.పిఓ మాట్లాడుతూ చింతూరు ఐటిడిఎ పరిధిలోని నాలుగు మం డలాల పరిధిలో చింతూరు,కూనవరం, వి.ఆర్.పురం మండలాల్లో మాత్రమే కొండా రెడ్ల గ్రామాలు ఉన్నాయని,మొత్తం 68 గ్రామాల పరిధిలో 5700 మంది కొండా రెడ్లు నివశిస్తున్నారని,వారి గ్రామాల్లో వారి నివాసానికి పక్కా గృహాలు, సురక్షిత మైన మంచినీటి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత,రక్తహీనత నిర్మూలన,విద్య, వైద్యం,ఆరోగ్యం,రహదారి సౌక ర్యం,విద్యుత్ సౌకర్యం,మోబైల్ సేవలు,టిబి నిర్మూలన, నూరుశాతం పల్స్ పోలియో చుక్కలు,పియం పోషణ,పియం జన్ధన్ యోజన, వంటి సౌకర్యాల కల్పనకు శ్రీకారం చుడుతున్నారు.కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసి నయా మహా అభియాన్ కార్యక్రమము నిర్వహిస్తున్నారు. ప్రధానమంత్రి కొండారెడ్ల అభివృద్ధి కార్యక్రమము మిషన్ను క్రింద కేంద్ర బడ్జెట్ను 2022-23లో ఆమోదించారు.దాదాపు మూడు సంవత్సరాలకు గాను దాదాపు 15000వేల కోట్లతో కొండారెడ్ల అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నారు.అందులో భాగంగా, చలా మంది కొండారెడ్లకు జనన ధృవీకరణ పత్రం,ఆధార్,రేషన్కార్డ్, ఉపాధికార్డు, బ్యాంకు అకౌంటు వంటివి లేవని,వాటి కోసం మొత్తం 68 కొండా రెడ్ల గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అక్కడి అక్కడే వారికి అవసరమైన సర్టి ఫికెట్లు మంజూరి చేయటంతో పాటు బ్యాంకు అకౌంటు ఫారాలు సైతం పూర్తి చేస్తున్నామని,ఇప్పటికే పది గ్రామాల్లో గ్రామ సభలు పూర్తి చేశామని,మిగత గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తామని,ఈ కార్యక్రమము నూటి నూరుశాతం విజయవంతం చేయటానికి కృషి చేస్తున్నామని పిఓ తెలిపారు.మూడు మోబైల్ ఆధార్ సెంటర్ల ద్వారా ఆధార్ కార్డులు లేని కొండారెడ్లకు ఆధార్కార్డులు మం జూరు చేస్తామని తెలిపారు. ఇప్పటికే చింతలపాడు,సుకుమామిడి గ్రామాల్లో తాను పర్యటించినట్టు తెలిపారు. పిఓపాటు ఎపిఓ,చింతూరు యంపిడిఓ పాల్గొన్నారు.

30-12Pg10VSo/p:Layout 1 1/1/02 8:32 AM Page 1



(9వ పేజీ తరువాయి)

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 527 | 101 | జీరాయితీ మెట్ట | 2-20 | 527 | శ్యామల సతీష్ తండ్రి రాజయ్య | ఖాళీ స్థలం | రోడ్డు | కలుముల సీతయ్య | కాళీ స్థలం | తాటాకు ఇల్లు &ఆర్.సి.సి. బిల్డింగ్, చింత-1, సీతాఫలం-2, మామిడి-1, నిమ్మ-1, పశువుల పాక |
| 528 | 101 | జీరాయితీ మెట్ట | 2-13 | 528 | సున్నం చెల్లమ్మ భర్త బుచ్చయ్య | సోడి సీతారామయ్య | రోడ్డు | సోడి సుజాత | కాళీ స్థలం | తాటాకు ఇల్లు |
| 529 | 101 | జీరాయితీ మెట్ట | 2-19 | 529 | కలుముల సీతయ్య తండ్రి మల్లయ్య | ఖాళీ స్థలం | రోడ్డు | ఖాళీ స్థలం | శ్యామల సతీష్ | తాటాకు ఇల్లు, నిమ్మ-1, గానుగ-1, వంట పాక-1, మేకల పాక-1, తాటి-1 |
| 530 | 101 | జీరాయితీ మెట్ట | | 530 | శ్యామల చిన్నబొజ్జి తండ్రి కన్నయ్య | ఖాళీ స్థలం | రోడ్డు | దారి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు ఇల్లు చింత-1, బాత్రూమ్-1, మామిడి-4, పనస-1, జామ-1, బొప్పాయి-2 |
| 531 | 101 | జీరాయితీ మెట్ట | 2-119 | 531 | పాండ వీరయ్య తండ్రి సీతారామయ్య | పూసం రాజులు | పండా తమ్మయ్య | రోడ్డు | తెల్లం ముత్తమ్మ | తాటాకు ఇల్లు, మోటార్-1, వంటపాక |
| 532 | 101 | జీరాయితీ మెట్ట | 2-116 | 532 | పూసం రాజులు తండ్రి ధూలయ్య | పూనెం రామయ్య | పాండ వీరయ్య | రోడ్డు | రోడ్డు | సిమెంట్ గోడలతో రేకుల ఇల్లు, కొబ్బరి-1, సీతాఫలం-2, మేకలపాక-1, వంట పాక-1, బాత్రూమ్-1 |
| 533 | 101 | జీరాయితీ మెట్ట | 2-114 | 533 | పూనెం రామయ్య తండ్రి తమ్మయ్య | కరక ముత్తమ్మ | పూసం రాజులు | రోడ్డు | రోడ్డు | పెంకుల ఇల్లు, వంట పాక-1, నిమ్మ-1, సీతాఫలం-3, మామిడి-1, కొబ్బరి-1, జామ-1 |
| 534 | 101 | జీరాయితీ మెట్ట | 2-113 | 534 | కరక ముత్తమ్మ భర్త రాజయ్య | దారి | పూనెం రామయ్య | రోడ్డు | దారి | పెంకుల ఇల్లు, వంట పాక-1, బాత్రూమ్-1, సీతాఫలం-5, మామిడి-1, కుంకుడు-1, జామ-1, వేప-1, చింత-1 |
| 535 | 101 | జీరాయితీ మెట్ట | 2-162 | 535 | కారం కన్నారావు | దారి | సోడి జోగయ్య | తెల్లం విజయ | దారి | తాటాకు ఇల్లు, మామిడి-1, వంట పాక-1, |
| 536 | 101 | జీరాయితీ మెట్ట | 2-49 | 536 | శ్యామల సీతమ్మ భర్త లక్ష్మయ్య | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | దారి | శ్యామల శేఖర్ | తాటాకు ఇల్లు చింత-1, బాత్రూమ్-1, మామిడి-2, మేకలపాక-1, తాటి-3, సీతాఫలం-1, దానిమ్మ-1, ఎర్ర చందనం-1, వంట పాక-1 |
| 537 | 102 | జీరాయితీ మెట్ట | 2-51 | 537 | శ్యామల చిన్నబ్బాయి తండ్రి కన్నయ్య | ఖాళీ స్థలం | శ్యామల సీతమ్మ | దారి | కాళీ స్థలం | తాటాకు ఇల్లు చింత-1, బాత్రూమ్-1, సీతాఫలం-5 |
| 538 | 102 | జీరాయితీ మెట్ట | 2-52 | 538 | శ్యామల రుక్మిణి భర్త కన్నారావు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | దారి | తాటాకు ఇల్లు, బాత్రూమ్-1, మామిడి-1, సీతాఫలం-8, దానిమ్మ-1 |
| 539 | 102 | జీరాయితీ మెట్ట | 2-180 | 539 | ముచ్చిక జానకమ్మ భర్త రాజయ్య | ఖాళీ స్థలం | శ్యామల పెద్ద కన్నయ్య | ఖాళీ స్థలం | దారి | తాటాకు ఇల్లు,బొప్పాయి-4 |
| 540 | 102 | జీరాయితీ మెట్ట | 2-27 | 540 | శ్యామల సీతారామయ్య తండ్రి ఎర్రయ్య | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | శ్యామల పెద్ద కన్నయ్య | తాటాకు ఇల్లు, బాత్రూమ్-1, మామిడి-1 |
| 541 | 102 | జీరాయితీ మెట్ట | 2-26 | 541 | శ్యామల కన్నయ్య తండ్రి బొజ్జి | ముచ్చిక జానకమ్మ | శ్యామలా సీతారామయ్య | శ్యామలా సీతారామయ్య | దారి | తాటాకు ఇల్లు |
| 542 | 102 | జీరాయితీ మెట్ట | 2-79/1 | 542 | కలుముల నాంచారి భర్త కాంతారావు | శ్యామల కన్నయ్య | రోడ్డు | ఖాళీ స్థలం | దారి | సిమెంట్ గోడలతో రేకుల ఇల్లు, వంట పాక-1, |
| 543 | 102 | జీరాయితీ మెట్ట | 2-55/1 | 543 | శ్యామలా సుభారావు తండ్రి చిన్నబ్బి | శ్యామల రుక్మిణి | ముచ్చిక జానకమ్మ | దారి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు |
| 544 | 102 | జీరాయితీ మెట్ట | 2-125 | 544 | పండా చంద్రమ్మ భర్త శేషయ్య | పూనెం సోమమ్మ | రోడ్డు | రోడ్డు | రోడ్డు | సిమెంట్ గోడలతో రేకుల ఇల్లు, బాత్రూమ్-1, జామ-2, అరటి-1, మోటార్-1, వంట పాక-1, బత్తాయి-1 |
| 545 | 102 | జీరాయితీ మెట్ట | 2-122 | 545 | పూనెం సోమమ్మ భర్త అప్పలరాజు | పండా తమ్మయ్య | పండా శేషయ్య | రోడ్డు | పండా ధూలయ్య | తాటాకు ఇల్లు, సీతాఫలం-11, జామ-2, నిమ్మ-2, మేకల పాక, సీతాఫలం-1 |
| 546 | 102 | జీరాయితీ మెట్ట | 2-118 | 546 | పండా తమ్మయ్య తండ్రి చంద్రయ్య | పండా వీరయ్య | పూనెం సోమమ్మ | రోడ్డు | రోడ్డు | తాటాకు ఇల్లు, సీతాఫలం-1, జామ-1, వంటపాక. |
| 547 | 102 | జీరాయితీ మెట్ట | 2-24/1 | 547 | మిడియం అర్జమ్మ భర్త చంద్రరావు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | శ్యామల బుచ్చయ్య | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, అరటి-1 |
| 548 | 102 | జీరాయితీ మెట్ట | 2-24 | 548 | శ్యామల బుచ్చయ్య తండ్రి చిన్నబ్బాయి | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | మడకం రామిరెడ్డి | మిడియం అర్జమ్మ | తాటాకు ఇల్లు, అరటి-1 |
| 549 | 102 | జీరాయితీ మెట్ట | 2-25 | 549 | మడకం రామిరెడ్డి తండ్రి భద్రయ్య | శ్యామలా లక్ష్మయ్య | ఖాళీ స్థలం | దారి | శ్యామల బుచ్చయ్య | తాటాకు ఇల్లు, దానిమ్మ-1, రేగు-1, సీతాఫలం-1, పశువుల పాక-1 |
| 550 | 102 | జీరాయితీ మెట్ట | 2-28/1 | 550 | శ్యామల రాములమ్మ తండ్రి లక్ష్మయ్య | శ్యామలా లక్ష్మయ్య | మడకం రామిరెడ్డి | దారి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు |
| 551 | 102 | జీరాయితీ మెట్ట | 2-28 | 551 | శ్యామల లక్ష్మయ్య తండ్రి బొజ్జి | శ్యామల సీతమ్మ | మడకం రామిరెడ్డి | దారి | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, బాత్రూమ్-1, మామిడి-1, కోళ్ల పాక-1, నిమ్మ-1, తాటి - 6, |
| 552 | 102 | జీరాయితీ మెట్ట | 2-50 | 552 | శ్యామల శేఖర్ తండ్రి లక్ష్మయ్య | ఖాళీ స్థలం | శ్యామలా లక్ష్మయ్య | శ్యామల సీతమ్మ | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు, పనస-1, మామిడి-1, వంట పాక-1, , తాటి - 4, |
| 553 | 102 | జీరాయితీ మెట్ట | 2-148 | 553 | శ్యామల రాములమ్మ భర్త రాజులు | ఖాళీ స్థలం | కారం రాములు | దారి | మడివి వెంకటేష్ | మట్టి గోడలతో రేకుల ఇల్లు, జామ-1, సీతాఫలం-2, పశువుల పాక-1, వంట పాక-1, కుంకుడు-1, కోళ్ళ పాక-1 |
| 554 | 102 | జీరాయితీ మెట్ట | 2-146 | 554 | సోడి జోగయ్య తండ్రి కన్నయ్య | కారం కన్నారావు | మిడియం అప్పారావు | పూణే రత్తయ్య | దారి | తాటాకు ఇల్లు, సీతాఫలం-3, చింత-1, వేప-1, మునగ-1, వంట పాక-1, కోళ్ల పాక-1 |
| 555 | 102 | జీరాయితీ మెట్ట | 2-141 | 555 | తెల్లం లక్ష్మీనారాయణ తండ్రి ముత్తయ్య | ఖాళీ స్థలం | దారి | సోడి సుజాత | ఖాళీ స్థలం | తాటాకు ఇల్లు |
| 556 | 102 | జీరాయితీ మెట్ట | 2-339 | 556 | కలుముల గణేష్ తండ్రి సీతయ్య | సీతయ్య | రోడ్డు | ఖాళీ స్థలం | ఎస్ సతి | తాటాకు ఇల్లు, గానుగ-1, చింత-1 |
| 557 | 103 | జీరాయితీ మెట్ట | 3-461 | 557 | మడకం.తాజ్ మహల్ భర్త ముత్యాలు | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | ఖాళీ స్థలం | సిమెంట్ రేకుల ఇల్లు, చింత -2,జామాయిల్-3,వేప-1,నిమ్మ-1,బాత్రూమ్, వంట పాక. |
| 558 | 104 | జీరాయితీ మెట్ట | 2-136 | 558 | పండా.వీరమ్మ తండ్రి సుబ్బయ్య | ఖాళీ స్థలం | రోడ్డు | ఖాళీ స్థలం | రోడ్డు | తాటాకు ఇల్లు, కోళ్ళ పాక |
| 559 | 105 | జీరాయితీ మెట్ట | | 559 | కనక దుర్గ గుడి | ముత్యం | రోడ్డు | రోడ్డు | రోడ్డు | రేకుల షెడ్ |

ఈ కట్టడముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఏటపాక యూనిట్ 2, చింతూరు వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయములోనైన తనిఖీ

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్,
ఏటపాక యూనిట్-2,చింతూరు

# టీమిండియాలో ఆవేశ్‌ఖాన్, జడేజాలకు ఛాన్స్

## క్రికెటర్లకు బిసిసిఐ పిలుపు



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో బోణీ కొట్టలేక పోయిన టీమిండియా రెండోటెస్ట్‌కు సిద్ధంఅవుతోంది. సెంచరియన్ వేదికగా తొలిటెస్ట్‌లో ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఇక రెండో టెస్టుకోసం మొదటి టెస్టులో ఉన్న బలహీనతలను సరిచేసుకునేందుకు టీమిండియా జట్టు పటిష్టంచేసేందుకు నిర్ణయించారు. సిరీస్ మొత్తానికి దూరం అయిన వెటరన్ పేసర్ మహ్మద్‌షమీ స్థానంలో యువపేసర్ ఆవేశ్‌ఖాన్‌ను ఎంపికచేసింది. దక్షిణాఫ్రికాతోజరిగిన మూడు వన్డేలసిరీస్‌లో ఆవేశ్ ఆరు వికెట్లతో సత్తాచాటాడు. దక్షిణాఫ్రికా ఏ జట్టుతో జరుగుతున్న అనధికారిక టెస్ట్‌మ్యాచ్‌లో కూడా ఐదు వికెట్లతో సత్తాచాటాడు. అందువల్లనే ఆతడిని రెండో టెస్ట్‌కు ఎంపికచేసినట్లు సెలక్టర్లు తెలిపారు. టెస్ట్‌టీమ్ పిలుపును అందుకోవడం ఆవేశ్‌ఖాన్‌కు ఇదే తొలిసారి. గత ఏడాదిపరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో అరంగేట్రంచేసిన ఆవేశ్‌ఖాన్ టీమిండియా తరపున ఇప్పటివరకూ ఎనిమిది వన్డేలు 19 టి20లు ఆడి ఓవరాల్‌గా 27 వికెట్లు తీసారు. మూడురోజుల్లోనే ముగిసిన తొలిటెస్ట్‌లో టీమిండియా బ్యాటింగ్ బౌలింగ్‌లో దారుణంగా విఫలం అయింది. జనవరి 3వ తేదీ కేప్‌టౌన్ వేదికగాజరిగే రెండో టెస్ట్‌కు ఈ బలహీనతలన్నింటినీ పక్కనపెట్టి జట్టును బలోపేతంచేస్తోంది. విరామం లేకుండా ఆడటంతో ఇషాన్‌కిషన్ కూడా దక్షిణాఫ్రికా పర్యటనకు దూరం కాగా ఆతడిస్థానంలో కెఎస్‌భరత్‌ను తీసుకున్నారు. ఇక వెన్నునొప్పి కారణంగా తొలి టెస్టుకు దూరం అయిన భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా సిద్ధం అయ్యాడు. రెండో టెస్టులో ఆడేందుకు ప్రాక్టీస్‌కూడా మొదలు పెట్టినట్లు సమాచారం. తొలిటెస్టు మూడోరోజు ఆటలో భారత ఆటగాళ్లతోకలిసి రవీంద్రజడేజా మైదానంలో కలియ దిరిగాడు. ప్రాక్టీస్‌లోకూడా ఇబ్బందిలేదని క్రికెట్‌వర్గాలు తెలిపాయి. జట్టు కండిషనింగ్ కోచ్ రజనీకాంత్ పర్యవేక్షణలో 20 నిమిషాలపాటు ముకేష్‌కుమార్‌తో కలిసి బౌలింగ్‌కూడా చేసాడు. షార్ట్‌సెషన్‌లో ఎక్కడా ఇబ్బందికి గురైనట్లు కనిపించకపోవడంతో టీమ్‌కు కొంత అండలభించినట్లే. రెండోటెస్టులో జడేజా ఆడితే బ్యాటర్‌గాను, రెండో స్పిన్నర్‌గా కూడా ఉపయోగపడతాడు. ఒకవేళ ఆవేశ్‌ఖాన్, జడేజాలు తుదిజట్టులోకివస్తే ఎవరిని పక్కనపెడతారన్నది అంతుబట్టకుండా ఉంది.

## పదివికెట్లు తీసిన ప్యాట్ కమ్మిన్స్



**మెల్‌బోర్న్:** పాకిస్థాన్‌తో జరిగిన బాక్సింగ్‌డే టెస్టులో ఆసీస్ 79 పరుగుల తేడాతో గెలుపొందింది. రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ 237 పరుగులకే ఆలౌట్ అయింది. ఆసీస్ బైలర్ ప్యాట్‌కమిన్స్ రెండో ఇన్నింగ్స్‌లోనూ ఐదు వికెట్లు తీసాడు. దీనితో ఈమ్యాచ్‌లో ఆతడు మొత్తం పది వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటివరకూ 57 టెస్టులు ఆడిన కమ్మిన్స్ రెండోసారి పదివికెట్లను తీసుకున్నాడు. పాక్ బ్యాటర్లలో షాన్‌మసూద్ 60, ఆఘాఖాన్ 50 పరుగులుచేసారు. ఆసీస్‌బౌలర్లను కొంతవరకూ ధీటుగానే ఎదుర్కొన్న పాక్ బ్యాటర్లు ఆసీస్‌పేస్‌జోరుకు బెజారయిపోయారు. దీనితో టెస్ట్ సిరీస్‌ను 2-20తో ఆస్ట్రేలియా సొంతంచేసుకుంది. ఇక మూడోటెస్టు జనవరి మూడోతేదీ నుంచి సిడ్నీలో ప్రారంభం అవుతుంది.

## కింగ్‌కోహ్లీ అరుదైన రికార్డు



**జోహాన్స్‌బర్గ్:** టీమిండియా స్టార్‌ప్లేయర్ రన్‌మెషీన్ కింగ్ విరాట్‌కోహ్లీ మరో రికార్డు సాధించాడు. ప్రొటీస్‌తో తొలి టెస్టు సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎవ్వరికీ సాధ్యం కాని రికార్డు బ్రేక్‌చేసాడు. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 38 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 76 పరుగులుచేసాడు. ఈ ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌లో రెండువేలపైచిలుకు స్కోరు సాధించాడు. ఈ ఏడాదిమొత్తంగా 2048 పరుగులుచేసాడు. ఇలా కోహ్లీ ఆరుసార్లు ఓ క్యాలెండర్ ఇయర్‌లో 2000 పైచిలుకు పరుగులుచేసాడు. దీనితో ఇలా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఏడు వేర్వేరు క్యాలండర్ సంవత్సరాల్లో రరెండువేలపైచిలుకు పరుగులుచేసిన తొలి క్రికెటర్‌గా విరాట్‌నిలిచాడు. తొలిసారి 2012లో అంతర్జాతీయ క్రికెట్‌లో రెండువేలు పరుగులు చేసాడు.

తర్వాత 2014, 2016, 2017, 2019, 2023 సంవత్సరాల్లోకూడా ఈ రికార్డుసాధించాడు. 2012లో 2186 పరుగులు, 2014లో 2286 పరుగులుచేసిన రికార్డు కోహ్లీపేరిట ఉంది. ఇప్పటికీ తన రికార్డును రన్‌మెషీన్ అలాగే కొనసాగిస్తున్నాడు. కోహ్లీ తర్వాత శ్రీలంక దిగ్గజ ప్లేయర్ కుమార సంగక్కర ఉన్నాడు. ఆరు ఏళ్లలో ఈఫీట్ సాధించాడు. ఆ తర్వాత సచిన్‌టెండూల్కర్ ఐదు, మహేల జయవర్ధనే ఐదు స్థానాల్లో ఉన్నారు. విరాట్‌కోహ్లీ ఇప్పటివరకూ 112 టెస్ట్‌మ్యాచ్‌లు ఆడాడు. అందులో 8790 పరుగులుచేసాడు. 292 వన్డేల్లో 13,848 పరుగులు, 115 టి20ల్లో 4008 పరుగులుచేసాడు. విరాట్‌కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకూ 80 సెంచరీలుచేసాడు.

## ఆ స్పిన్నరే నన్ను ఇబ్బందులుపెట్టాడు..గంభీర్



**న్యూఢిల్లీ:** శ్రీలంక స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ తనను బాగా ఇబ్బందిపెట్టిన బౌలర్ అని టీమిండియా మాజీఓపెనర్ గౌతమ్‌గంభీర్ అన్నాడు. తన అభిమానులతో సోషల్ మీడియా హ్యాండిల్‌పై చిట్‌చాట్‌చేసిన గంభీర్ ఎన్నో ప్రశ్నలకు జవాబులిచ్చాడు. మిమ్మల్ని ఎక్కువ ఇబ్బంది పెట్టిన బౌలర్ ఎవరని అడిగితే గంభీర్ ముత్తయ్య మురళీధరన్‌పేరుచెప్పాడు. ఆతనొక్కడే తనను చాలా ఇబ్బంది పెట్టినట్లు తెలిపాడు. కోల్‌కత్తానైట్‌రైడర్స్‌లో చేరడం సంతోషంగా ఉందని, బాద్‌షా షారూక్‌ఖాన్ తనకుటుంబసభ్యుడని అన్నాడు. కెకెఆర్ అంటేనే ఓ ఎమోషన్ అని జట్టులోభాగం అయ్యేందుకు ఆతృతగా ఉందన్నాడు. కోల్‌కత్తాలో తనకు పుచ్కాస్‌రోల్స్ అనేఫుడ్ ఇష్టమన్నాడు. క్రికెటర్లను హీరోలను చేయడంకంటే కెరీర్‌పై ఫోకస్‌పెట్టాలని ఒక అభిమానికి చురకలువేసాడు. యువరాజ్‌సింగ్ గురించి ఒక్కమాటలో చెప్పమంటే అల్టిమేట్ మ్యాచ్ విన్నర్ అని చెప్పాడు. భారత ఆర్మీలో చేరాలనేది తనకు తీరని కోరిక అని చెప్పాడు.

## పప్పుల ధరల కట్టడికి కేంద్రం చర్యలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** సామాన్యులను భయపెట్టే విధంగా ధరలు పెరుగుతున్నాయి. మొన్నటి వరకు ఉల్లి ధరలు భయపెట్టాయి. ఆ తర్వాత బియ్యం ధరలు కూడా పెరిగాయి. వెల్లుల్లి ధరలు కూడా పెరిగాయి. తాజా గా పప్పుల ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ధరల పెరుగుదలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కంది పప్పు, సుంకం రహిత దిగుమతి కాలాన్ని ఒక సంవత్సరం పాటు అంటే 31 మార్చి 2025 వరకు పొడిగించింది. వాణిజ్య మంత్రిత్వ శాఖ పరిధిలోకి వచ్చే డిజిఎఫ్‌టి ఈ నిర్ణయానికి సంబంధించిన నోటిఫి కేషన్‌ను విడుదలచేసింది. ఇంతకు ముందు ఉరద్, అర్హర్ సుంకం రహిత దిగుమతి కాలం 31 మార్చి 2024 వరకు మాత్రమే ఉండేది. కానీ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసి యేడాది పాటు పొడిగించింది. ఆహార వస్తువుల ధరల పెరుగు దల నవంబరు 2023లో రిటైల్ ద్రవ్యోల్బణం పెరుగు దలకు కారణం, ఇందులో పప్పుధాన్యాల ద్రవ్యోల్బణం లో అత్యధిక పెరుగుదల కనిపించింది. పప్పు దిను సుల ద్రవ్యోల్బణం నవంబరులో 20.23 శాతానికి చేరుకుంది. ఇది అక్టోబర్ 2023లో 18.79శాతంగా ఉంది. గత యేడాది కాలంలో పప్పు ధరలను పరిశీలిస్తే, డిసెంబరు 28, 2022న కిలోకు కంది పప్పు సగటు ధర రూ.111.5 ఉండగా, డిసెంబరు 28, 2023 నాటికి కిలో రూ.152.38కి పెరిగింది. అంటే పెసరు పప్పు ధరలు దాదాపు 37శాతం పెరిగాయి. పెరుగుతున్న పప్పుల ధరల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఇటీవల అనేక నిర్ణయాలు తీసుకుంది.

## మీ విమానం బోల్టులు సరిచూసుకోండి: బోయింగ్!

## వాణిజ్యం

**ముంబై, డిసెంబరు 29:** వైమానిక రంగ దిగ్గజం బోయింగ్‌కు '737 మ్యాక్స్' కష్టాలు వదిలేట్లు లేవు. గతంలో వరుస ప్రమాదాలతో హడలెత్తించిన ఈరకం విమానంలో తాజాగామరో సమస్య తలెత్తింది. ఇటీవల రెండు 737 మ్యాక్స్ విమానాల్లో కీలకమైన భాగంలో బోల్టులకు నట్లు లేనట్లు గుర్తించారు. విమానం పనితీరును నియంత్రించే విమానంలో ఈ బోల్ట్‌ను సరిగా బిగించలేదని గమనించింది. విమానాన్ని గాల్లో స్థిరంగా ఉంచేలా రడ్డర్ కంట్రోల్ వ్యవస్థ పని చేస్తుంది. అసలే దాదాపు ఐదేళ్ల క్రితం వరుస ప్రమాదాలతో హడలెత్తించిన 737 మ్యాక్స్ ఈ లోపాన్ని గుర్తించడంతో బోయింగ్ ఒక్కసారిగా అప్రమత్తమైపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 1370 ఈరకం విమానాల్లో ఇటువంటి సమస్య ఏమైనా ఉందేమో ఆయా విమానయాన సంస్థలు సరిచూసుకోవాలని విజ్ఞప్తి చేసింది. 'మేము ఆ విమానాల్లో గుర్తించిన సమస్యను సరిచేశాము. ముందు జాగ్రత్త చర్యగా ప్రపంచవ్యాప్తంగా మిగిలిన 737 మ్యాక్స్ విమానాల్లో ఈ సమస్య ఏమైనా ఉందేమో సరిచూసుకోవాలని కోరుతున్నాం' అని బోయింగ్ ప్రతినిధి ఓ ప్రకటనలో కోరారు. ఒక యాక్సెస్ ప్యానెల్‌ను విప్పదీసి బోల్టును చూస్తే సమస్య తెలిసిపోతుందని కంపెనీ పేర్కొంది. అమెరికాలోని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌ఎఎ)కు ఈ విషయాన్ని వెల్లడించింది. దీనిపై ఎఫ్‌ఎఎ స్పందిస్తూ రడ్డర్ వ్యవస్థలో లూజ్ బోల్ట్‌ల కోసం తనిఖీలు చేపట్టామని పేర్కొంది. విమానంలో ఈ సమస్య ఉంటే పరిష్కరించడానికి రెండు గంటల సమయం పడుతుందని వెల్లడించింది. ఆయా విమానయాన సంస్థలు 737 మ్యాక్స్ తనిఖీల నివేదికలను తమకు పంపాలని కోరింది. మరెక్కడైనా ఇటువంటి సమస్యను గుర్తిస్తే తదుపరి చర్యలు ఉంటాయని చెప్పింది.



బోయింగ్ సంస్థ గత కొన్నేళ్లుగా ఇంజినీరింగ్, క్వాలిటీ సమస్యలను తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఐదేళ్ల క్రితం నెలల వ్యవధిలోనే ఇండోనేషియా, ఇథియోపియాల్లో రెండు బోయింగ్ 737మ్యాక్స్ విమానాలు కూలి 346 మంది ప్రయాణికులు మృత్యువాతపడ్డారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా 20 నెలల పాటు ఈ రకం విమానాలను పక్కనపెట్టారు. ప్రపంచ చరిత్రలోనే అత్యంత ఖరీదైన కార్పొరేట్ విషాదంగా ఇది నిలిచింది. ఈ పరిణామాలతో బోయింగ్‌కు దాదాపు 20 బిలి యన్ డాలర్ల మేర నష్టం వచ్చింది. 2020 డిసెంబర్ నుంచి మళ్లీ ఈ విమానాలు ఎగరడం మొదలుపెట్టాయి.

కానీ ఇతర సమస్యలు మొదలయ్యాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో 737 మ్యాక్స్‌లో విడిభాగాల సప్ల యర్లు కొన్ని నాసిరకం తయారీ విధానాలను అనుస రిస్తున్నట్లు గుర్తించారు. గత కొన్నేళ్లుగా బోయింగ్‌పై రెగ్యు లేటర్ల నిఘా బలంగా ఉంది. తనిఖీలు కూడా పెరిగాయి. కానీ అలాంటి సమయంలో కూడా ఓ ప్రధాన వ్యవస్థలో బోల్టు సమస్యతో విమానం ఫ్యాక్టరీని దాటడం బోయింగ్‌కు ఇబ్బందికర పరిణామంగా మారింది. ఎన్ని సురక్షిత ప్రమాణాలు పాటించినా అవి బోయింగ్ విషయంలో పనిచేయడం లేదనే అపవాదు ఉంది. ఇక ఈ సంస్థ తయారు చేసే 787 డీమ్ లైనర్లలో కూడా సమస్యలు ఉన్నట్లు ఎఫ్‌ఎఎ గుర్తించి హెచ్చరికలు జారీచేసింది. దీంతో గతేడాది కొంతకాలం డ్రీమ్ లైనర్ల డెలివరీలను నిలిపివేశారు.

## ఉద్యోగార్థులకు విదేశాంగ శాఖ హెచ్చరిక

**ముంబై, డిసెంబరు 29:** నకిలీ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీల బారిన పడొద్దంటూ విదేశాంగ శాఖ ఉద్యోగార్థులను తాజాగా హెచ్చరించింది. ఫేక్ సంస్థల నకిలీజాబ్ ఆఫర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోని అనేక సంస్థలు విదేశీ ఉద్యోగాల పేరిట ఒక్కొక్కరి నుంచీ రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ వసూలు చేస్తున్నాయని తెలిపింది. వాట్సాప్, ఫేస్‌బుక్ ద్వారా కాల్స్, మెసేజ్‌లతో బాధితులను ట్రాప్ చేసి ఏజెన్సీలను పట్టుకోవడం కష్టంగా మారిందని కూడా పేర్కొంది. ఈ ఫేక్ ఏజెన్సీలు ఉద్యోగార్థులను విదేశాలకు తరలించి ప్రమాదకర వృత్తుల్లోకి దించుతాయని విదేశాంగశాఖ పేర్కొంది. తూర్పు ఐరోపా దేశాలు, గల్ఫ్ దేశాలు, సెంట్రల్ ఏషియన్ దేశాలు, ఇజ్రాయెల్, కెనడా, మయన్మార్ తదితర దేశాల్లో నకిలీ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీల మోసాలు వెలుగు చూస్తున్నాయని పేర్కొంది. ఇమిగ్రేషన్ యాక్ట్-1983 ప్రకారం ప్రభుత్వం వద్ద రిజిస్టర్ అయ్యే సంస్థలు తమ సేవలకుగానూ రూ.30 వేల ఫీజును, 18శాతం జిఎస్‌టితో తీసుకుంటాయని వివరించింది. నకిలీ సంస్థలపై కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది.



## 31% పెరిగిన ఇళ్ల విక్రయాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** ఈ యేడాది దేశ వ్యాప్తంగా ఇళ్ల అమ్మకాలు 31శాతం పెరిగి దాదాపు 4.77 లక్షల యూనిట్లకు చేరుకున్నాయని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ వెల్లడించింది. రుణాలపై వడ్డీ రేట్లు అధికంగా ఉన్నప్పటికీ, నివాసాల ధరలు సగటున 15శాతం పెరిగినప్పటికీ ఇళ్ల విక్రయాలు పెరగడం విశేషం. గతేడాది దేశవ్యాప్తంగా ఏడు ప్రధాన నగరాల్లో 3,64,870 ఇళ్లు అమ్ముడవగా, ఈ సారి 4,76,530కి చేరాయి.

డిమాండ్‌కు తగిన స్థాయిలో కొత్త నిర్మాణాలు అందుబాటులో ఉన్నాయని, ప్రథమార్థంలో అంతర్జాతీయ పరిణామాలు, ఇతర అంశాల ఒత్తిడి ఉన్నా, అమ్మకాలు రికార్డు గరిష్టానికి చేరినట్లు కూడా ఆ సంస్థ వెల్లడించింది. ముంబై మెట్రోలో ఇళ్ల అమ్మకాలు అత్యధికంగా 40శాతం పెరిగి 1,53,870 యూనిట్లుగా నమోదయ్యాయి. దీని తర్వాత పుణెలో 52శాతం వృద్ధితో 86,680 యూనిట్లు, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో 3శాతం పెరిగి 65,625 యూనిట్లు, బెంగళూరులో 29శాతం పెరిగి 63,980 యూనిట్లు, హైదరాబాద్‌లో 30శాతం వృద్ధితో 61,715 యూనిట్లు, కోల్‌కతాలో 9శాతం అధికంగా 23,030 యూనిట్లకు చేరుకున్నాయి. చెన్నైలో 34శాతం పెరిగి 21,630 యూనిట్లుగా నమోదయ్యాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

# విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి


12లో



ఏయు వైస్‌ఛాన్స్‌లర్ ప్రొ.కె.సమత

# విద్యార్థులకు వరంగా జగనన్న విద్యాదీవెన

## ఎంపి విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో చదువుకునే విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన పథకం వరంగా మారిందని వైఎస్సార్సీపి ప్రధానకార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన శుక్ర వారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా పూర్తి రియంబర్స్ మెంట్‌ను క్రమం తప్పకుండా ఏత్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికంలో ఈ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. జూలై,సెప్టెంబర్ 2023 త్రైమాసికానికి 8,09,038 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.584 కోట్లు శుక్రవారం భీమవరంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బటన్‌నొక్కి తల్లుల, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా జమచేశారని ఆయన తెలిపారు.

**వైఎస్సార్సీపి ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరు..**

గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మిగతా 12లో

# నగరంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే..!

## గత నాలుగు రోజులుగా మున్సిపల్ కార్మికుల సమ్మె


12లో

# సంక్రాంతి సంబరాలు బ్రోచర్ ఆవిష్కరణ


12లో

# 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా మేయర్ గొలగాని ప్రగతి నివేదిక





విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2024 నూతన సంవత్సరం ఆహ్వానం పలుకుతున్న సందర్భంగా మీ అందరికీ ముందస్తు హృదయపూర్వక నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను, నగర పాలక సంస్థకు మేయర్ నేను పదవిని చేపట్టిన నాటు నుంచి నాతో పాటు 97వార్డు కార్పొరేటర్లతో కలిసి విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ నగర ప్రజలకు కావలసిన మౌళిక సదుపాయాలు కల్పించడం సంక్షేమ కార్యక్రమాలను అందించడం జరుగుచున్నవని తెలియజేస్తున్నాను 2023సంవత్సరంలో సాధించిన ప్రగతిని, లక్షా ్యలు మనం చేసుకుంటూ లోపాలను సవరించుకొని 2024లో మరింత మిగతా 12లో

# సామాజిక సాధికారిక బస్సుయాత్ర విజయవంతం చేయండి

## రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు



విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వచ్చే నెల 6వ తేదీన నిర్వహించనున్న సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు నియోజకవర్గం శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో కార్పొరేటలు వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులతో మిగతా 12లో

# నిర్విరామంగా ఎంపీ ఎంవీవీ పాదయాత్ర

## పాదయాత్రకు అడుగడుగునా ప్రజల నీరాజనాలు

## గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న ఎంవివి


12లో

# ఆర్థిక ఇబ్బందులతో స్వర్ణకారుల కుటుంబం ఆత్మహత్య

అనకాపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

అనకాపల్లిలో స్వర్ణకారులు కుటుంబం ఆత్మహత్య చేసుకుంది.అనకాపల్లి పట్నంలో తెనాలి ప్రాంతానికి చెందిన స్వర్ణకారుని కుటుంబం ఆత్మహత్య చేసుకున్న విషద సంఘటన శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. ముగ్గురు పిల్లలతో సహా భార్యభర్తలు ఆత మ్రహత్య చేసుకోగా. 9 సంవత్సరాల చిన్నారి, కోనవూపిరితో ఉంటే స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకెళ్తే స్థానిక రెసిడెన్షియల్ ఫ్లాట్లోలో ఉంటున్నారు. స్వర్ణకార వృత్తి చేసుకుంటే జీవన సాగిస్తున్నారు. శివరామకృష్ణుడు(40) భార్య, ముగ్గురు కుమార్తెలతో నివాసం వుంటున్నారు. ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఫైనాన్సర్ ఒత్తిడి ఎక్కువై ఆత్మహత్యకి పాల్పడినట్టు తెలియవచ్చు భార్య పదా మ్రవతి(38) ముగ్గురు పిల్లలతో కలసి గురువారం రాత్రి సైనైడ్ కలిపి తాగినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామునే పోలీసులకు అందిన సమాచారం ప్రకారం వెంటనే సంఘటన పరిశీలించిన అప్పటికే భార్యభర్తలు ఇద్దరు పిల్లలు వేదవైష్ణవి (15) జాహ్నవి లక్ష్మి (13) చనిపోయినట్లు ఒకరు చిన్న కుమార్తె కుసుమ ప్రియ కొనూ ఊపిరితో ఉన్నట్లు గ్రహించి చిన్నారిని స్థానిక ప్రభుత్వా ఆసుపత్రిలో తరలించారు. మిగతా వారిని ఎన్టీఆర్ హాస్పిటల్ పోస్టుమార్టంకి తరలించారు. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆత్మహత్య చేసుకున్నాట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పథకాల అమలుపై పర్యవేక్షణ నిమిత్తం

# మండలాలకు ప్రత్యేకాధికారులు

## ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖసిటీ డిసెంబర్ 29, ప్రభాతవార్త

సంక్షేమ పథకాల అమలుపై పర్యవేక్షణ మరింత పటిష్టంగా అమలు చేసే నిమిత్తం ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు వివరాలను వెల్లడిస్తూ శుక్రవారం ప్రకటన విడుదల చేసారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని, ఆయా సచివాలయాల పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని అవగాహన సదస్సులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రెండో దశ జగనన్న ఆరోగ్యసురక్ష, వైఎస్ఆర్ పింఛనుకానుక, మిగతా 12లో

# స్థాయి సంఘం సమావేశంలో అభివృద్ధి పనులకు ఆమోదం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి


12లో

# భావితరాల భవిష్యత్తుకు మూల పునాది విద్య : అవంతి


12లో

# విశాఖలో క్రైం రేట్ 30 శాతం తగ్గింది

పెరిగిన సైబర్ క్రైం రేట్ -దిశ ప్రభావంతో మహిళల భద్రత పెరిగింది -గంజాయి రవాణాను నివారించేందుకు పటిష్టమైన కార్యాచరణ -సీసీ టీవీల వలన డిటెక్షన్ సులువుగా మారింది -ప్రజాస్వామ్యంలో మీడియా ప్రధాన పిల్లర్ -పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్



12లో

## పదవులు అనుభవించి పార్టీలు

# మారే నాయకులను ప్రజలు నమ్మరు

## ప్రతిపక్షాల వలలో నాయకులు పడవద్దు: వైసిపి ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి



పాడేరు,డిసెంబర్29,ప్రభాతవార్త

ఇప్పటి వరకూ మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పదవులు అనుభవించిన కొంత మంది నాయకులు స్వార్ధ పూరితంగా ప్రతిపక్ష నాయకులు వలలో పడిపోయి పార్టీ మారే చర్యలకు పాల్పడుతున్నారని పార్టీ మారుతున్న నాయకులను ఉద్దేశించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త, మాజీ టిడిడి చైర్మన్ మిగతా 12లో

# హద్దు మీరితే... కఠిన చర్యలే...!

## విశాఖ నగర వాసులకు న్యూ ఇయర్ మార్గదర్శకాలు


12లో

# విద్యార్థులకు వరంగా జగనన్న విద్యాదీవెన

11వ పేజీ తరువాయి..

హామీలను పూర్తిగా నెరవేర్చడం ద్వారా వైఎస్సార్సీపి ప్రభుత్వం విశ్వసనీయతకు మారుపేరని మరోసారి రుజువు చేసుకుందని సిఎం జగన్ అన్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి లబ్దిదారుడి గడపవద్దకు తీసుకెళ్ళాలని అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి సూచనలు చేసారని చెప్పారు. జనవరిలో 3 కార్య క్రమాలతో పాటు ఫిబ్రవరిలో ఒక కార్యక్రమం కలిపి మొత్తం నాలుగు ప్రధాన కార్యక్రమాలను తలపెట్టామని వీటి ప్రాధాన్యత దృష్టిలో ఉంచుకుని ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా బ్రహ్మాండంగా జరిగేలా కలెక్టర్లు, జిల్లాయంత్రాంగం చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారని విజయసాయిరెడ్డి తెలిపారు.

## సామాజిక సాధికారిక బస్సుయాత్ర విజయవంతం చేయండి

11వ పేజీ తరువాయి..

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీస్, ఫ్లోర్ లీడర్ మండలపార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజుర సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు పి ఉషశ్రీ వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలి కెవి యస్ శశికళ కోఆప్షన్ సభ్యులు సేనపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలి రవి పీలా వెంకటలక్ష్మి, కె పి రత్నాకర్ సీనియర్ నాయకులు ఫరూకి, కిరణ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదవులు అనుభవించి పార్టీలు

11వ పేజీ తరువాయి..

వైవి సుబ్బారెడ్డి ఘాటుగా విమర్శించారు. స్వార్థప్రయోజనాల కోసం వేరే పార్టీకి వెళ్లిన నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అంతేకాకుండా ఒకరోజు ఒకరోజు నాయకులు వేరే పార్టీలోకి పోతున్నారని ప్రతిపక్షాలు చిత్రీకరించాలని ప్రతిపక్షాలు చేస్తున్న పెద్ద డ్రామా,కుట్ర అని వైవి సుబ్బారెడ్డి ఆరోపించారు.దీనిని ప్రజలు ఎవరూ నమ్మరని రాష్ట్ర ప్రజలు రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పక్షాన నిలబడతారని వైవి సుబ్బారెడ్డిఅన్నారు.ఎందుకంటే సిఎం జగన్ చేస్తున్న పాలన అలాగే రాష్ట్రంలో 175 నియోజక వర్గాల్లో అమలు చేస్తున్న పథకాలతో మళ్లీ సిఎంగా వైఎస్ జగన్‌ను గెలిపించుకుని రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించి మళ్లీ వైఎస్ జగన్ సిఎం చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని వైవి సుబ్బారెడ్డి ధీమా వ్యక్తం చేసారు.సామాజిక సాధికారిత బస్సు యాత్రకువచ్చే జనం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బస్సు యాత్రలో పాల్గొనక పోయినా సిఎం పేరు చెప్పి ఆయన చేస్తున్న పథకాలు పేరు చెప్పి ఆయన అమలు చేస్తున్న పథకాలు పేరు చెప్పి ఏ విధంగా సామాజిక వర్గాలకు న్యాయం చేసారో జరుగుతున్న చర్చ జరుగుతున్న ఈ బస్సు యాత్ర సభలకు లక్షలాది మంది తండోపతండాలుగా తరలిరావడంతో ప్రతిపక్ష పార్టీలన్నింటికీ వెన్నులో వణుకు పుట్టిస్తుందని వైవి సుబ్బారెడ్డి అన్నారు.గిరిజనులకు శాశ్వత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో పాడేరులో మెడికల్ కాలేజీ నిర్మాణం చేయడం అలాగే నాడు నేడుతో గిరిజన పిల్లలకు కార్పొరేట్ విద్యనందించడం, అలాగే గిరిజన ప్రాంతంలో విద్య,వైద్యరంగాల్లో అనేక మార్పులను వైఎస్ఆర్ ప్రభు త్వం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీసుకువచ్చారాన్నరు.గిరిజన ప్రాంత ప్రజలు సుఖంగా సంతో షంగా ఉండేలా రాష్ట్రముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గిరిజనులు వాళ్ల కాళ్లపై వాళ్ల నిలబడేలా అనేక మార్పులను సిఎం తీసుకువచ్చారన్నారు.సిఎం గిరిజనుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మద్దతు వైసిపికి మద్దతుగా నిలవడానికి వచ్చారని దీనికి ఈ బస్సుయాత్ర సభే నిదర్శనం అని వైవి సుబ్బారెడ్డి అన్నారు.ఈ సమావేశంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొన్నారు.

## 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా మేయర్ గొలగాని ప్రగతి నివేదిక

11వ పేజీ తరువాయి..

నూతనోత్సహంతో విశాఖ నగర సమగ్ర ప్రగతిని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు సమిష్టంగా కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుచున్నవని తెలియపరుచుచున్నాము విశాఖ నగరంలో మంచి పర్యావరణ ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజలకు కల్పించడంలో జీవిఎంసీ నిత్యం కృషి చేస్తూనే ఉంది ఆ దిశగా జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖను పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ఎకో క్లీన్, ఎకో గ్రీన్ ఎకో బ్లూ, ఎకో జీరో ప్లాస్టిక్ ఎకో జీరో పొల్యూషన్ అనే ఐదు ముఖ్య అంశాలతో కూడిన ఎకో వైజాగ్ అనే బృహత్తర కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రవేశపెట్టింది. కలెక్టర్ ఆధ్వర్యంలో జివిఎంసీ స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యంతో ప్రతి నెల మొదటి ఆదివారం నాడు సాగర తీర స్వచ్ఛంత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వ్యర్థాలను వెలికి తీసే కార్యక్రమాలు చేపట్టడం జరిగినవి విశాఖ నగరంలో వాయి శబ్ద కాలుష్యాన్ని నియంత్రించుటకు ఇంధనాన్ని పొదుపు చేయుటకు నగరంలో ప్రతి ఒక్కరూ ప్రతి సోమవారం ప్రజా రవాణాను ఉపయోగించాలనే నిర్ణయాన్ని ఆచరిస్తూ, మేయర్‌గా నేను, జివిఎంసీ యాంత్రాంగం అంతా కూడా ప్రజా రవాణాను ఉపయోగిం చాలనే నిర్ణయాన్ని ఆచరిస్తూ మేయర్‌గా నేను, జివిఎంసి యంత్రాంగం అంతా కూడా ప్రజా రవాణనే ఉపయోగిస్తున్నారని తెలియపరుస్తూ నగర ప్రజలందరూ కూడా ప్రజా రవాణాన్ని వారంలో ప్రతి సోమవారం ఉపయోగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంజనీరింగ్ విభాగం నగర అభివృద్ధిలో భాగంగా 2023-24 సంవత్సరమునకు సంబంధించి 205కోట్ల 5లక్షల రూపాయల అంచనాలతో 967 పనులు చేపట్టగా 332 పనులను 70కోట్ల 4లక్షల రూపాయల వ్యయంతో పూర్తి చేయగా మిగిలిన పనులు పురోగతిలో ఉన్నవి వార్డుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా 98వార్డులకు గాను 938పనులను 70కోట్ల 11లక్షల అంచనాలతో చేపట్టగా 577పనులు పూర్తికాగా మిగిలినవి వివిధ దశలో ఉన్నవి నాడు నేడు పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో మొదటి దశలో 59పాఠశాలల క20కట్లో 77లక్షల రూపాయలతో అభివృద్ధి పని పూర్తి కాగా రెండవ ధశలో 87పాఠశాలలకు 34కోట్ల 79లక్షలతో అభివృద్ధి కి ప్రతిపాదను చేయగా పనులు పురోగతిలో ఉన్నవి జివిఎంసీ పరిధిలో 32కోట్ల 97లక్షల రూపాయల వ్యయంతో 42వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నిర్మాణం చేపట్టగా అందులో 40ఆరోగ్య కేంద్రాల పనులు పూర్తికాగా మిగిలినవి పురోగతిలో ఉన్నవి 24ఆరోగ్య కే ంద్రాలకు మరమ్మత్తులకు రెండు కోట్లతో పని పూర్తి చేసి, 30 ఆరోగ్య కేంద్రాలకు మూడు కోట్ల 41లక్షలతో ప్రహరీ గోడ నిరి ్మంచే పనులు అయినవి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 708పనులకు గాను 66కోట్ల 48లక్షల రూపాయలుతో అంచనాలను తయారు చేయగా 494పనులు పూర్తికాగా 94పనులు పురోగతిలో ఉన్నవి, 41వ పనులు మొదలు పెట్టవలసి ఉండగా మిగిలిన 79పనులు టెండర్లు, టెక్నికల్ ఆమోదం ప్రక్రియలో ఉన్నవి. జీవీఎంసీ పరిధిలో ఉన్న ఒక లక్షా 18వేల వీధి దీపాల నిర్వహణను బ్రిడ్జి అండ్ రూఫ్ కంపెనీ ఏజెన్సీకి అప్పజెప్పగా వారు ఇప్పటివరకు 95వేల 471వీధి దీపాలు మరమ్మత్తులు చేయగా మిగిలిన వీధి దీపాల మరమ్మత్తులు జరుగుతున్నవి జీవీఎంసీ పరిధిలో 8ప్రధాన పార్కులను యోగా పార్క్ స్పోర్ట్స్ పార్కక స్నీపర్స్ పార్క్ ఫోమ్ గార్డెన్ పార్క్ తదితర థీమ్ పార్కులుగా అభివృద్ధి పరిచి సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులో ఉంచుటకు 11కోట్ల 97లక్షల అంచానాలతో మంజూరు కాగా అందులో రెండు పనులు పూర్తికాగా మిగిలిన పనులు ముగింపు దశలో ఉన్నవి శివాజీ పార్కులో జీవీఎంసీ నిధులతో ఏడు ఫౌంటైన్లను మూడు కోట్ల 86లక్షలతో చేపట్టగా రెండు పనులు పూర్తికాగా మిగిలిన పురోగతిలో ఉన్నవి 15వ ఆర్థిక సంఘం నిధులతో 9ఫౌంటెన్లను అభివృద్ధి చేయటకు ఒక కోటి యాభైలక్షల రూపాయలతో 8పనులు పూర్తి కాగా ఒక పని ఆరంభ దశలో ఉన్నది జీవీఎంసీ పరిదిలో 135కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయగా అందులో అమృత్ 2.0 కొరకు 107 కోట్ల 42లక్షల రూపాయలతో 32పనులు వివిధ దశల్లో ఉండగా స్మార్ట్ సిటీ కొరకు 16 కోట్ల పది లక్షల రూపాయలతో ఏడు పనులు మంజూరు కాగా ఐదు పనులు పురోగతిలో ఉన్నవి 15ఆర్థిక సంఘం సంబంధించి 12 కోట్ల 36లక్షల రూపాయలతో 11పనులు మంజూరు కాగా అందులో రెండు పనులు పూర్తికాగా మిగిలినవి పురోగతి లో ఉన్నవి మంచినీటి సరఫరా ప్రాజెక్టు పనుల్లో భాగంగా ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో 385 కోట్ల 65లక్షల రూపాయల వ్యయంతో 24ఇంటు 65లక్షల రూపాయల వ్యయంతో 24ఇంటు7మంచినీటి సరఫరా పథకం చేపట్టబడి 70శాతం పని పూర్తియినది 24డిఎంఎలలో సుమారు ఐదు వేల కూళాయిలుకు మాధవధార మర్రిపాలెం ప్రాంతాలకు 24ఇంటు ఏడు మంచినీటి సరఫరా చేయుట జరుగుచున్నది ఏడిబి వారి యుసిసి ఆర్‌టి ఎఫ్ గ్రాంట్ కింద 14కోట్ల మూడు లక్షలతో మేఘాద్రి గెడ్డ రిజర్వాయర్ నుంచి 3ఎండబ్ల్యు ఫ్లొటింగ్ సోలార్ పివి పవర్ ప్లాంట్ పని 7కోట్ల 93లక్షలతోమూడోసారి లోవ క్యాచ్ మెంట్ ఏరియాను అభివృద్ధి చేయు పనులు పూర్తయినవి ఈ పథకం కింద మూడు ప్రదేశాల్లో చార్జింగ్ కంస్వాపింగ్ స్టేసన్ , 65ఈ వెహికల్స్ చెత్త సేకరణ నిమిత్తము , ప్రజలు కొరకు 10ఈ ఆటోలు ఉచిత ప్రయాణ సౌకర్యార్థం బీచ్ రోడ్డులో ఏర్పాటు చేయబడింది. జివిఎంసీ సాధారణ నిధులు 15వ ఆర్థిక సంఘ నిధులతో అంగనంపూడి 85ఎంఎల్‌డి డబ్లుటిపి నుంచి శుద్ధి చేసిననీటిని పంపింగ్ మెయిన్ ద్వారా అనకాపల్లి హెడ్ వాటర్ వరకు పంపించే పని అంగనంపూడి నుంచి నరవ పంపించే పని అగనంపూడి నుంచి నరవ వరకు 800ఎంఎండయా డిఐ కె 7 ఫైప్ లైన్ వేసే పని పురోగతిలో ఉన్నవి భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ పనులలో భాగంగా జివిఎంసీ స్మార్ట్ సిటీ నిధులు బ్యాంకు ఆర్థిక సహాయంతో రెండు ప్యాకేజీలలో 940కోట్ల వ్యయంతో పెందుర్తి గాజువాక ఏరియాలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేసి అందు శుద్ధి చేయబడిన నీటిని పారిశ్రామిక అవసరాలకు వనియోగించు పనులు పురోగతిలో ఉన్నవి. నగర ప్రజలు సహాకారంతో జీవీఎంసీ యంత్రాంగ కృషి తో స్వచ్ఛ సర్వేక్షన్ 2022 గానూ 2023 సంవత్సరంలో జాతీయ స్థాయిలో 4వ పరిశుభ్ర నగర ఖ్యాతిని ఫైవ్ స్టార్ రేటింగ్ను మెరుపరుచుకుని బహిరంగ మల మూత్ర నియంత్రణలో వాటర్ సర్టిఫికేట్ ను దక్కించుకున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తున్నాము ప్రతి ఇంటిలో వ్యార్థాలను తడి, పొడి ప్రమాదకరమైన వ ్యర్థాలుగా ప్రమాదకరమైన వ్యర్థాలుగా వేరు చేసేందుకు గాను నగర ప్రజలకు 11 లక్షల 50వేల మూడు రంగుల చెత్త బుట్టలను అందించడం జరిగింది. కాపులుప్పాడలో విలువైన భూమిని బయోమైనింగ్ ద్వారా నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు లెగసి వేస్ట్‌ను గత మూడు సంవత్సరాల్లో వెలికి తీసి 15ఎకరాలు విస్తీర్ణంలో చెత్త నుంచి 15మోగా వాట్లు విద్యుత్ తయారీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి తద్వారా రోజుకు 1200చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుచున్నది ఇప్పటివరకు 3లోల 15వేల 81టన్నుల చెత్తను ల్యాండ్ ఫిల్ కాకుండా 10కోట్ల 42లోల 97వేల 200యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి ఈపీడిసిఎల్ వారి ద్వారా వినియోగంలోనికి తీసుకురావడం జరిగింది. నగరంలో వ్యర్థాల నిర్వహణకు అత్యంత కీలకమైన ఆర్ఆర్ఆర్ రెరడ్యూస్ రీయూజ్ రీసైకిల్ పద్ధతిని ప్రోత్సహించడం కొరకు నగరంలో ఆరు త్రిబుల్ ఆర్‌సెంటర్లును బుక్ కేఫ్ చిల్డ్రెన్ ప్లే ఏరియా యువర్ హోమ్ గార్డెన్ ఉమెన్స్ రేస్ట్రో కేఫ్ రీథింక్ వేస్ట్ ఆప్ సైక్లింగ్ ఆప్ సైక్లింగ్ ఆఫ్ క్లాత్ వేస్ట్.

# నగరంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే..!

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

నగరంలో ఎక్కడ చూసిన అక్కడ చెత్తతో నిండిపోయింది కాలనీ బస్తీల్లో కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. మెయిన్‌రోడ్డి వెంటా ఇదే పరిస్థితి అటుగా వెళ్లాంటే ముక్కు మూసుకోవాల్సిందే గత నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప_ంగా ముని ్సపల్ కార్మికుల సమ్మెతో నగరాలు పట్టణాలు కంపుకొడుతున్నాయి. కార్మికుల ఆందోళనలతో దద్దరిల్లిపోతున్నాయి. వేల మంది కార్మికులు నిధులు బహిస్కరించడంతో చెత్త సేకరణ నిలిచిపోయింది. అస్తవ్యస్థంగా తయారైయింది అంతంతమాత్రంగా ఉండే పారిశుధ ్యం సమ్మె కారణంగా మరింత అధ్వాన్నంగా తయారైంది. మున్సిపల్ కార్మికులంతా ఏకదాటిపైకి రావడంతో సమ్మె ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది కార్మికులకు నిధులు బహిస్కరిచడంతో పారిశుధ్య నిర్వహణా దారుణంగా తయారైంది.

## ప్రభుత్వానికి మాపై జాలి లేదు....

పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ఆహర్నిశలు శ్రమిస్తున్నాం కోవిడ్ వంటి పరిస్థితిలో అంతా ఇళ్లకే పరిమితమైన మేము ప్రాణాలను పణంగా పెట్టి పనిచేశాము అని ఇంత కష్టపడినా మాపై ప్రభుత ్వనికి మాపై కనకరించడం లేదని పలు దఫాలుగా సమస్యలు ప్రభుత్వానికి విన్నవించినా చర్చలకే పరిమితమయ్యాయిని గాని సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వానికి దయ కలగలేదు. విధిలేని పరిస్థితుల్లోనే సమే ్మకు దిశగా మం టూ కార్మికులు వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అణచివేత దోరణి మానుకుని, సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని కోరారు. దీర్ఘకాలికంగా పనిచేస్తున్న కార్మికుల సర్వీసులను క్రమ బద్ధీకరించాలని కార్మికుల చనిపోతే వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కొరుతున్నారు.

# స్థాయి సంఘం సమావేశంలో అభివృద్ధి పనులకు ఆమోదం

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

విశాఖపట్నం, నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం శుక్రవారం స్థాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతను స్థాయి సంఘ సభ్యులతో జివిఎంసీ స్థాయి సంఘం సమావేశ మందిరంలో నిర్వహించడమైనది ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం పొందు పరిచిన అజెండాలో 52అంశాలతో పాటు టేబుల్ అజెండాలో 3 అంశాలు పొందుపరచగా మొత్తం 55 అంశానలు స్థాయి సంఘ సభ్యులు చర్చించి అన్ని అంశాలను ఆమోదించడమైనదని ఛైర్‌పర్సన్ తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ విభాగానికి సంబందించి సుమారు రూ. 256.60కోట్లు అభివృద్ధి పనులకు ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు కార్యక్రమాలకు అదనపు కార్మికులను తాత్కాలికంగా సేవలు వినియోగించుకొనుటకు ఇతర కార్యక్రమముల కొరకు సుమారు రూ. 142.72 కోట్లు రెవెన్యూ విభాగానికి సంబంధించి లీజులు పొడిగింపు మొదలైన అంశాలతో కలిపి మొత్తం 55అంశాలను సభ్యులు ఆమోదించడమైనదన్నారు. ఈసమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు చీఫ్ సిటీ ప్లానర్ సురేష్‌కుమార్, ప్రధాన వైద్యాధికారి పి నల్లనయ్య, డిసి (రెవెన్యూ) ఫణిరామ్, జోనల కమిషనర్ ఆర్ జి వి క్రిష్ణా, కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలుపై పర్యవేక్షణ నిమిత్తం

11వ పేజీ తరువాయి..

చేయూత, ఆసరా తదితర కార్యక్రమాల నిర్వహణ, అమలు పై సచివాలయ సిబ్బందితో స్థానికంగా సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ విధానాలను తెలపాలని సూచించారు. ఎప్పటికప్పుడు, ప్రగతి నివేదికలను అందజేయాలని ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలోని 11 మండలాలకు వివిధ శాఖల ఉన్నతాధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు.

## మండలాల ప్రత్యేక అధికారులు....

పద్మనాభం- జి.సూర్యప్రకాశరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి, 2)భీమునిపట్నం- ఎస్.భాస్కరరెడ్డి, ఆర్డీవో భిమిలి. 3) ఆనందపురం-టి.సీతారామూర్తి, ప్రత్యేక ఉపకలెక్టర్, 4) విశాఖపట్నం రూరల్ - జీవీఎస్ఎస్ రామమోహన్‌రావు, ప్రత్యేక ఉప కలెక్టర్ 5) సీతమ్మధార- చక్రవర్తి,జీవీఎంసీ 6) మహారాణిపేట - చందిక డీపివో జీవిఎంసీ, 7) గోపాలపట్నం - పి.శేషశైలజ, ప్రత్యేక ఉప కలెక్టర్, 8) ములగాడ - టి.ప్రవీణ, జిల్లా కోపరేటివ్ అధికారి, 9) గాజువాక- డి.లక్ష్మారెడ్డి, ఎస్టేట్ అధికారి, వీఎంఆర్డీఏ. 10) పెదగంట్యాడ - వి.సన్యాసిరావు, అడిషనల్ కమిషనర్, జీవిఎంసీ 11) పెందుర్తి - డి.హుస్సేన్ సాహెబ్, ఆర్డీవో విశాఖపట్నం

# విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

విద్యార్థులు మంచి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నప్పుడే వారి జీవితంలో అత్యున్నత స్థాయికి వెళతారని ఏయూ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె సమత అన్నారు. శుక్రవారం పాత జైలు రోడ్డులోని పైడా ఉమెన్స్ కాలేజీలో జరిగిన కళాకృతి ఇంటర్, డిగ్రీ కాలేజీ ఫెస్ట్ ప్రారంబ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హజరై పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మనం ఇతరులతోఎప్పుడు పోల్చుకోకూడదని సూచించారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత కలిగి ఉంటుందని దానిని గమనించి అభివృద్ధి చేసుకోగలిగితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునని తెలిపారు. పైడా సంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ గురువులపై చదవుతున్న కళాశాల పట్ల అంకిత భావంతో మెలగాలన్నారు. తమ విద్య సమర్థవంతంగా రాణించాలని అప్పుడు మాత్రమే వారు ఉన్నత శిఖరాలను అదిరోహించగలరని తెలిపారు ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల పిన్సిపల్ డాక్టర్ డి సరోజ్ శర్మ మాట్లాడుతూ గెలుపు కంటే అందులో పాల్గొనటమే తొలివిజయంగా బావించాలని పేర్కొన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలు, వ్యక్తిత్వ పోటీలు, పాటలు పోటీ లు తదితరుల సాంస్కృతి కార్యమ్రాలు విద్యార్థులు పాల్గొన్నారు. సందడి నెలకొల్పారు. ఆయా పోటీల్లో గెలిచిన విజేతలకు అతిథుల చేతుల మీదగా బహుమతి ప్రధానోత్సవం గావించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకి మూలపునాది విద్య అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న విద్యార్థులు ఉచిత ల్యాబ్ లు పంపిణీ కార్యక్రమం మాజీమంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆనందరపురం మండలం శొంట్యాంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంకి విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు మండల నాయకులు ఘనమైన సాదర స్వాగతం పలికడం జరిగింది. కార్యక్రమంను ఉద్దేశించి ఇంగ్లీషులో అనర్గళంగా సందేశం వినిపించిన విద్యార్ధినులను ముత్తంశెట్టి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యక్రమం ను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ సమాజంలో ఆర్థికంగా సామాజికంగా అధికారికంగా ఉన్నత స్థాయికి ఎదగాలి అంటే దానికి కావల్సింది విద్య అని విద్యతోనే నవసమాజ నిరా ్మణం విద్య అనేద ప్రాముఖ్యం అని ఎరిగిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడి విద్య విషయంలో వినూత్న సంస్కరణలు కు శ్రీకారం చుట్టి ఉన్నతమైపన మాళిక వసతులతో నాడునేడు ద్వారా కార్పొరేట్ స్కూల్ స్థాయికి దీటుగా చేసి ప్రభుత్వ పాఠశాలలో కూడా ఉన్నత విద్యను అందించి ఉత్తీర్ణత శాతం సాందించేలా అంతేకాక ప్రభుత్వ పాఠశాలలో సీట్లు కూడా అందని విధంగా ఉందని అంతేకాక అమ్మఒడి విదేశీ విద్యా దీవెన సంపూర్ణ పౌష్టికాహారం ఇలా అన్ని పథకాలు అమలు చేసి విద్య అనేది అనేది ప్రతీ పేదవారికి దగ్గర చేసిన గొప్పనాయకుడు జగనన్న అని ఇపుపడు ప్రభుత్వం పాఠశాలల లో ఇంటర్నెట్ పరిజ్ఞానం తో కూడిన విద్య అందించాలని 30వేల రూ. విలువ చేసే ట్యాబ్ లను 8వ తరగతి విద్యార్థులకు అందించాలని 30వేలు రూ. విలువ చేసే ట్యాబ్‌లను 8వ తరగతి విద్యార్థులకు అందివ్వడం చాలా సంతోషం గా ఉందని మీరంతా మంచి క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు కి మంచిపేరు తేవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయ సిబ ్బంది, ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలు బ్రోచర్ ఆవిష్కరణ

## -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఏ రహమాన్ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ , జివిఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, కార్పొరేటర్లు ఆధ్వర్యంలో నియోజకవర్గం 56, 57, 52,89,90,91, 92 వార్డుల మహిళా సభ్యులు తో మర్రిపాలెం పార్టీ కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా నిర్వహించే మహిళలు ఉత్తేజపరిచే , ఐక్యమత్యం తో సాంప్రదాయ ముగ్గులు పోటీలు అప్లికేషన్స్, బ్రోచర్ లాంచింగ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నియోజకవర్గం పరిశీలకులు ఎస్ ఏ రహమాన్ మాట్లాడుతూ విశాఖ పశ్చిమ నియోజకవర్గానికి రావడం ఇక్కడ ప్రజలు కు ఒక వరమని కొనియాడాతూ న్యూఇయర్ సంక్రాంతి సందర్భంగా ప్రతి ఆడపడుచును తమ సోదరిగా భావించి వారి కళ్ళల్లో ఆనందం నింపడానికై మంచి మంచి ప్రోత్సహకాలతో సంస్కృతి సంప్రదాయాల మేళవింపు సంక్రాంతి సంబరాలును తెలియజేసి రంగవల్లెల ముగ్గులు పోటీలను వయస్సును బట్టి మూడు విభాగాలుగా వార్డుల స్థాయిలోనూ నియోజకవర్గం స్థాయిలోనూ నిర్వహిస్తున్నారని ఈపోటీలలో ప్రతి మహిళ భాగస్వాములై తమకు అవసరమైన ప్రోత్సహకములను గెలుచుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నియోజకవర్గం మహిళలు అందరి తరుపున ఆడారి ఆనంద్‌కుమార ప్రత్యేక కృతజ ్తతలు తెలిపారు. ఈకార్యక్రమంలో 56వ వార్డు కార్పొరేటర్ ముర్రి వాణి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆల్లా కృష్ణ, గేదెల మురళీకృష్ణ ఎర్ని కుమార్, 90వ వార్డు ప్రెసిడెంట్ నమ్మి శ్రీను, ఇన్చార్జి ప్రసాద్ రెడ్డి, 56వ వార్డు ప్రెసిడెంట్ ఆడారి శ్రీను, శ్రీదేవి వర్మ వనిత రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్లు జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్లు వార్డు అధ్యక్షులు సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో క్రైమ్ రేట్ 30శాతం తగ్గింది

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఈ ఏడాది క్రైమ్ రేట్ 30శాతం తగ్గిందని పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని పోలీస్ కమిషనరేట్‌లోని సమావేశ మందిరములో వార్షిక క్రైం రేట్ సమీక్ష నిర్వహించారు. దిశ యాప్ నేర నివారణలో చాలా కీలకంగా మారిందన్నారు. సైబర్ క్రైం రేట్ పెరిగిందని చెప్పారు. అయితే దానికి కారణాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.అయితే మహిళలపై దాడులు కసులు తగ్గాయని, దిశ ప్రభావంతో మహిళల భద్రత పెరిగిందన్నారు. హత్యలు, కిడ్నాప్, ఎటెంప్ట్ రేప్, వైట్ కలర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ క్రైమ్ కొంత మేర తగ్గాయని చెప్పారు. అయితే సైబర్ నేరాల శాతం గణనీయంగా పెరిగిందని, పెరగడానికి గల కారణాలను ఆయన వివరించారు. ఈ సంవత్సరంలో 27 హత్యలు జరిగాయనీ అందులో ఎక్కువగా అక్రమ సంబంధాలు, ఆవేశంలో చేసిన హత్యాలే అధికంగా ఉన్నాయన్నారు. దిశ యాప్ నేర నివారణలో చాలా కీలకంగా మారిందన్నారు. 21 లక్షల మందికి పైగా దిశ యాప్ డౌన్లోడ్ చేసుకున్నారని తెలిపారు. ఇందులో మహిళా పోలీసులని అభినందిస్తున్నానన్నారు. దిశ కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయనీ, చాలా కేసులు ఇక్కడే రాజీ అవుతున్నాయన్నారు. సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా కీలకమైనదని, ప్రజలకు అధికారులకు అనుసంధానంగా ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 2022లో 4494 ఉన్న రోడ్డు ప్రమాదాలు, 2023లో 3513 నమోదయ్యాయని తెలిపారు. ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న నాన్ బెయిల్ బుల్ వారెంట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, ప్రక్క రాష్ట్రాలలో ఉన్నవారిని కూడ గుర్తించి 1018 వారెంట్స్ జారిచేయగా 820 వారెంట్స్ ఇవ్వడం జరిగిందన్నారు.అదేవిధంగా మహిళలపై జరుగుతున్న వివిధ నేరాలకు సంబంధించి తగ్గుముఖం పట్టాయని తెలిపారు. 2023లో చిన్నారులపై జరిగిన లైంగిక దాడులకు సంబంధించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నేరస్తులను నాయస్థానంలో హాజరుచేయడం జరిగిందన్నారు. దిశా సెంటర్ కు 2023లో 214 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. గంజాయి రవాణాకు విశాఖను కేంద్రంగా ఎంచుకుంటున్నారన్నారు. గంజాయి సాగుని పూర్తిగా ధ్వంసం చేసామనీ, ఒరిస్సా నుంచే ఎక్కువ గంజాయి విశాఖ వచ్చి వేరే రాష్ట్రలకు వెళుతుందన్నారు. ఈ రవాణాను నివారించేందుకు పటిష్టంగా పని చేయబోతున్నామని స్పష్టం చేసారు. గతంతో పోల్చుకుంటే ఇక్కడ గంజాయి వాడకం తగ్గిందన్నారు.

## కొన్ని కేసుల గణాంకాలు...

విశాఖ నగరంలో 2022లో 39 మర్డర్ కేసులు నమోదు కాగా 2023లో 24 మర్డర్ కేసులు నమోదు అయ్యాయని సీపీ వివరించారు. 2022లో 42 కిడ్నాప్ కేసులు నమోదు కాగా.. 2023లో 18 కిడ్నాప్ కేసులు నమోదు అయ్యాయన్నారు. 2022 లో 127 అత్యాచారం కేసులు నమోదు కాగా 2023 లో 78 కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. 2022లో 65 అటెంపెట్ టు మర్డర్ కేసులు నమోదు కాగా 2023లో 47 అటెంపెట్ టు మర్డర్ కేసులు నమోదు అయ్యాయన్నారు. 202 లో 841 వైట్‌కలర్ క్రైమ్ కేసులు నమోదు కాగా, 2023లో 723 వైట్ కలర్ క్రైమ్ కేసులు నమోదు అయ్యాయన్నారు. వరకట్నం వేధింపుల వలన మృతి చెందిన కేసులు 2022లో 6 కాగా 2023లో 7 కేసులుగా నమోదయ్యాయనీ, 498-ఏ సెక్షన్ల కింది కేసులో 2022లో 714గా ఉండగా 2023లో 479గా నమోదయ్యాయని సీపీ వివరించారు. నేరాల నియంత్రణపై అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం అనే అందుకనే ఈ ఏడాది నేరాలు శాతం తగ్గిందని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న నూతన సంవత్సర వేడుకలను పోలీసు నిబంధనలకు అనుగుణంగా జరుపుకోవాలని కమిషనర్ యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు శ్రీనివాసరావు, ఆనంద రెడ్డి, ఏడీసీపీలు, ఎసిపిలు పాల్గొన్నారు.

# హద్దు మీరితే..కఠిన చర్యలే..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

***న్యూ ఇయర్ వచ్చేస్తోంది. విశాఖ నగరంలో యువత కొత్త సంవత్సరానికి ఫుల్ జోష్‌లో వెల్‌కమ్ చెప్పడానికి సిద్ధమవుతున్నారు. దీనికి అనుగుణంగానే ప్రైవేట్ ఈవెంట్లు, పబ్బులు, క్లబ్బులు కొత్త సంవత్సరం వేడుకలకు వేదికలు అవుతున్నాయి. ఈ సందర్భంలో రోడ్డు ప్రమాదాలు, దుర్ఘటనలు లేకుండా న్యూ ఇయర్ పార్టీలను నిర్వహించేందుకు విశాఖ నగర పోలీసులు పలు నిబంధనలు, మార్గదర్శకాలను రూపొందించారు. ఈ నిబంధనలను ఈవెంట్స్ నిర్వహకులు, హెూటల్స్, పబ్ యాజమాన్యాలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు తెలిపారు. అలాగే న్యూ ఇయర్ పేరిట హద్దులు దాటితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరిస్తున్నారు.***

నూతన సంవత్సరం రానున్న నేపథ్యంలో విశాఖ నగర పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నగరంలో న్యూ ఇయర్ వేడుకలు అట్టహాసంగా జరుగనున్న సందర్భంగా కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ఉత్తర్వులు జారీ చేసారు. డిసెంబర్ 31 మరియు జనవరి 1 తేదీలలో జరిగే నూతన సంవత్సర వేడుకల కోసం త్రీ స్టార్ హెూటల్స్, అంతకంటే ఎక్కువ స్థాయి కలిగిన హెూటళ్లు, క్లబ్‌లు, పబ్‌లకు పక్కా నిబంధనలు విధించారు. ఆ రెండు రోజులు ఈ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సీపీ రవిశంకర్ స్పష్టం చేశారు.

## విశాఖ నగర పోలీస్ కమిషనర్ జారీ చేసిన కొత్త మార్గదర్శకాలు ప్రకారం..

న్యూయర్ రోజు (అర్ధరాత్రి) ఒంటిగంట వరకు ఈవెంట్‌లు, కార్యక్రమాలు నిర్వహించబోవు హెూటల్‌లు, క్లబ్‌లు, పబ్‌ల నిర్వాహకులు ముందుగానే అనుమతి మంజూరు కోసం విశాఖపట్నం పోలీసు కమిషనర్‌కి దరఖాస్తు చేసుకోవాలి. అనుమతి తీసుకొని యెడల చట్టరీత్య చర్యలు తిసుకోనబడును. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్స్మెంట్ చట్టం-2013 ప్రకారం నిర్వాహకులు బయటకు, లోపలికి వచ్చే మార్గాలలో, పార్కింగ్ ప్రాంతాలలో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. నిర్వాహకులు అండ్ మేనేజ్మెంట్ వారు బాధ్యతగా వారు నిర్వహించబోవు కార్యక్రమాల వద్ద ట్రాఫిక్, భద్రత అదుపులో ఉండేందుకు తగు సిబ్బందిని వారే నియమించుకోవాలి. కార్యక్రమంలో వేయు దుస్తులు, చేసే నృత్యాలు, మాట్లాడే విధానాలు ఏటువంటి అశ్లీలత ఉండదని నిర్వాహకులు నిర్ధారించాలి. ఏ ప్రదర్శనలోనూ అశ్లీలత, నగ్నత్వం ఉండకూడదు. నిర్వాహకులు డీజే, స్పీకర్స్ శబ్దంను 45 డిసిబెల్స్ ను మించరాదు, సదరు విషయాన్ని ముందుగా నిర్ధారించాలి. నిర్వాహకులు, మేనేజ్మెంట్ వారు కార్యక్రమ వేదిక వద్ద ఎటువంటి బాణసంచా, పేలుడు పదార్థాలు అనుమతించరాదు. సదరు విషయాన్ని కస్టమర్లకు ముందుగా హెచ్చరిస్తూ తెలియపరచాలి. సామర్థ్యానికి మించి పాస్‌లు, టికెట్లు, కూపన్‌లు మంజూరు చేయరాదని నిర్వాహకులు నిర్ధారించుకోవాలి.ఇది శాంతిభద్రతల సమస్యకు దారితీయవచ్చు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వాహకులు వేదికల వద్ద ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలి. వేదిక లోపల నిర్వాహకులు క్రమబద్ధతను నిర్వహిస్తూ ఏటువంటి గందరగోళం లేకుండా ఉంచాలి. పబ్‌లు, బార్లలో ప్రత్యేకముగా దంపతుల, జంటల కోసం నిర్వహించే కార్యక్రమాలలో మైనర్లను అనుమతించకూడదు.ఎవరు కూడా డ్రగ్స్ లేదా నార్కోటిక్స్, సైకోట్రోపిక్ పదార్థాలను ఉపయోగించకూడదని ప్రోగ్రామ్‌ల నిర్వాహకులు ఖచ్చితంగా హెచ్చరించాలి. మేనేజ్‌మెంట్‌లు వాటిని నిరోధించడంలో విఫలమైతే అది నిర్వహణ లోపంగా భావించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి.

## డ్రగ్స్ రహస్యంగా విక్రయించే పార్కింగ్ ప్రాంతాలు

ఇతర ప్రదేశాలపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నిర్వాహకులు వారి కార్యక్రమ ప్రాంగణంలో క్రమబద్ధమైన పార్కింగ్‌ను చూసుకోవడానికి, అలాగే ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల ముందు ట్రాఫిక్‌ను నియంత్రించడానికి తగిన సంఖ్యలో సెక్యూరిటీ గార్డులను తప్పనిసరిగా నియమించాలి. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అధికారులు అనుమతించిన సమయం వరకూ మాత్రమే మద్యాన్ని అందించాలి. తాగిన స్థితిలో ఉన్న కస్టమర్‌లు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి డ్రైవర్లు, క్యాబ్‌లను అందించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడం పబ్‌లు, బార్‌ల నిర్వాహకుల బాధ్యత. బాణాసంచా కాల్చకూడదు. జిల్లా అగ్నిమాపక అధికారి, ప్రాంతీయ అగ్నిమాపక అధికారి సూచనలను తప్పనిసరిగా పాటించాలి. నిర్వాహకుల కార్యక్రమం పనితీరుకు కొనసాగింపుగా ఏదైనా నష్టం వాటిల్లినా, ఇబ్బందులు ఏర్పడినా, ఇతర వాటి కోసం పూర్తి బాధ్యత దరఖాస్తుదారుపై ఉంటుంది. విదేశీయులు ఎవరైనా ఈవెంట్ కి హాజరు అయిన యెడల పోలీసులకు సమాచారము ఇవ్వవలెను.

## వాహనచోదకులకు సూచనలు...

తాగి డ్రైవింగ్ చయడం నేర, అనుమతించదగిన ఆల్కహాల్ పరిమితి 30 ఎంజి, 100 ఎంఎల్ వరకు, అంతకంటే తక్కువ, అంటే 30 మైక్రోగ్రాములు, 100 ఏం.ఎల్ రక్తంలో బ్రీత్ ఎనలైజర్ ద్వారా రికార్డ్ చేయబడిన దాని కంటే ఎక్కువ రీడింగ్ ఏదైనా ఉల్లంఘన క్రింద రాబడుతుంది. తాగి వాహనం నడుపుతున్నట్లు గుర్తించినట్లయితే, పోలీసులు కేసు నమోదు చేస్తారు. చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ఎవరైనా మీతో పాటు ఉంటే, అతను శ్వాస పరీక్ష చేయించుకోవాలి. మద్యం సేవించలేదని తేలితే, వాహనం అతనికి ఇవ్వబడుతుంది, లేకపోతే తాత్కాలిక కస్టడీ కోసం వాహ నాన్ని పోలీసు స్టేషన్‌కు తరలిస్తారు. కస్టమర్లు (ప్రతివాది) వాహనం ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రే షన్ సర్టిఫికేట్‌తో పాటు తదుపరి పనిదినం రోజు పోలీస్ స్టేషన్‌కు వచ్చి వాహనాన్ని వెనక్కి తీసుకోవాలి. పోలీసులు సమన్లు పంపినప్పుడల్లా, మీరు కోర్టుకు హాజరు కావాలి, పోలీసులు మీపై ఛార్జ్ షీట్ దాఖలు చేస్తారు.

## శిక్షలు ఇలా విధించబడవచ్చు...

డ్రంకెన్ డ్రైవింగ్ జరిమానా రూ.10 వేలు లేదా 6 నెలల జైలు శిక్ష.డ్రైవింగ్ లైసెన్స్3 నెలలు, అంతకంటే ఎక్కువ కాలం లేదా శాశ్వతంగా నిలిపివేయబడుతుంది. మైనర్లు వాహనం నడపకూడదు, యజమానులు బాధ్యత వహించాలి. ద్విచక్ర వాహనాల సైలెన్సర్‌లను తొలగించకూడదు, శబ్ద కాలుష్యాన్ని నివారించాలి. కస్టమర్‌లు తమ వాహనాలను ఓవర్ స్పీడ్‌లో నడపడం, ప్రమాదకరమైన డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో రేసింగ్ చేయడం వంటివి కూడా ఎంవి చట్టంలోని సెక్షన్లు 183, 184 ప్రకారం శిక్షార్హులవుతాయని తెలియజేయడం జరుగుతుంది. మద్యం సేవించకుండా సహ-ప్రయాణికులను సురక్షితంగా ఇంటికి తీసుకెళ్లేలా ఒక రోజు కోసం ప్రత్యేకంగా నియమించబడిన డ్రైవర్ కోసం కస్టమర్ లకు వారి భద్రత దృష్ట్యా డ్రంకెన్ డ్రైవింగ్ జరిమానా, జైలు శిక్షకు గురికాకుండా వివరించవచ్చు. అలాగే ప్రముఖ ప్రదేశాలలో ఈ డ్రైవర్ల ఉన్న విషయాన్ని ప్రముఖముగా ప్రదర్శించబడాలి.

# నిర్విరామంగా కొనసాగుతున్న పాదయాత్ర ఎంపీ ఎంవివి పాదయాత్ర

విశాఖపట్నం, డిసెంబర్ 29,ప్రభాతవార్త

విశాఖ తూర్పు నియోజకవర్గంలో గౌరవనీయులు విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు ప్రతి అడుగుకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. 8వరోజు పాదయాత్ర విశాఖ అరిలోవ, టిఐసి పాయింట్ మొదలుకొని అంబేద్కర్ నగర్, ఎన్ సిసి కాలనీ, ప్రాంతాల్లో పాదయాత్రగా ఎంవివి గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ స్థానిక జీవీఎంసీ 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరి వెంకటకుమారి శ్రీనివాస్ తో కలిసి గురువారం 9వరోజు కలిసిమెలిసి పాదయాత్ర కొనసాగించారు. ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో 9రోజులు నుంచి చేస్తున్న పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పలుకుతున్నారని పాదయాత్ర ద్వారా ఎన్నో మౌలిక సమస్యలను సత్వర పరిష్కారం చేయడానికి వెసులుబాటు కలిగిందన్నారు స్థానికులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 7 గంటలకు మొదలుకొని సాయంత్రం వరకు నిర్వహించిన 8వ రోజు 11వ వార్డులో పాదయాత్రలో భాగంగా ప్రజలు సాదర స్వాగతం పలుకుతున్నారన్నారు. అర్హులైన ప్రతి సంక్షేమ పథకాలు అందించి, తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీలను 100% నెరవేర్చిన ఘనత ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రానున్న కాలంలో మరల ఏపీ సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని ఆయన తెలిపారు. తూర్పు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు వైస్సు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 8:56 AM Page 1



పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్న సిరిసహస్ర

విజయనగరం అర్బన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:



సమాజ సేవే కాక సామాజిక సేవల్లో విస్తృతంగా పాల్గొని పలువురు పెద్దల ఆశీర్వదాలను స్వీకరించిన చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్ర. గురువారం స్థానిక ఎస్.వి.ఎన్ లేక్‌ప్యాలెస్‌లో బోడా శ్రీనివాసరావు, హారిత దంపతుల కుమార్తె చిరంజీవి అలేఖ్యకు తాంబూళం ఇచ్చి, కానుకలు ఇచ్చి ఆశీర్వదించారు సిరిసహస్ర, అనంతరం వైఎస్సార్ నగర్‌లో దుంప గణేష్ చిరంజీవి బేబి ఫ్యామిలీకి తాంబూళం ఇచ్చి కానుకలు కూడా ఇచ్చారు. ఈ ప్రక్రియను నిరంతరం కొనసాగించేందుకు దేముడు సిరిసహస్రకు అన్ని విధాల సహకరించాలని అందుకు పెద్దల తోడ్పాటు అవసరమని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చినశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోటవాసు, శ్రీనివాస్, జగదీష్, ఆర్.అప్పలనాయుడు, దక్షిణామూర్తి, పవన్, బాస్కర్, శివరామకృష్ణ, అప్పారావు, తెడ్లపు ప్రసాద్, మజ్జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్‌కి వంద సంవత్సరాలు పూర్తి

విజయనగరం అర్బన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త



జాతీయ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అనే పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేసిన మాట వాస్తవమే. అందులో భాగంగా సేవాదళ్ ఏర్పాటు చేసి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గురువారం కాకినాడలో వంద సంవత్సరాల సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, కేంద్ర కమిటీ మెంబరు కూడా పాల్గొని ఘనంగా సేవాదళ్ కార్యక్రమాలు నిర్వహించారు. సేవాధళ్ చేసినటువంటి కార్యక్రమాలను ఈ సందర్భంగా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి డోల శ్రీనివాసరావు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలు సూచనల మేరకు నడుచుకుంటామన్నారు. ఆనాడు నెహ్రూ, గాంధీ వంటి ఈ సంస్థను ప్రారంభించారని వారు సూచించిన సూచనలను తుచా తప్పకుండా ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచనలను తుచా తప్పకుండా ప్రతీ ఒక్క కార్యకర్త పని చేసి కాంగ్రెస్ పార్టీని మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌లో గెద్దెనెక్కించాలని డోల శ్రీనివాసరావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కష్టపడి పని చేస్తే తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగలన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## 5,7 డివిజన్‌లలో అదితి గజపతిరాజు పర్యటన

విజయనగరం అర్బన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు బాబు ష్యూరిటీ- భవిష్యత్ కి గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా విజయనగరం నియోజకవర్గం ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు స్థానిక దాసన్నపేట వద్ద గల పివిజి రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐదో డివిజన్, ఏడో డివిజన్ వార్డులో ఆమె పర్యటించి నారా చంద్రబాబునాయుడు.ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే బాబుష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ అనే పథకాన్ని తీసుకొచ్చి ప్రజల జీవితాలను బాగు చేస్తారని, అందువల్ల ప్రజలంతా చంద్రబాబునాయుడును ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రాన్ని కాపాడాలంటే ఒక్క జనసేనపార్టీ, తెలుగుదేశంపార్టీ కూటమిని ఆశీర్వదించాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ప్రసాదుల లక్ష్మీప్రసాద్, మాడుగుల నియోజకవర్గం పరిశీలకుడు కర్రోతు నర్సింగరావు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పచ్చిగడ్డి తింటూ అంగన్వాడీలు నిరసన

శృంగవరపుకోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



అంగన్వాడీ తమ నిరవధిక సమ్మెలో భాగంగా రోజుకో విధంగా నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు శుక్రవారం మరో వినూత్న నిరసన చేపట్టారు. దీక్షా శిబిరంలో పచ్చగడ్డి తింటూ అంగన్వాడీలు నిరసన కార్యక్రమం చేపట్టారు నిరసన 18వరోజుకు చేరుకున్న అంగన్వాడీల్లో అదే జోష్ కనిపిస్తోంది. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎం.సుబాషిని, పి.జ్యోతి మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్ళ పాలనలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, కందిపప్పు, నిత్యావసర వస్తువులు ధరలన్నీ భారీగా పెరిగాయని అలాగే విద్య, వైద్యం ఖర్చులు తడిసి మోపెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెరగలేదని, దీనివల్ల తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. జీతాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా గ్రాడ్యుటీ ఇవ్వాలని, మిటీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. తమ నిరసన ప్రారంభించిన 18 రోజులవుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. మాజీతాలు పెంచపోతే భవిష్యత్‌లో మేము మా కుటుంబీకులు గడ్డితిని బతకాలని మరో గత్యంతరం లేదని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు డి.నాగమణి, వాణి, నారాయణమ్మ, సన్యాసమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో ఎస్.కోట పోలీస్టేషన్ ఆప్‌గ్రేడ్

శృంగవరపుకోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :




త్వరలో ఎస్.కోట సర్కిల్ పోలీస్‌స్టేషన్ ఆప్‌గ్రేడ్ కానున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు ఈ సర్కిల్ స్టేషన్ పరిధిలో ఎస్.కోట, జామి, లక్కవరపుకోట, వేపాడ మండలాల పోలీస్‌స్టేషన్‌లు ఉన్నాయి. ఇకపై ఎస్.కోట స్టేషన్‌కు ప్రత్యేకంగా ఒక సిఐని అలాగే సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన మిగిలిన మండలాలకు మరోక సిఐని నియమించనున్నట్లు తెలుస్తుంది. ఇక ఎస్.కోటస్టేషన్ హౌస్ అధికారిగా ఇంతవరకు ఎస్.ఐ వ్యవహరిస్తున్నారు. ఇకపై స్టేషన్ హౌస్ అధికారిగా సిఐ వ్యవహరించనున్నారు. అయితే సర్కిల్ కార్యాలయాలకు సంబందించి ఎందుకు మార్పులు చేస్తున్నారో విషయానికొస్తే జనాభా పెరుగుదల, ఎక్కువగా కేసులు నమోదు కావడం, మరికొన్ని కేసులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోవడం, గంజాయి కేసులు ఎక్కువగా నమోదు కావడం ఇలా వివిధ రకాలుగా సంబందిత సర్కిల్ పోలీస్ అధికారులు, సిబ్బందిపై అధికంగా ఉద్యోగ వత్తిడి పెరిగి పోవడంతో సర్కిల్ కార్యాలయాల్లో ప్రభుత్వం మార్పులు చేపట్టేనట్లు సమాచారం. ఇప్పటికే జిల్లాలో భోగాపురం పోలీస్టేషన్ అప్‌గ్రేడ్ అయ్యింది. అయితే జిల్లాలోనే ముందుగా ఎస్.కోట పోలీస్‌స్టేషన్ ఆప్ గ్రేడ్ జరగాల్సి ఉంది. కొన్ని అనివార్య కారాణాల రీత్యా ఆలస్యమైనట్లు తెలుస్తుంది. ఇక త్వరలో ఎస్.కోట పోలీస్టేషన్ పూర్తిస్థాయిలో అప్‌గ్రేడ్ కానుంది. ఇందుకు సంబంధించి నాలుగైదు రోజుల్లో ఉత్తర్వులు వెలువడునున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఎస్.కోట సర్కిల్ సిఐగా బాల సూర్యారావు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## బోడె గదబ గిరిజన గ్రామాల్లో మౌళిక సదుపాయాలపై కేంద్రబృందం ఆరా

పాచిపెంట, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం బోడెగదబ గిరిజనులకు అందించిన మౌళిక సదుపాయాలు తాగునీరు గృహ నిర్మాణాలు రహదారి సదుపాయాలపై కేంద్ర బృందం ట్రైపాయిడ్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ సంకె ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో పనుకువలస పంచాయతీలో గల పోస్తువలస పనుకువలస, కందిరివలస గ్రామాలను సందర్శించారు. ఈ సదర్భంగా ఈ బృందం కోస్తువలస, కందిరివలస, పనుకువలస గిరిజనులో ఇంటింటికి వెళ్ళి వారి అవసరాలను తెలుసుకున్నారు. వీడి వీకే కేంద్రాలు అమలుపై గిరిజనులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ప్రదానమంత్రి జింజేతే ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకంలో భాగంగా బోడే కులస్తుల సమస్యలపై సర్వే చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా గదబ కులస్తులకు కనీస సౌకర్యాలు అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఈ సమస్యలను తెలుసుకుని ఐటిడిఎ పిఓ నివేదికను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బృందం వెంట ఉపాధిహామీ పథకం సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్ పాలన ఓ ఫెయిల్యూర్ స్టోరీ...!

విజయనగరం, డిసెంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి



జగన్ ఇంకోసారి ముఖ్యమంత్రి అయితే రాష్ట్రమంతా దివాళా తీయక తప్పదని తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున వ్యాఖ్యానించారు. జగన్ పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయని విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో జగన్ గద్దెనెక్కారని, ఎన్నికల ముందు ఆయనిచ్చిన హామీల్లో కేవలం పదిహేను శాతం మాత్రమే అమలయ్యాయని ఆక్షేపించారు. జగన్‌ని ఫెయిల్యూర్ సీఎం అని ఈ సందర్భంగా నాగార్జున అభివర్ణించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా పక్కదారి పట్టించిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. వ్యాపారస్తులకు కావాల్సిన అనువైన వాతావరణాన్ని జగన్ రాష్ట్రంలో కల్పించలేకపోయారని విమర్శించారు. ఉద్యోగులు, యువత, నిరుద్యోగులు తదితర వర్గాలన్నింటినీ మోసం చేసిన జగన్ లాంటి సీఎం దేశంలోనే ఎక్కడా లేరని వ్యాఖ్యానించారు. వైసీపీలో రాజకీయ నిరుద్యోగాన్ని తగ్గించేందుకే కార్పొరేషన్లలో ఛైర్మన్లను నియమించారే గానీ సాధికారత సాధించగలిగారా అని నాగార్జున ఈ సందర్భంగా ప్రశ్నించారు.తోటపల్లి మిగులు పనులు పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకురాక పోగా ఉన్నవాటిని కూడా మూసేసే పరిస్థితి కల్పించారని మండిపడ్డారు.భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి మళ్ళీ మళ్ళీ శంకుస్థాపనలు చేస్తున్నారే గానీ అక్కడ సాధించిందీ శోధించిందీ ఏమీ లేదని ఆక్షేపించారు. ఆడుదాం ఆంధ్రా గురించి ప్రస్తావిస్తూ గత నాలుగున్నరేళ్ళుగా రాష్ట్రంతో ఆడుతూనే ఉన్నారనీ మళ్ళీ కొత్తగా ఈ ఆటెందుకని ప్రశ్నించారు. ఆడుదాం ఆంధ్రా అనేదే ఫెయిల్యూర్ కాన్సెప్ట్ అని చెబుతూ ఈ ఆటలో ఆడలేక వైసీపీ ప్రజా ప్రతినిధులు బొక్క బోర్లా పడుతున్నారని అపహాస్యం చేశారు. జగనేదో చెప్పాడని ఈ వయసులో ఆవేశపడి ఆయాసం తెచ్చుకోవద్దని ఈ సందర్భంగా నాగార్జున వైసీపీ ప్రజా ప్రతినిధులకు సూచించారు. పార్టీ నాయకులు కనకల మురళీమోహన్, ముద్దాడ చంద్రశేఖర్, బొద్దల నరసింగరావు, కోండ్రు శ్రీను తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## జయతి హైస్కూల్‌లో ట్యాబ్‌లు పంపిణీ

మెంటాడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



మండలంలోని జయతి గ్రామ జిల్లాపరిషత్ హైస్కూల్లో శుక్రవారం ఎనిమిదోతరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేశారు. వైస్ ఎంపిపి పొట్టంగి దుర్గ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విద్యార్థులకు చక్కని విద్యనందిం చేందుకు కృషి చేస్తున్నారన్నారు. రేపటి పౌరులైన విద్యార్థులు మంచి పౌరులుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెవర మహేశ్వరి, హెచ్‌ఎం పొట్టా రామారావు, ఎంఇఒలు మోహనరావు, వర్మ స్కూల్ చైర్మ్ నేతల త్రినాధ్, మండల జెఏసీ కన్వీనర్ కనిమెరక త్రినాద్, మండల పంచాయతీ సంఘం అధ్యక్షుడు రేగడి రాంబాబు, మండల యువజన అధ్యక్షుడు గేదెల సతీష్, స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన కమీషనర్ శ్రీరాములునాయుడు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

విజయనగరం నగర కార్పొరేషన్ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు నగరంలో గల పలు పాఠశాలల స్థితిగతులను తెలుసుకునేందుకు గురువారం పట్టణంలో పర్యటించారు. అందులో భాగంగా 14వ డివిజన్ స్వామివివేకానంద ప్రాథమిక పాఠశాలను ఆయేన సందర్శించారు. ముందుగా పాఠశాల ప్రాంగణమంతా కలియ తిరిగి అక్కడ జరుగుతున్న విద్యాబోధన ఏర్పాట్లను, సదుపాయాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆంగ్ల మద్యమంలో చిన్నారులు మాట్లాడుతుంటే చూసి మురిసిపోయారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు అందజేస్తున్న మద్యాహ్నాభోజన పథకాని న్న స్వయంగా స్వీకరించి భోజనాన్ని రుచిమూసి ఈ విషయంలో సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల సిబ్బంది మధ్యాహ్నాభోజన నిర్వాహకులను అభినందంచారు. ఇదేవిధానాన్ని కొనసాగించాలని కోరారు. ఈయన వెంట 14డివిజన్ కార్పొరేటర్ ఎస్.వి.వి.రాజేష్ కూడా పాల్గొన్నారు.

## జగన్ అరాచక పాలనను అంతం చేద్దాం బేబినాయన

రామభద్రపురం, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ఆరాచకంగా పాల కొనసాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందని అందరం ఐక్యంగా అరాచక పాలనను అంతం చేయాలని బొబ్బిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బేబినాయన పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, తారాపురం ఎంపిటిసి ప్రతినిధి బెవర చిన్నారావుల సమక్షంలో మండల పరిధిలోని మిర్తివలస గ్రామానికి చెందిన సుమారు యాభై కుటుంబాలు వైకాపా నుంచి తెలుగుదేశంపార్టీలో మజ్జి లక్ష్మునాయుడు, కోట శ్రీరాంల ఆధ్వర్యంలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ బేబినాయన కండువాలు వేసి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వాందరినీ కుటుంబ సభ్యుల్గాగే చూసుకుంటూ పార్టీ పరంగా వ్యక్తిగతంగా ఎటువంటి సమస్యలు వచ్చిన రామకృష్ణగాని, నేనుగాని తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపే సమయం ఆసన్నమైందన్నారు. స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు ఎంపిటిసి వసంతుల తిరుపతి, సోంపురం సర్పంచ్ చొక్కాపు అప్పలనాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొండకెంగువ మాజీ సర్పంచ్ సిరపురపు శ్రీనివాసరావు, తెలుగురైతుపాధ్యక్షుడు చొక్కాపు రామారావు, గ్రామ కమిటీ అధ్యఓఉడు కనిమెరక వెంకటి, సీనియర్ నాయకులు పూడి రామినాయుడు, కనిమెరక నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు తెలుగుదేశం మద్దతు

మక్కువ, డిసెంబర్ 29 ప్రభాతవార్త



అంగన్వాడీలు చేపడుతున్న సమ్మెకు తెలుగుదేశంపార్టీ తరపున మద్దతు తెలియజేశారు. మండల కేంద్రంలో శుక్రవారం టీడీపీ మాజీ అధ్యఓఉడు పెంట తిరుపతిరావు ఆధ్వర్యంలో 21 పంచాయతీలకు సంబంధించిన నాయకులతో కలిసి వారికి మద్దతు ఇచ్చి అంగన్వాడీ కార్యకర్తలతో దీక్షలో కూర్చునా న్నరు. అనంతరం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, రాష్ట్రంలో ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని పెంట తిరుపతిరావు మాట్లాడారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో శంబర ఎంపిటిసిలు తీళ్ళ పోలినాయుడు, కోట శంకరనాయుడు, చొక్కపు బుచ్చింనాయుడు, కోన సర్పంచ్ ప్రతినిధి కన్నంనాయుడు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి విలువలు గురించి మాట్లాడటం సిగ్గు చేటు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త



జగన్మోహన్‌రెడ్డి రాజకీయ విలువలు గురించి మాట్లాడటం సిగ్గు చేటని జనసేన నేత గురాన అయ్యలు ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యాదీవెన సభలో పవన్‌కల్యాణ్‌పై జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రతీ సభలో పవన్ కల్యాణ్ పెళ్లిళ్ల కోసం మాట్లాడటం దౌర్భాగ్యమన్నారు. తన కుటుంబంలోని చెల్లి, బాబాయ్, తాత, ముత్తాతల గురించి వారి పెళ్లిళ్ల గురించి జగన్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన కష్టార్జితంతో పార్టీని నడుపుతూ నిస్వార్థంగా రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డిలాగా ఎవరో పెట్టిన పార్టీని బలవంతంగా లాక్కోలేదన్నారు. జనసేనపార్టీ పొత్తులపై వ్యాఖ్యలు జగన్‌కి అవసరమా అని ప్రశ్నించారు. ప్రజాశేయస్సే ధ్యేయంగా పవన్‌కల్యాణ్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. జనసేన, టీడీపీ పొత్తును ప్రజలు ఆహ్వానిస్తున్నారన్నారు. రానున్న రాజకీయ సునామీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. ఓటమితో భయంతో సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సభాపతిగా చేసిన తమ నేత నాదెండ్ల మనోహర్ వద్ద విలువలతో కూడిన రాజకీయాల గురించి వైకాపా నాయకులు ట్యూషన్ నేర్చుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులతో ఎలాంటి గౌరవం ఇవ్వాలో ఆయన వద్ద నుంచి నేర్చుకోవాలని హితవు పలికారు. జగనో మ్మహన్‌రెడ్డి అరాచకాలు, దుర్మార్గాలకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన, టీడీపీ గెలుపు ఖాయమన్నారు.

## ప్రార్థనా మందిర నిర్మాణానికి లక్ష విరాళం అందించిన వాకాడ

గరివిడి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



గరివిడి మండల జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు నెల్లిమర్ల రామకృష్ణ ప్రార్థనా మందిర నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. జిల్లా కలెక్టర ఎస్.నాగలక్ష్మి చేతులు మీదుగా అపైకాన్ని ప్రార్థనా మందిర నిర్వాహకులకు అందించి తన సేవాగుణాన్ని ప్రదర్శించారు. జడ్పీటీసీ సభ్యునకు ప్రభుత్వం ద్వారా లభించే 72 వేలు మరో 28 వేలు కలిపి లక్ష రూపాయల చెక్కుని శుక్రవారం కలెక్టర్ చేతులు మీదుగా నిరా ్వహకులకు విరాళాన్ని వాకాడ అందించారు. వాకాడ దాతృత్వాన్ని కలెక్టర్‌తో పాటు గరివిడి మండల అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిదులు, సహాయ్‌స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పుశ్రీను, జడ్పీ సీఈఓ రాజకుమార్, ప్రార్థన మందిర నిర్వాహకులు జగన్నాథరాజు తదితరులు ప్రశంసించారు.

## పారిశుద్ధ్య కార్మికులు వంటవార్పు చేసి నిరసన

సాలూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చేస్తున్న సమ్మెలో భాగంగా నాలుగోరోజు సాలూరు పట్టణ పారిశుద్ధ్య కార్మికులు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఎదుట గిరిజన నిరసన అనంతరం ఏపీ మున్సిపల్ వర్కర్ట్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.వై.నాయుడు మాట్లాడుతూ కార్మికులు సమ్మె చేపట్టడం వల్ల పట్టణాలు, కార్పొరేషన్‌లో చెత్తలు పెరిగిపోతున్న రాష్ట్ర ప్రభుత్వానికి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు గుర్తుకు రావడం లేదని ఇంతకన్నా అన్యాయం మరోకటి లేదన్నారు. మాట తప్పను మడమ తిప్పను అని గొప్పలు చెప్పి సీఎం కార్మికుల మన్నన ఏవిధంగా పొందగలరని చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన మాటలు అమలు చేసి అప్పుడు కార్మికుల ముందుకు రావాలని సివాల్ విసిరారు. యూనియన్ అధ్యక్షులు శంకర్ కార్యదర్శి రాముడు, మహిళా కార్యదర్శి ఇందు, కమిటీ మీడియా ఇన్‌చార్జి శ్రీను, రవి, నాయకులు స్వప్న, పోలరాజు ఈశ్వరరావు, సీత పాల్గొన్నారు.

## రూ ఆరు కోట్లతో గిరి సీమలకు బిటి రోడ్లు

కురుపాం, డిసెంబర్ 29 ప్రభాతవార్త :

మండలంలోని మారుమూల గిరిసీమలలో ఆరు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన బిటి రోడ్లను మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి శుక్రవారం ప్రారంభించారు. రహదారి సౌకర్యం లేని ప్రతి గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మించేందుకు వైఎస్సార్ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. దశాబ్దాల కాలంగా రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న కురుపాం మండలం నాగరగూడ, కోటకొండ గ్రామాలకు నూతన బిటి రోడ్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. దానిలో భాగంగా శుక్రవారం జి.శివడ నుంచి కోటకొండ వరకు ఈఐ నిధులు రూ. నాలుగుకోట్లతో బిటి రహదారిని మరపల్లి నుంచి నాగరగూడ వరకు ఉపాధిహామీ నిధులు కోటి 50 లక్షలు రూపాయలతో నిర్మించిన బిటి రహదారులను ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాని ప్రారంభించారు. దాంతో ఆయా గ్రామాల గిరిజన ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు మేళా తాళాలతో వార్షద్వానాలతో గ్రామాలకు తీసుకుని వెళ్ళి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, వాణిజ్య విభాగం అధ్యక్షుడు అంధవరపు కోటేశ్వరరావు, పార్టీ అధికారి ప్రతినిధి నాగేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ గౌరీ శంకరరావు, పలువురు ఎంపిటిసిలు విద్యారాణి సర్పంచ్‌లు ఇంజనీరింగ్ అధికారులు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీతం పెంచవు గడ్డితినాలా .... ముఖ్యమంత్రి

బొబ్బిలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :



అంగన్‌వాడీ వర్కర్లు గతకొంతకాలంగా సమ్మె చేస్తున్నారు. బొబ్బిలి ప్రొజెక్టుపరిదిలో అర్బన్ రూరల్ కార్యకర్తలు సమ్మెలో బాగంగా గడ్డితిని మేము బ్రతకాలా అని గడ్డితింటూ సమ్మెల్యే చేయడం జరిగింది . ఇలా రోజులు గడుస్తున్నప్రభుత్వం స్పందించకపోవడంపై వారు జీతాలు పెంచకపోతే పెరుగుతున్న రేట్లు వళ్ళు మాకుటుంభానలు ఎలా పోషించాలని అన్నారు. అన్నినిత్యవసర వస్తువుకుల రేట్లు పెంచారు. మాకు జీతాలు పెంచలేదు మేము ఎలా బ్రతకాలి అని సభాముఖంగా ముఖ్యమంత్రికి విన్నవించు కొన్నారు. విద్యుత్‌చార్జీలు పెంచారు. రవాణా చార్జీలు పెంచారు. అన్నిటికి పెంచారు ,కాని అంగన్‌వాడీ వర్కర్లుకు తీలతాలు పెంచక పోతే ఎలా అని వారు వాపోయారు. అన్ని సమావేశాలకు వెళ్ళాలి, ప్రతీ ప్రభుత్వ కార్యక్రమాలలో మేము పనిచేయాలని అన్ని పనులు మాచేత చేయించు కొంటారని కానివారు గడ్డితంటూ దర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపమా గౌరి ,కామేశ్వరి సిఐటియా నాయకులు పి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ సంకల్పయాత్ర

లక్కవరపుకోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలలో మండల అధికారులు బిజెపి నాయకులు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర జరిగింది. శుక్రవారం ఎల్‌కోట మండలంలోని కిత్తన్నపేట, సంతపేట గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ నాయకులు నియోజకవర్గ కన్వీనర్ వై.ప్రసాద్ రాష్ట్ర మాజీ ఓబిసి మోర్చ కార్యదర్శి దొడ్డి సూర్యరావు మండల అధ్యక్షుడు బి.సత్యనారాయణ సోషల్ మీడియా కిరణ్ సీనియర్ నాయకులు జి.సత్యనారాయణ, అలాగే ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు సచివాలయ సిబ్బంది మెడికల్ ఆఫీసర్ వైద్య సిబ్బంది హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ సిబ్బంఇ ఈ ప్రచార యాత్ర కోఆర్డినేటర్ లోకీనాద్‌అలాగే ఆయా గ్రామాల ప్రజలు బారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుశ్మాన్ భారత్ ఐదు లక్షల ఆరోగ్య బీమా పథకం కార్డులను లబ్దిదారులకు అదించడం జరిగింది. అలాగే మోడీ బొమ్మతో ఉన్న 2024 నూతన క్యాలెండర్లను కార్యక్రమానికి హాజరైన ప్రజలందనికీ ఇవ్వడం జరిగింది. లాగే వారందరితో వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## నీటిలో తెప్పలపై దీపాలు వెలిగించి నిరసన తెలిపిన అంగన్వాడీలు

గరుగుబిల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 18వరోజుకు చేరుకున్న నేపథ్యంలో శుక్రవారం సమ్మె శిబిరం వద్ద నీటిలో తెప్పలు వదిలి దీపాలు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి.వి.రమణ మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయడంపట్ల రాష్ట్ర ష్ట ప్రభుత్వం తీవ్రమైన నింలక్ష్యానికి ప్రదర్శిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సమ్మె ప్రారంభమై 18 రోజులు కావస్తున్నా కనీసం అంగన్వాడీల సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి అంగన్వాడీలకు జీతాలు పెంచేందుకు, గ్రాడ్యుటీ చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ ఏశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల అంగ్వాడీ యూనియన్ నాయకులు గౌరమ్మ, సావిత్రి, పద్మావతి, కాత్యాయిని, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో రెల్లి కులస్థులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు

నర్సీపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో రెల్లి కులస్థులకు ప్రాధాన్యత ఇవ్వాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రెల్లిలను ఎస్సీ రిజర్వ్ స్థానాల్లో వచ్చే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు స్థానం కల్పించాలన్నారు. అలా స్థానం కల్పించకపోతే అన్ని జిల్లాల నుండి స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలబడతామన్నారు. రాష్ట్రంలో రెల్లి జనాభా అధికంగా ఉన్నప్పటికీ ప్రభుత్వాలు తప్పుడు లెక్కలు చూపుతూ రెల్లిలపై వివక్ష చూపుతున్నారన్నారు. రెల్లి కులస్తులకు సామాజిక సమన్యాయం జరగడం లేదన్నారు. మేము ఎప్పటి నుండో ప్రభుత్వాలకు మారెల్లి కులస్తుల గోడును వినిపించుకున్నప్పటికీ పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్నాయన్నారు. కావున అన్ని రంగాలలో వెనుకబడిన గుర్తించి వచ్చే ఎన్నికల్లో న్యాయం చేయాలని, రెల్లి వెనుకబాటుతనాన్ని గుర్తించి రెల్లి కులస్తులకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవులు కేటాయించాలి. రాజ్యాధికారంలో చోటు కల్పించాలని కోరారు.

## అంగన్వాడీ అసోసియేషన్(ఏఐటియుసి) నూతన కార్యవర్గం ఎన్నిక

నర్సీపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) అనుబంధ సంఘం అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. శుక్రవారం ఉదయం స్థానిక కృష్ణాపేలస్లో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె.లలిత, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ తదితరులు సమక్షంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షులు రొంగలి సత్య, ప్రధాన కార్యదర్శి నవర మణి, సహాయ కార్యదర్శి కె.కృష్ణవేణి, ఉపాధ్యక్షురాలు గడమాల ఆశాజ్యోతి, సహాయ కార్యదర్శి పుల్లగోరు వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు శోభారాణి, గౌరవ అధ్యక్షులు రాజాన దొరబాబులను సర్వ సభ్య సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె.లలిత ఆమోదించినట్లు తెలిపారు.

## మోకాళ్లపై మున్సిపల్ కార్మికుల నిరసన

నర్సీపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



నర్సీపట్నంలో మున్సిపల్ కార్మికుల సమ్మె శుక్రవారంతో నాల్గో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తామని చెప్పి నాలుగున్నల్లు కావస్తున్నా ఆ హామీని అమలు చేయలేదన్నారు. మున్సిపల్ విభాగంతో పారిశుధ్య కార్మికులు, ఇంజనీరింగ్ కార్మికులు, క్లాప్ డ్రైవర్లు వాటర్ వర్క్స్ విభాగాల్లో ఏళ్ల తరబడి మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదన్నారు. కోవిడ్ కాలంలో పారిశుధ్య పనులు నిర్వహించిన కార్మికులకు నేటికీ విధుల్లో తీసుకోలేదన్నారు. తక్షణమే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి వీరి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు బొర్రా శ్రీనివాసరావు, కుపరాల రాజు, నేతల దేముడు, రమణ, కుమార్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలియజేసిన బిఎస్పీ నాయకులు

నర్సీపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



నర్సీపట్నంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు బిఎస్పీ నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ నియోజవర్గ అభ్యర్థి బొట్టా నాగరాజు మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులంటే ప్రభుత్వానికి చిన్నచూపు తగదన్నారు. సీఎం జగన్ ఎన్నికల సమయంలో హామీలు అమలు చేయకుండా వీరికి అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రతి నెల జీతం ఇవ్వకపోతే వీరి కుటుంబాలు ఎలా బతుకుతాయని ప్రశ్నించారు. ఈ సమాజం ఆరోగ్యంగా ఉండటం కోసం తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు తక్షణమే ప్రభుత్వం దయ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నాయకులు కొల్లు గంగాధర, ఆనంద్, అప్పలనాయుడు, నవీన్, నాయుడు, జగదీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

రంపచోడవరం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



రంపచోడవరం నియోజకవర్గంలో ఓటర్ గుర్తింపు కార్డు ఉన్న అందరికీ ఇవిఎంపై అవగాహన కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ కార్డు ఉన్న ప్రతి వారిని ఈవీఎంలపై అవగాహన కొరకు ఏర్పాటుచేసిన డెమో ఈవీఎంలను సబ్ కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ వచ్చే సర్వత్రిక ఎన్నికలలో ఈవీఎంలపై అవగాహన కల్పించే విధంగా మండల కేంద్రాలలో అదేవిధంగా ముఖ్యమైన ప్రాంతాలలో ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈవీఎంలపై పూర్తిగా అవగాహన కలిగి ఉంటే వచ్చే ఎన్నికల్లో నిర్భయంగా ఓటర్లు ఓటు వేయవచ్చునని ఆయన తెలిపారు. ఈవీఎంలపై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రతి మండలంలోని సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పివివి.జయకుమార్, డిప్యూటీ తహశీల్దారులు ఎన్‌వి సత్యనారాయణ, బి.రాజు, సీనియర్ అసిస్టెంట్లు టి.లక్ష్మణ్, డి.ఇందిరాబాయ్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద గిరిజనులకు గృహాలు మంజూరు...

రంపచోడవరం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఏజెన్సీ లోని నిరుపేద కొండ రెడ్డి కులస్తులను గుర్తించి గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని రంపచోడవరం, ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. శుక్రవారం సాయంకాలం రంపచోడవరం ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీ 7 మండలములలోని నిరుపేద కొండరెడ్డి కులస్తులను(పి.వి.టి.జి) సర్వే ద్వార గుర్తించి ప్రధాన మంత్రి జంజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం ద్వారా అర్హులైన నిరుపేద కొండరెడ్డి లబ్దిదారులను సర్వే ద్వారా గుర్తించి ఒక్కొ కింటి రూ.239000 వ్యయంతో గృహాలు ఏర్పాటు చేసుకునే విధంగా అదేవిధంగా మరుగుదొడ్డికి ఏర్పాటు చేసుకొనుటకు గాను రూ.12000 లబ్ధిదారుడు గృహం ఏర్పాటు చేసుకునేందుకు ఉపాధి హామి పథకం ద్వార 90 రోజులకు రూ.27వేలు మొత్తం రూ.239000ల వ్యయంతో ఈ పథకం ద్వా రా నిరుపేద కొండరెడ్డి కులస్థులైన వారికి పక్కా గృహాలు నిర్మించుకునే విధంగా గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పథకానికి ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా సర్వే చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కొండరెడ్డి కులస్తుల గ్రామాలకు ఇండ్లు, రోడ్లు, కరెంటు, అంగన్వాడి భవనములు తదితర కొండరెడ్డి కులస్తులకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన గృహాలు లేని కొండరెడ్డి కులస్తులను సర్వే చేయుటకు హౌసింగ్ సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది సర్వే చేసి 2024 జనవరి 5 నాటికి సర్వే పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించడం జరిగిందని అదే విధంగా వచ్చే సంవసరం జనవరి 15 తేదిన గౌరవ భారత ప్రధాన మంత్రివర్యులు ఈ పథకానికి ప్రారంబోత్సవం చేస్తారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎవరైనా సర్వే చేయుట సమయంలో పేరు నమోదు చేసుకొని యెడల సంబంధిత గ్రామ సచివాలయాలకు వెళ్లి కొండ రెడ్డి కులస్తులు ఇండ్ల కోసం పేర్లు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ పథకానికి ప్రభుత్వ ఉద్యోగులు అర్హులు కారని ఆయన తెలిపారు. ఈ పథకానికి ఆధార్ కార్డ్, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, బ్యాంకు ఏకౌంటు తప్పనిసరిగా ఉండాలని ఆయన తెలిపారు.

## కనకమాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

యలమంచిలి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ధర్మవరం గ్రామంలో కనకమాలక్ష్మి అమ్మవారి ఆలయానికి మార్గశిర మాసం మూడో శుక్రవారం సందర్భంగా తెల్లవారుజాము నుండే భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహిళల ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే మహిళలు క్యూలైన్‌లో నిలబడి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో సుమారు 1000 మంది పైన మహిళలు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అమ్మవారి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## 30న చోడవరం నియోజకవర్గ వీర మహిళా సదస్సు

చోడవరం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



చోడవరం నియోజవర్గ జనసేన పార్టీ వీర మహిళ సదస్సును 30న చోడవరం పట్టణంలో నిర్వహిస్తున్నామని ఇన్చార్జ్ పివిఎస్ఎన్ రాజు తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం చోడవరంలో ఉన్న మహిళల సమస్యలను విశ్లేషించి వచ్చే ప్రభుత్వంలో వాటికి పరిష్కారం చూపే విధంగా ప్రణాళికలు సిద్ధం చెయ్యడం, అలాగే స్థానికంగానే మహిళలకు ఎటువంటి ఉపాధి అవకాశాలు కల్పించాలి అనే విషయం మీద, వచ్చే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించుకోవడానికి వీర మహిళలును పూర్తిస్థాయిలో సమాయత్తం చేయడానికి గాను ఈ సదస్సును నిర్వహిస్తున్నామని రాజు తెలిపారు. ఈ సదస్సుకు జనసేన పార్టీ వీర మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కారమే తన జీవిత లక్ష్యం

### కమలపత్ర అవార్డు గ్రహీత డా.జ్యోతి

మాడుగుల, డిసెంబర్ 29,ప్రభాతవార్త



ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యల పరిష్కారమే తన జీవిత లక్ష్యం అని ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగిస్తానని టాయ్ కమలపత్ర అవార్డు గ్రహీత ప్రొఫెసర్ డా.పుట్టాజ్యోతి అన్నారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం తురువోలు గ్రామానికి చెందిన పుట్ట మల్లికార్జునరావు కుమార్తె జ్యోతి ఈనెల 27న బెంగుళూరులో జరిగిన జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ)వారు నిర్వహించిన 68వ జాతీయ సదస్సులో టాయ్ కమల పత్ర అవార్డు పొందారు. ప్రతి సంవత్సరం దేశంలో విశిష్టమైన సేవలను అందించిన 10విభాగాల వారికి అవార్డులు అందిస్తున్న ఈ సంస్థ ఈ ఏడాది బెంగళూరు హిల్టన్‌లో జరిగిన సమావేశంలో మెడికల్ విభాగంలో ఈమె జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె తండ్రి మల్లికార్జునరావు ఈ విషయాన్ని విలేకరులకు తెలిపారు.ఆంధ్రా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పోస్ట్ డాక్టరేట్ పొంది ప్రస్తుతం రఘు ఫార్మసీ కళాశాలలో ఫార్మకోలజి ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అమె ఇప్పటి వరకూ 100కు పైగా పరిశోధన పత్రాలను ప్రచురించారు.

### 7 పేటెంట్ హక్కులు పొందారు.....

ఎన్నో జాతీయ అవార్డులు కూడ పొందిన ఆమె పరిశోధన అంతా డయాబెటిస్ కేన్సర్ కిడ్నీ వ్యాధులు మీద అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్దాణం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పరిష్కారం ఇవ్వటమే తన జీవిత ఆశయంగా పేర్కొన్నారు. ఆ దిశగా కృషి జరుగుతుందని చెప్పారామే. తన పరిశోధనలు వెనుక తన భర్త గణేష్ ప్రోత్సాహం ఎంత ఉందని ఆమె చెప్పారు.

## 18వ రోజు చేరిన అంగన్వాడీల సమ్మె

మాడుగుల, డిసెంబర్ 29, ప్రభాతవార్త




తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 18 రోజులకు చేరుకుంది. తమ న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా మాడుగుల బస్ కాంప్లెక్స్ వద్ద ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు ఆర్ రామలక్ష్మి. డి పార్వతి. వి.ధనలక్ష్మి మాట్లాడుతూ దేశంలో మాతృ మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి, పోషకాహారాన్ని అందించటానికి పిల్లల సమగ్ర అభివృద్ధి పథకం (ఐసిడిఎస్) మంచి కృషిచేస్తుందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఐసిడి ఎస్‌కు తగిన నిధులు కేటాయించకపోవడంతో మన దేశంలో ఇంకా పోషకాహార లోపం కొనసాగుతుం దని, ఆకలితో అలమటించే వారి సంఖ్య పెరిగి మన దేశ స్థానం ప్రపంచంలో దిగజారిందన్నారు. రకరకాల పథకాల పేర్లతో మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులను సరఫరా చెయ్యడం లేదన్నారు. గర్భిణీలు, బాలింతల ముఖాలను ఫోన్లో గుర్తించిన తరువాతనే పోషకాహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం షరతు విధించిందని వీటితో పాటు అనేక యాప్‌లు పెట్టి తీవ్ర పని వత్తిడికి, ప్రీ స్కూల్ నిర్వహణకు కూడా ఆటంకంగా ఈ యాప్‌లుంటున్నాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలో వచ్చిన వెంటనే తెలంగాణ కంటే వెయ్యి రూపా యలు అధనంగా వేతనాలు పెంచుతామని చెప్పి నేటికి 5ఏళ్ళు కావస్తున్న అంగన్వాడీలకు వేతనాలు పెంచకుండా మోసం చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ, పదవీ విరమణ పథకాలను అమలు చెయ్యమన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇరట నరసింహమూర్తి పాల్గొని మద్దతు తెలిపారు.

## ఏపి భూమి హక్కుల చట్టం 2023 సెక్షన్ 27 ఆఫ్ 2023ను తక్షణమే రద్దు చేయాలి

చోడవరం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



ఏపి భూమి హక్కుల చట్టం 2023 సెక్షన్ 27 ఆఫ్ 2023ను తక్షణమే రద్దు చేయాలి అనే రైతు వ్యతిరేక చట్టంపై చోడవరం బార్ అసోసియేషన్ (లాయర్స్ సంఘం) ఆధ్వర్యంలో గత 15 రోజుల నుండి దీక్షలు చేస్తున్న లాయర్స్ సంఘంనకు సంఘీభావం ముఖ్యఅతిధి ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు తెలిపారు. విశిష్ట అతిథిగా సామాజిక వేత్త ఆర్క్ ప్రసాద్, బైరా ఫౌండేషన్ బ్రహ్మనాయుడు హాజరై ప్రసంగించారు. అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయంకి వెళ్లి కొత్త చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసి వినతిపత్రం అందజేశారు. ముందుగా కొత్తూరు జంక్షన్‌లో మానవ హారం చేసి రైతుల్ని చైతన్యవంతం చేశారు. బార్ ప్రెసిడెంట్ అడ్వకేట్ డేవిడ్, చీపురుపల్లి సూర్యనారాయణ రిటైర్డ్ ఆర్జేడి తిరుపతిరావు, సీనియర్స్, జూనియర్ అడ్వకేట్‌లు పాల్గొన్నారు. రైతుల భూ హక్కులు కాపాడడం, కొత్త చట్టం రద్దు చేయాలి అనే నినాదానాలతో ఉద్యమం మరింత విస్తరించి రైతుల్లో చైతన్యాన్ని కల్గించి.కొత్త చట్టాన్ని రద్దు చేసే వరకు పోరాడి రైతుని భూమిని కాపాడాలని కోరారు.

## పివీటీజిల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికే జన్మన్ పథకం : ఎంపీడీవో వెంకటేష్

అరకులోయ, డిసెంబర్ 29, ప్రభాతవార్త



పీవీటీజీ (ప్రాచీన వనవాసి తెగలు) కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం జన్మన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని స్థానిక ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు. శుక్రవారం విలేక రులతో ఎంపీడీవో మాట్లాడుతూ జన్మస్ పథకం కింద, కుచ్చా ఇళ్లతో నివసిస్తున్న పీవీటీజీ కుటుంబాలకు కొత్త ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించబడుతుందన్నారు. జన్మన్ కార్యక్రమం కింద ఒక కుటుంబానికి ఇంటి నిర్మాణం నిమిత్తం 2 లక్షల 39 వేల రూపాయలు మంజూరు చేయబడతాయని చెప్పారు. ఈ పథకం కింద, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతి పీవీటీజీ నివాసాన్ని సందర్శించి, లబ్ధిదారులను గుర్తించడానికి ఒక సర్వే నిర్వహిస్తారన్నారు. కాగా సర్వే సమయంలో పీవీటీజీ కుటుంబాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, అధికారులు నిర్వహించే సర్వేకు సహకరించాలని కోరారు. జన్మస్ కార్యక్రమం గురించి మరింత సమాచారం కోసం లబ్ధిదారులు గ్రామ పంచాయతీ లేదా ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. జన్మన్ కార్యక్రమం పీవీటీజీ కుటుంబాల జీవితాలను మార్చేలా ఉందని, పథకం ద్వారా, పివిటిజిలు సురక్షితమైన, సౌకర్యవంతమైన ఇళ్లలో నివసించడానికి అవకాశం ఉంటుం దని అన్నారు. పీవీటీజీ కుటుంబాలు జన్మస్‌పథకం ప్రయోజనాలను పొందాలని ఎంపీడీవో ఆకాంక్షించారు.

## 30, 31న రాత్రి సమయాల్లో గిరిజన మ్యూజియం సందర్శనకు అనుమతి

అరకులోయ, డిసెంబర్ 29, ప్రభాతవార్త

నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో అరకులోయ ప్రముఖ సందర్శిత ప్రాంతమైన గిరిజన మ్యూజియంను రాత్రి వేళలో కూడా సందర్శించేందుకు అధికారులు అనుమతిని ఇచ్చారు. అలాగే ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆధ్వర్యంలో గిరిజన మ్యూజియంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగా దింసా, సాంస్కృతిక నాట్యాలు, బాణాసంచా వేడుకలు, ఇతర ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

## బస్సుయాత్రను జయప్రదం చేసిన వారందరికీ కృతజ్ఞతలు : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

అరకులోయ, డిసెంబర్ 29, ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే హుకుంపేటలో శుక్రవారం జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రకు వేలాదిగా తరలివచ్చి కార్యక్రమమును విజయవంతం చేసిన అశేష జన వాహినికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సుయాత్రకు వేలాదిగా తరలివచ్చిన వైసిపి పార్టీ శ్రేణులకు, ప్రజా ప్రతినిధులకు, వైఎస్సార్ అభిమానులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియజేస్తున్నానన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అఖండ మెజారిటీ దిశగా అడుగులు వేయుటకు బస్సుయాత్ర ద్వారా ప్రజలు తమ మద్దతులను తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిగా, అరకులో వైసీపీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడిల సమ్మెకు ప్రజా సంఘాల మద్దతుగా ర్యాలీ

అరకులోయ, డిసెంబర్ 29, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు తెలియజేస్తూ శుక్రవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అరకులోయ ప్రదర్శన నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి ఎండిఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్లు కూడలిలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర మాట్లాడుతూ అంగన్వాడీలు ధైర్యంగా పోరాడాలని, అంగన్వాడీలు ఒంటరి కాదని, ప్రజా సంఘాలు అండగా ఉంటాయని భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కష్టజీవులు పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, లేకుంటే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు పార్టీ ప్రచారానికి ప్రభుత్వ డబ్బు ఖర్చు పెడుతుందని, కార్మికులకు జీతాలు పెంచమంటే డబ్బులు లేవని చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ సమ్మె చేస్తున్న అంగన్వాడీ పట్ల రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతుందని, అదే విధంగా అబద్ధపు ప్రచారాలు చేస్తుందని అన్నారు. జీతాలు పెంచే వరకు ఉద్యమం కొనసాగుతుందని అందుకు అంగన్వాడీలు ఐక్యంగా ఉండాలని అన్నారు. పోరాడితే విజయమే తప్ప అపజయం ఉండదని అందుకు కార్మికులు చేసిన గత పోరాటాలే చరిత్ర రుజువు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు జీతాలు పెంచే విధంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దుర్యా నాగమ్మ, హాస్టల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాడి కొండలరావు, ఐటిడి వర్కర్స్ యూనియన్, అధ్యక్షులు దాడి రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏసుబాబు, కాఫీ రైతు సంఘం జిల్లా కన్వీనర్ సుంకరమెట్ట సర్పంచ్ గేమిలి చినబాబు, జిసిసి సోప్ యూనిట్ అధ్యక్షులు సింహాద్రి, ఆశ వర్కర్స్ యూనియన్ కన్నమ్మ, ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు బుజ్జిబాబు,పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం

### బర్మస్ గుడ నుండి మూడు కిలోమీటర్లు మేర ర్యాలీ

### ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

అరకులోయ, డిసెంబర్ 29 ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గం హుకుంపేటలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం అయ్యింది. దీనిలో భాగంగా బర్మస్ గుడ నుండి హుకుంపేట వరకు నిర్వహించిన ర్యాలీలో వేలాదిగా వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేసి జై జగన్ జై జై పాల్గుణ అంటూ నినదించారు. భారీ ర్యాలీ, హుకుంపేటలో జరిగిన బహిరంగ సభతో ఆ ప్రాంతం జనాలతో నిండిపోయింది. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అందరివాడని, నియోజక వర్గంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరిగాయని, ఎమ్మెల్యే అందరివాడని ఈ సందర్భంగా ప్రజల కొనియాడారు. వచ్చే ఎన్నికలలో తమ మద్దతు వైసీపీకి, చెట్టి పాల్గుణ కు తెలియజేస్తామని పలువురు బహిరంగ చెప్పారు.

## అంగన్వాడీల సమ్మెకు జనసేన మద్దతు

ఎస్.రాయవరం, డిశంబరు 23, ప్రభాతవార్త



గత పద్దెమినిది రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు జనసేన మద్ధత్తు తెలిపింది. శుక్రవారం ఉదయం మండల కేంద్రమైన ఎస్.రాయవరం దీక్షా శిబిరం వద్దకు వచ్చిన జన సైనికులు అంగన్వాడీ కార్యకర్తలతో కలసి టెంటులో కూర్చున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న అంగన్వాడీల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని వారు ఖండించారు. అంగన్వాడీలకు న్యాయం జరిగే వరకు వారికి బాసటగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పప్పల శివ, ప్రసాదుల గణేష్ లోవరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిందూ ఉమెన్ ఇంటర్ప్రెనర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళ, యువ పారిశ్రామిక వేత్తలు అవగాహన సదస్సు

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



నూతనంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలనుకునే ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు రుణాల మంజూరు తదితర అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బిందూ ఉమెన్ ఇంటర్ప్రెనర్ సొసైటీ వ్యవస్థాపకురాలు హిమ బిందు తెలిపారు. శుక్రవారం విఎంఆర్ ఎ చిల్డ్రన్ ఏరియాలో జరిగిన మహిళా పారిశ్రామిక వేత్తల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్ పోర్టు విభాగం జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఖాదీబోర్డు సీఈవో నాయక్, ఖాదీ విలేజ్ డైరెక్టర్ గ్రిప్ యూనియన్ బ్యాంక్ ఆఫీస్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ భాస్కరరావులతో పాటు పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ స్వయం ఉపాధితో జీవివించాలనుకునే వారికి రుణాలు అందజేత, ఎగుమతి దిగుమతిపై మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చు అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. పలువురు ప్రత్యేకంగా స్టాల్సును ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఇప్పటి వరకు 900మంది దరఖాస్తులు చేసుకుని పాల్గొనట్లు తెలిపారు. పలువురు రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబందించిన అధికారులు, పలువురు పారిశ్రామిక వేత్తలతో పాటు జీఎండిఐసి విశాఖ గణపతి, వాసివా ప్రెసిడెంట్ పాండురంగ ప్రసాద్, ఫియో ఇయో పోస్టల్ డిపార్మెంట్ వైజాగ్ మన్యం జిల్లా విజయనగరం జిల్లా శ్రీకాకుళం జిల్లా పలు జిల్లాల నుంచి ఇండస్ట్రియల్ అధికారులు పలువురు ఉమేన్ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాల జాబ్ మేళాలో 435మంది ఉద్యోగాలకు ఎంపిక

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళాను రెండు రోజులు పాటు ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ సంస్థ సహకారంతో సంయుక్తంగా నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాలో సుమారు 2000మంది యువతీ యువకులు హాజరుకాగా అందులో 435మందికి ఉద్యోగ ఆవకాశము లు లభించాయి. ఇంకా 205మందిని షార్ట్ లిస్టులో పెట్టడం జరిగింది. మొత్తం 35కంపెనీలు ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు లిఖిత మౌఖిక పరీక్షలు బృందచర్చలు గ్రూపు డిస్కషన్ ద్వారా పారదర్శకంగా 435మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు అవంతి విద్యాసంస్థల చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఉపాది ఉద్యోగ అవకాశాలములువలన జీవితంలో స్థిరపడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి విశేష స్పందన కలగడమును చూసి ఇటువంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టి నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశములు కల్పించాలని అభిప్రాయపడ్డారు. అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆర్ శ్రీహరి సైంటిస్ట్ జి ఎన్ఎస్‌టీఎల్ విశాఖ మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువతీ యువలకు ఇటువంటి అవకాశములను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర రెడ్డీస్ లేబొరేటరీస్, లీడ్ కార్పొరేటర్, కె వి సత్యనారాయణ మాట్లాడుతూ పేదరికంలో పుట్టిన విద్యార్థులు కష్టపడి చదివితే విజయం సాధించవచ్చు అని యువతీయువకులకు సూచించారు. ప్రిన్సిపల్ డా బి మురళీకృష్ణ డైరెక్టర డా చంద్రశేకర్ ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీనివాసరావు, రూప్ సుందర్, అవంతి రీసెర్చ్ ప్రిన్సిపల్ రాజు అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన డ్వాక్రా ఎగ్జిబిషన్

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



మన ప్రాచీన హస్తకళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నేటితరం పై ఉందని నగర మేయర్ గోలగాని హరివెంకటకుమారి అన్నారు. నగరంలోని బీచ్ రోడ్డులోని విశ్వప్రియ ఫంక్షన్ హాల్లో అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా సేట్ట్ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా ఎగ్జిబిషన్ ను 32వవార్డు కార్పరేటర్ కందుల నాగరాజుర తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హస్తకళాకారులు తయారు చేసిన ఉత్పత్తులనుప్రతి ఒక్కరూ కొనగోలు చేసి వారిని ప్రోత్సహించాలని కోరారు. హస్త కళాకారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇటువంటి ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత వ్ం హస్త కళాకారుల ప్రోత్సాహానికి వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా స్టేట్ కమిటీ సభ్యులు దేవకి దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిస్ అండ మిసెస్ ఫ్యాషన్ షో

విశాఖపట్నం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



విశాఖ నగరంలో సిఎంఆర్ ఫంక్షన్ హాల్లో క్వీన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో మిస్ అండ మిసెస్ క్వీన్ కార్యక్రమం పేరిట ప్రత్యేకంగా ఫ్యాషన్ షో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్టార్మేకర్ డా.సత యనాంద్ హాజరైయ్యారు. క్వీన్ ఈవెంట్ నిర్వాహకురాలు ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యమానికి వంద మంది పేర్లు ను ఆన్లైన్లో నమోదు చేసుకోగా వీటిలో 30మంది గ్రాండ్ ఫైనాల్కు చేరారని తెలిపారు. ఈ సందర్భంగా స్టార మేకర్ సత్యానంద్ మాట్లాడుతూ తమలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించే విధంగా నిర్వహించిన ఈ ఫ్యాషన్ షోలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ చాలా చక్కగా ప్రతిభను ప్రదర్శించారు. ఎన్నో కళలతో మోడల్ రంగంలోకి వస్తారని వాటిని అధిగమిస్తేనే విజేతలుగా నిలుస్తారన్నారు. ఈకార్యక్రమంలో నిర్వహకులు ఉషారాణి మాట్లాడుతూ ఈవెంట్కు వంద మంది వారి పేర్లును రిజిస్ట్రేసన్ చేసుకోగా ఫైనల్కి 30మంది వచ్చారని వీరిలో న్యాయ నిర్ణేతలతో విజేతలను ప్రకటిస్తామన్నారు. ఈకార్యక్రమం వై వా హర్ష తల్లిదండ్రులు సత్యనారాయణ , రమ పాల్గొన్నారు. క్యాట్ వాక్లతో పాటు ఇతర నృతా యలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## 4న విఓఏలకు లగ్‌పత్‌దీదీపై శిక్షణ : ఏపియం ఆదినారాయణ

రాజవొమ్మంగి, డిసెంబరు 29, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో జనవరి నాలుగో తేదీన విఓఏలకు లగ్‌పత్‌దీదీ అనే నూతన కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం ఉంటుందని వెలుగు ఏపియం ఆదినారాయణ తెలిపారు. మహిళలు ఆర్థికంగా జీవనోపాధులు ద్వారా లక్షాధికారులు కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమే ఈకార్యక్రమ ముఖ్యఉద్దేశ్యమని ఏపియం అన్నారు. ఏవిధంగా రోజువారీ ఆదాయ వనరు కల్పనను మహిళలు కోరుకుంటే దానికి రుణసౌకర్యం కల్పించడానికి ముందుగా విఓఏలు గుర్తించడానికి ఈశిక్షణ అని ఏపియం వెల్లడించారు. మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి అధ్యక్షతన 4తేదీన ఉదయం 10 గంటలు నుండి సాయంత్రం వరకూ శిక్షణ ఉంటుందన్నారు. మండల సమైఖ్య లీడర్లు కూడా శిక్షణలో పాల్గొంటారన్నారు.

# మూలపేట పోర్టు పనులు పరిశీలన

శ్రీకాకుళం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



జిల్లాలోని మూలపేటలో శరవేగంగా జరుగుతున్న పోర్టు పనులను ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ వై.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పోర్టు నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గుడివాడ అమర్నాథ్, సీదిరి అప్పలరాజు, జిల్లా పార్టీ ప్రెసిడెంట్ నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, వరుదు కళ్యాణి, టెక్కలి ఇన్‌చార్జ్ దువ్వాడ వాణి, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో సమస్యలుంటే గుర్తించండి

వీరఘట్టం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే గుర్తించి నివేదిక రూపంలో తమకు అందించాలని తహాశీల్దార్ చందక సత్యన్నా రాయణ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల సెక్టార్ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడారు. మండలంలో 65 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ఇందుకు గాను ఎనిమిది మందిని సెక్టార్ అధికారులుగా నియమించడం జరిగిందని ఆయన అన్నారు. తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి అక్కడ మౌళిక సదుపాయాలు ఉన్నాయా లేవా అలాగే ప్రజలకు అందుబాటులో పోలింగ్ కేంద్రం ఉందా లేదా అంతే కాకుండా ప్రజల వద్దకు వెళ్లి ఇక్కడ పోలింగ్ కేంద్రం వల్ల ఏమైనా సమస్యలు ఉన్నాయా తెలుసుకుంటూ వాటిని తమకు నివేదించాలని ఆయన సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని ఇందుకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించేటప్పుడు సెక్టార్ అధికారితో పాటు ఒక పోలీస్ కూడా ఉంటారని ఆయన అన్నారు. ప్రజలతో అన్ని విషయాలు చర్చించాలన్నారు.



# వీరఘట్టం ఎస్సైగా మురపాక గోవింద

వీరఘట్టం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

వీరఘట్టం ఎస్సైగా మురపాక గోవింద శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన కొత్తూరు పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇంత వరకు ఇక్కడ ఎస్సైగా పని చేసిన ఎం.వి.రమణ బదిలీపై పార్వతీపురంకు వెళ్లారు.

# ఏపీఓ హరినాధ్ ఆధ్వర్యంలో మేట్‌లకు శిక్షణ

రేగిడి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండలం లక్ష్మీపురం సచివాలయంలో ఏపీఓ సంకాబత్తుల హరినాద్ ఆధ్వర్యంలో లక్ష్మీపురం, చాటాయివలస, దేవుదళ, కొమిరి, ఖండ్యాం, వన్నాలి పంచాయతీల మేట్లుకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హరినాథ్ మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం పనులు చేయించాలని వేతనదారులు అందరికీ 272 వచ్చే విధంగా కొలతలు ఇచ్చి పని చేయించాలని తెలిపారు. అలాగే ప్రతీ మేట్ మస్తర్ మరియు ఎన్ఎంఎంఎస్ యాప్ నిర్వహణలో బాధ్యత ప్రకారం పంపించే విధంగా చూడాలని తెలిపారు. అలాగే మేట్లు ఎప్పటికప్పుడు జాబ్‌కార్డులు, వేతనదారులు పని చేసిన వివరాలు రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రవిప్రసాద్, రాంబాబు, సతీష్, ఆనందరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

వీరఘట్టం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

వీరఘట్టం, నవగాం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఈ నెల 30వ తేదీ శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఈఈ టి.గోపాలకృష్ణ శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఈ రెండు సబ్‌స్టేషన్లలో మెయింటెనెన్స్ కారణంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో వినియోగదారులు తమకు సహకరించాలని ఆయన కోరారు.

# జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

కంచిలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం గ్రామంలో బూరగాం యూత్ సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే టీం పేర్లు 2024 జనవరి 1 లోపు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు, సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు కోరారు. మరిన్ని వివరాలకు బి.గాంధీ 7893053651, బద్రి కోదండరావు 9182239191, బద్రి వంశీ 9014745203లను సంప్రదించాలని వారు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఆముదాలవలస, డిసెంబర్ 29 ప్రభాతవార్త



శ్రీకాకుళం-ఆముదాలవలస రోడ్డుపై శుక్రవారం ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సరుబుజ్జిలి మండలం పెద్ద షళంత్రి గ్రామానికి చెందిన మామిడి బాబూరావు (24) మృతి చెందాడు. బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు గురువారం రాత్రి బాబూరావు స్నేహితుడు పెద్ద షళంత్రి ఇండియన్ బ్యాంక్‌లో సహాయ మేనేజర్‌గా పని చేస్తున్న రాజ్‌కుమార్ అనారోగ్యం బారిన పడ్డాడని తెలిసి పరామర్శించడానికి శ్రీకాకుళం వచ్చాడు. శుక్రవారం రాజ్‌కుమార్ బ్యాంకు విధులకు బాబూరావుతోపాటు ద్విచక్ర వాహనంపై పెద్ద షళంత్రికి బయలు దేరారు. ద్విచక్ర వాహనాని రాజ్‌కుమార్ నడుపుతుండగా బాబూరావు వెనుక కూర్చున్నాడు. శ్రీకాకుళం రూరల్ మండలం నందగిరిపేట వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఓవర్‌టేక్ చేస్తూ బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. బైక్ వెనుక ఉన్న బాబూరావు ఆర్టీసీ వెనుక టైరు కింద పడి నుజ్జు అయిపోయాడు. బైక్ నడుపుతున్న రాజ్‌కుమార్ గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు 108లో క్షతగాత్రుడిని రిమ్స్‌కు తరలించి శ్రీకాకుళం రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మృతి చెందిన బాబూరావుకు తండ్రి దాలయ్య, తల్లి రాజు ఉన్నారు. బాబూరావు మృతి చెందడంతో పెద్ద సలాంత్రి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# అంగన్వాడీ ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన జనసేన పార్టీ నాయకులు

ఆముదాలవలస, డిసెంబర్ 29 ప్రభాతవార్త



గత 18 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు న్యాయబద్ధంగా కోరుతున్న డిమాండ్‌లు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలో భాగంగా బూర్జలో అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న పోరాటానికి శుక్రవారం జనసేన పార్టీ నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు, అంపిలి విక్రమ్, ఎంపీటీసీ గేదెల వాసు, రుంకు అనంత్, కిరణ్, అనిల్, ప్రదీప్ మరియు కార్యకర్తలు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కోరుకొండ మల్లేశ్వరరావు మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాదయాత్రలో నా అక్క చెల్లెమ్మలని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది నిరసన చేస్తుంటే పట్టించుకోకుండా జగన్‌రెడ్డి ఉండడం బాధాకరమని అన్నారు. కనీస వేతనం 26వేలు చెల్లించాలన్న డిమాండ్, గ్రాడ్యూటీ, పెన్షన్ డిమాండ్లు అమలు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలు సైతం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎంపీటీసీ అంపిలి విక్రమ్ మాట్లాడుతూ 3 నెలల్లో రాబోయే జనసేన, టీడీపీ సంకీర్ణ ప్రభుత్వంలో అంగన్వాడీల డిమాండ్లు తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ పనులను సచివాలయం ఉద్యోగుల చేత చేయించడం సిగ్గు చేటు అని, ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు. జనసేన పార్టీ తరపున అంగన్వాడీ కార్యకర్తలకు పూర్తి మద్ధతు ప్రకటించారు.

# ఎంపీపీ మురళి చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ

నరసన్నపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త

స్థానిక జెడ్‌పీహెచ్‌ఎస్ సత్యవరంలో ఎంపీపీ చేతుల మీదుగా 28 మంది 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు 30వేల రూపాయలు విలువ చేసే ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఒకలా రత్నమాల, వార్డు మెంబరు నీలం రాజు, విద్యాకమిటీ చైర్మన్ ఎం.బాలరాజు, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు జనం నీరాజనం : స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గడపకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు జనం పల్లెల్లో వైఎస్సార్ సీపీ నాయకులకు నీరాజనం పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శుక్రవారం బూర్జ మండలం ఉప్పినివలస గ్రామంలో గడపగడపకు వెళ్లి ఆ కుటుంబానికి ఈ నాలుగు సంవత్సరాల్లో వివిధ పథకాల ద్వారా అందిస్తున్న మొత్తాన్ని అందుతున్నాయా లేదా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర టిడ్కో డైరెక్టర్ ఖండపు గోవిందరావు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణనాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మండల సచివాలయల కోఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, మండల పార్టీ కన్వీనర్ ఐ.వెంకటరావు, స్థానిక ఎంపీటీసీ నాయకులు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సిరిపురం శ్రీను, దానయ్య, శోబాన్ గణేష్ కోల రాము, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు

సంతబొమ్మాళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండల మహాత్మా జ్యోతిరావు పూలే సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణబాబుపై జిల్లా ఏపీఎంజేపీ కార్యదర్శికు మండల ఎంపీపీ మేరుగు రాజేశ్వరి శుక్రవారం ఫిర్యాదు చేశారు. గత కొద్ది రోజులుగా ఏపీ ఎంజెపి స్కూల్‌లో విద్యాబోధన, ఉపాధ్యాయులు గైర్హాజరుపై వస్తున్న ఫిర్యాదు మేరకు వైస్ ఎంపీపీ పొందల తులసమ్మతో కలిసి వెళ్లి పరిశీలించగా వారి నిర్లక్ష్యం వెలుగు చూసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. నైట్‌డ్యూటీ విషయంలో ఇది వరకే తమకు ఫిర్యాదులు అందడంతో వెళ్లి పరిశీలించగా ఈనెల 23, 24 తేదీల్లో సెలవు పెట్టి 29వ తేదీ వరకు విధులకు ప్రిన్సిపాల్ హాజరు కాలేదని అన్నారు. స్కూల్ మూమెంట్ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్‌లో సెలవు వివరాలను నమోదు చేయలేదని పిర్యాదులో పేర్కొన్నారు. ఉపాధ్యాయిని నిర్లక్ష్యానికి పరిగణనలోకి తీసుకుని విచారణ చేసి స్కూల్ ప్రిన్సిపాల్‌పై తక్షణమే పరిపాలనపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మేరుగు రాజేశ్వరి కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

బూర్జ, డిసెంబర్ 29 ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయంశక్తి సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగాలని నాబార్డు ఏజిఎం కె.వరప్రసాదరావు అన్నారు. మండలంలోని పెద్దపేట సచివాలయం పరిధి కొండపేట గ్రామంలో స్వయంసహాయక సంఘాల మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతమై కుటుంబ పోషణ చేసుకోవడం కోసం అవార్డు ద్వారా రైతులు అనేక పథకాలను అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ కోఆపరేటివ్ బ్రాంచ్ మేనేజర్ పిన్నింటి బాబ్జి, పిఏసిఎస్ డైరెక్టర్ వావిలపల్లి గోవిందరావు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించిన అంగన్వాడీలు

పాతపట్నం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలంటూ గత కొద్ది రోజులుగా అంగన్వాడీలు చేపడుతున్న ఉద్యమంలో భాగంగా బుధవారం పాతపట్నంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి తన క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల లీడర్స్ ఎమ్మెల్యేతో సమావేశమయ్యారు. చాలి చాలని జీతాలతో కుటుంబ పోషణ కష్టసాధ్యంగా మారుతుందని, ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన కారణంగా జీతాలు చాలడం లేదని విన్నవించారు. అందుకుగాను ఎమ్మెల్యే రెడ్డి శాంతి స్పందిస్తూ మమిళలు అంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఎనలేని ప్రేమ అని తప్పనిసరిగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మీకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల విధుల బహిష్కరణ

పాతపట్నం, డిసెంబర్ 29 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ పాతపట్నం బార్ అసిసోయేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. చట్టం 23 ద్వారా సుమారు 90వేల మంది లాయర్ల బతుకు ప్రశ్నార్థకంగా మారుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉర్లాన దాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం పార్లమెంట్‌లో ఆమోదించిందని, తద్వారా రాష్ట్రాల్లో అమలు చేయాలని కేంద్రం సూచించడంతో ఆయా కలెక్టర్ల ద్వారా అమలవుతున్న తీరును ఖండిస్తూ నినాదాలు చేస్తూ న్యాయవాదులు విదులు బహిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మెట్ట రామారావు, సత్యన్నారాయణ, రవి, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అరకును తలదన్నేలా పాతపట్నంను కప్పేస్తున్న పొగ మంచు

## చలితో ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు, పరిసర ప్రాంత ప్రజలు

ప్రభాతవార్త-పాతపట్నం



పాతపట్నం మండల పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కనిష్టతకు పడిపోయింది. మంచు విపరీతంగా కురుస్తుండడంతో రోడ్డు ప్రయాణీకులు సైతం రాకపోకలకు ఇబ్బంది పడుతుండగా చలి వణికిస్తోంది. ఉదయం 9 గంటలు అవుతున్నా మంచు విడిచిపెట్టడం లేదు. ఈ నెలాఖరి దినాలు వచ్చే జనవరిలో జరిగే సంక్రాంతి వేళల్లో కూడా విపరీతంగా చలి ఉంటుందంటూ వాతావరణ శాఖ వెల్లడించింది.

# ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ విడుదల

కంచిలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త




స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీలను మండల విద్యాశాఖా ధికారి సప్పటి శివరాంప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాలు బలోపేతంగా ఉంటే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. కార్యక్రమంలో కె.చిట్టిబాబు, సుదర్శన బెహరా, అధ్యక్ష, కార్యదర్శులు మురళీనాయక్, ఎన్.రవి, గౌరవ అధ్యక్షులు త్రినాధ్‌సాహు, కోశాధికారి త్రినాధ్, శమళ్ల వెంకటరావు, పైల పురుషోత్తంరెడ్డి, నిరంజన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబుతోనే భవిష్యత్తు గ్యారెంటీ

కంచిలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుతోనే ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు గ్యారెంటీ అని తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు అన్నారు. కంచిలి మండలం అంపురం గ్రామ పంచాయతీ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైల రామారావు, గెడ్డం కృష్ణ, కేశవరావు, ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# అన్నెపు దంపతులకు ఘన స్వాగతం

కోటబొమ్మాళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



గత కొన్ని నెలలుగా అమెరికాలో ఉంటూ స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా మండలం జర్జంగి గ్రామానికి చెందిన వైసీపీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి అన్నెపు రామారావు దంపతులకు తిలారు రైల్వేస్టేషన్‌లో శుక్రవారం పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు, మండల బూత్ కమిటీ ఇన్‌చార్జ్ ఎస్.వినోద్, సర్పంచ్ ప్రతినిధి గొద్దు చిరంజీవి, గుంట సోమేష్, హనుమంతు తేజేశ్వరరావు, పలువురు అభిమానులు దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

# విద్యకే ప్రాధాన్యత

కోటబొమ్మాళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. శుక్రవారం మండలంలోని జర్జంగి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలే మారిపోయాయన్నారు. ట్యాబ్‌లను విద్యార్థులు వినియోగించు కోవాలన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలు మించిపోయాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఆంగ్లంలో ధారాళంగా ప్రసంగించడం ఆనంద దాయకమన్నారు. దీనిని విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెపు సుశీల, ఎంపీటీసీ అన్నెపు తులసీబాయి, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్, జీరు రామారావు, ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్, మండల విద్యాశాఖాధికారి 1 సంపతిరావు అప్పలరాజు, ఎంఈఓ 2 ఎల్.వి.ప్రతాప్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు. అనంతరం ఆడుదాం ఆంధ్రాకు సంబంధించి గ్రామంలోని యువకులకు క్రికెట్ కిట్‌లను అందజేశారు.

# పాత్రికేయుని బలవన్మరణంపై దర్యాప్తు నిర్వహించాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

జిల్లాలోని లావేరు మండలం జగన్ పత్రికకు పాత్రికేయునిగా విధులు నిర్వహించిన జి.దామోదరరావు, అలాగే కాళహస్తికి చెందిన ఓ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు రవి బలవన్మరణాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్‌పి) జిల్లా శాఖ అధ్యక్షుడు బోకర నారాయణరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వీరి మరణాలకు కారకులైన వారిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయవాది

జలుమూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త



సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీముఖలింగేశ్వరస్వామిని ఏపీ హైకోర్టు న్యాయవాది కె.సురేష్‌రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారని ఈఓ ప్రభాకరరావు తెలిపారు. ముందుగా హైకోర్టు న్యాయవాదిని పూర్ణకుంభంతో ఈఓ ప్రభాకరరావు, పురోహితులు ఎస్.వి.చలం, నాయుడుగారి రాజశేఖర్ స్వాగతం పలికారు. వారి పేరున గోత్రనామాలు చదివి, స్వామి వారికి పసుపు కుంకుమ, పూలుతో పూజలు చేశారు. స్వామి వారి యొక్క విశిష్టతను తెలిపారు. అతనితో పాటు శ్రీకాకుళం జిల్లా జడ్జి, ఎమ్మార్వో బి.సత్యం కూడా స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పారినాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీముఖలింగేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.4,40,306లు

జలుమూరు, డిసెంబర్ 29 ప్రభాతవార్త



మండలంలోని శ్రీముఖలింగేశ్వరస్వామి వారి హుండీ లెక్కింపు శుక్రవారం శ్రీకాకుళం ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఈఓ ఎం.సుకన్య, ఈఓ ప్రభాకరరావు అధ్యక్షతన జరిపారు. హుండీ లెక్కింపులో రూ.4,40,306లు ఆదాయం వచ్చినట్లు ఈ కార్యక్రమంలో అర్చకులు, గ్రామస్తులు, సత్యసాయి సేవా సమితి కొమనాపల్లి వారు పాల్గొన్నారు.

# మండలస్థాయి మహిళా అధ్యక్షురాలుగా కొండల ఢిల్లేమ్మ

సారవకోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



పెద్దలంబ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండల ఢిల్లెమ్మ సారవకోట మండలం మహిళా విభాగం అధ్యక్షురాలుగా శుక్రవారం నియమితుల య్యారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు పార్టీ కండువ కప్పి అభినందించారు. మండలస్థాయి నాయకులు, పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, వైఎస్సార్ కార్పోరేషన్ అభివృద్ధి చైర్మన్ నక్క తులసీదాసు, ఉప ఎంపీపీలు జి.రామారావు, వై.అసిరయ్య, స్థానిక సర్పంచ్ ఇసై షన్ముఖరావు, బాడాన కృష్ణారావు, పూర్ణిమ రాందాసు, మాజీ సీనియర్ సర్పంచ్‌లు పల్లి కృష్ణారావు, గొర్లె ఢిల్లీరావు, పిఏసిఎస్ అధ్యక్షులు జి.వెంకటరావు, పార్టీ నాయకులు వరుదు దేవీప్రసాద్, ఎన్ని అప్పారావు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కృష్ణదాసు

సారవకోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



పెద్దలంబ గ్రామ పంచాయతీలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలు సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు ఏ ప్రభుత్వాలు అమలు చేయలేకపోయిందన్నారు. ముద్రించిన కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ప్రజలకు చేరువగా పాలన అందించాలని సచివాలయాలు, రైతు భరోసా ఏంద్రాలు, హెల్త్ వెల్‌నెస్ కేంద్రాలు రూ.43 లక్షలతో ఇక్కడ నిర్మించారు. నేడు ప్రారంభం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి పద మ్రప్రియ, పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, లైవ్‌స్టాక్ కార్పోరేషన్ అభివృద్ధి చైర్మన్ నక్క తులసీదాసు, ఉప ఎంపీపీలు జి.రామారావు, యడ్ల అసిరయ్య, స్థానిక సర్పంచ్‌లు ఇసై షన్ముఖరావు, టి.పూర్ణిమ రామదాసు, మాజీ సర్పంచ్‌లు కొండల ఢిల్లీరాజు, పిఏసిఎస్ అధ్యక్షులు జి.వెంకటరావు, మాజీ సర్పంచ్ గొర్లె ఢిల్లీరావు, పల్లి కృష్ణారావు, సర్పంచ్ బాడాన కృష్ణారావు, పార్టీ నాయకులు ఎన్ని అప్పారావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. నేడు ఇదే కార్యక్రమం నారాయణపురం, కురమన్నపేట గ్రామాల్లో ఉంటుంది.



సారవకోట మండలం పెద్దలంబ పంచాయతీలో మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాసు ఆధ్వర్యంలో టీడీపీ నుంచి 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. ప్రభాతవార్త-సారవకోట

**CHANGE OF NAME & DATE OF BIRTH**

I, MUDDADA ANKAMMA mother of No: 15177486 X Rank: L/NK, Name: MUDDADA ASIRINAIDU Unit :118 fd, R/o Peddapadu Village & Po, Srikakulam Thasil & Dist, A.P. My name & Date of Birth is wrongly recorded in my son's Army records as ANKHAMA instead of MUDDADA ANKAMMA & Date of birth is 01.07.1964 instead of 01.06.1961. Please correction in my son's army records vide affidavit for all purposes.

emtpy file:Layout 1 1/1/02 8:45 AM Page 1



## సీతంలో ముగిసిన పెస్ట్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ శిక్షణా తరగతులు



మాధవధార, డిసెంబర్ 29, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో పెస్ట్ కంట్రోల్ మేనేజ్మెంట్‌పై ఎన్.ఐ.పి.హెచ్.ఎం ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విశాఖపట్నంకి చెందిన డి.కె.ఎస్.గ్రూప్ ఆఫ్ కంపెనీ నిర్వహించింది. ఈ శిక్షణా కార్యక్రమంలో సత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు 50 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా.కె.మల్లారెడ్డి, డా.పి.శక్తివేల్, కె.వినోద్‌కుమార్, డి.ప్రకాష్‌రావు విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో వారు విద్యార్థులకు చెదపురు గులు, బొద్దింకలు, నల్లుల నివారణ, వివిధ నియంత్రణ పద్ధతులు, శాని టైజేషన్ పద్ధతులను విపులంగా వివరించారు. సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ్‌రావు, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సాయిదేవమణి, సీతం ప్రిన్సిపాల్ డా.డి.వి. రామమూర్తి, లెఫ్టినెంట్ మజ్జి వరలక్ష్మి, జె.ఎస్. శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమా

### ఇదేనా వైసిపి ప్రభుత్వం తీరు -భారీ వాహనాల నిలుపుదలపై అధికారుల చర్యలేవి? -ప్రభుత్వ తీరుపై టిడిపి నాయకులు ఆగ్రహం



మునగపాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త

అభివృద్ధి కార్యక్రమాలు ఉండవు రోడ్డు విస్తరణ ఆచరణకు నోచుకోదు. ఉన్న రోడ్లైన అభివృద్ధి కావు. ఇది ఆంధ్ర రాష్ట్ర వైసీపీ ప్రభుత్వ తీరు ఒకసారి అవకాశం ఇస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పదంలో నిలుపుతానని గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అభివృద్ధి మాట దేవుడెరుగు ఉన్న రోడ్లు సైతం అధ్వానంగా తయారయ్యి ప్రమాదాలకు గురవుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందించకపోవడం పట్ల ప్రజలు విసిగి ఉన్నారు. దీనికి ఉదాహరణ అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు. ఈ రహదారిపై భారీ వాహనాలు అనుమతించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం పాలకుల స్వలాభం వలన సుమారు 40 నుండి 50 టన్నుల భారీ వాహనాలు ప్రయాణించి నాలుగు సంవత్సరాల కాలంలోనే సుమారు 20 మంది ప్రమాదాలకు గురై మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ప్రజలు, ప్రతిపక్ష నాయకులు, కమ్యూనిస్టు పార్టీలు ఎన్నిసార్లు అధికారులకు,పాలకులకు మొరపెట్టుకున్న స్పందన కానీ రాలేదు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో లారీ నుండి సుమారు అర టన్ను రాయి కింద పడటంతో పరిసరాల్లో, వెనకనుంచి వచ్చే వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. దీనిపై స్పందించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు,మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఆదారి జనార్దన్ వాహనాన్ని నిలుపుదల చేసి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడంతో రవాణా శాఖసిబ్బంది వాహనాన్ని అదుపులో తీసుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భారీ వాహనాల రాకపోకలను నిలుపుదల చేయడంతో పాటు రోడ్డు విస్తరణ అభివృద్ధిపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని వాహనదారులు, వివిధ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## జనవరి ఒకటి నుంచి ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలు



గాజువాక, డిసెంబర్ 29,ప్రభాతవార్త

గాజువాక పాతకర్నవానిపాలెం రామాలయంలో అయోధ్య నూతన శ్రీరామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలు వృద్ధి కార్యక్రమం కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్.ఎఫ్.డిబి సభ్యులు సిరసపల్లి నూకరాజు మాట్లాడుతూ హిందువుల ఐదు వందల ఏళ్ల కల వెలవేరుస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని మోదీ జనవరి నెల ఇరవై రెండో తేదీన మధ్యాహ్నం అయోధ్య నూతన రామ మందిరంలో విగ్రహ ప్రతిష్ట చేసి ప్రారంభిస్తారని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ అయోధ్య నుంచి వచ్చిన ఆహ్వానపత్రం అక్షింతలు శ్రీరాముని చిత్రపటం ప్రతి ఇంటింటికి ఆయా ప్రాంత రామ భక్తులు వెళ్లి నూతన సంవత్సరం జనవరి ఒకటో తేదీ నుండి అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సలాది వెంకటరమణ, తూట సోమశేఖర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ బాక్సర్‌లకు పశ్చిమ వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆర్థిక చేయూత



గాజువాక, డిసెంబర్ 29,ప్రభాతవార్త

మల్కాపురం యాదవ వీధి ప్రాంతానికి చెందిన వాకాడ రేష్మి యాదవ్ వాకాడ ప్రవళిక యాదవ్ ఇటీవల విజయనగరంలో జరిగిన అండర్ 17 అండర్ 19 బాలికల విభాగంలో జరిగిన బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. వీరిని వైఎస్ఆర్సిపి పశ్చిమ సమన్వయకర్త ఆర్డర్ ఆనంద్ కుమార్ శుక్రవారం అభినందించి వారికి రూ.15 వేలను ఆర్థికసాయంగా అందించారు. ఈ బాలికలు ఇద్దరు వచ్చేనెల 3, 4, తేదీన న్యూఢిల్లీలో జరగనున్న నేషనల్ బాక్సింగ్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో 60వ వార్డ్ కార్పొరేటర్ పీవీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో కొనసాగుతున్న క్రిస్టమస్ వేడుకలు

### ఐ ఓపెనర్స్ డైరెక్టర్ డా.కుమార్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు



పాయకరావుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త

పట్టణంలోని చిత్ర మందిర్ థియేటర్ వెనుకవైపున గల ఐ ఓపెనర్స్ డైరెక్టర్ డాక్టర్ కుమార్ ఆర్కె ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు యేసు క్రీస్తుకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యువతీ, యువకులు, క్వయిర్ టీమ్ ప్రత్యేక గీతాలు ఆలపించారు. సండే స్కూలు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఎలక్ట్రికల్ లైటింగ్, బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సెంట్రల్ అమెరికాకు చెందిన డా.లూయిస్, రాజమండ్రికి చెందిన రిటైర్డ్ డిజిఎం అజయ్‌పాల్ ముఖ్య అతిధులుగా విచ్చేసారు. అడ్డురోడ్డుకు చెందిన డా.డానియేల్ క్రీస్తు యేసు గురించి విశిష్ట వాఖ్య సందేశం అందజేశారు. యేసుక్రీస్తు జననం విశిష్టత, ఆవశ్యకతను గూర్చి భోధించారు. ఈ కార్యక్రమంలో ఐ ఓపెనర్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కుమార్ నిర్మల దంపతులు, స్థానిక పాస్టర్ డా.కె.జాన్ డేవిడ్, సిబ్బంది సతీష్, శివ, అయ్యారావు, పండు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు సమాజంలో గర్వంగా చెప్పుకునే విధంగా చదవండి

### లక్ష్యాలను నిర్దేశించుకోండి : ఎస్సై విభూషణరావు



నక్కపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

తల్లిదండ్రులు సమాజంలో తమ బిడ్డలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆలోచనతో నిత్యం ఎదురు చూస్తుంటారని వాళ్ళ ఎదురుచూసే చూపు లకు ఎప్పుడైతే గౌరవించి ఉన్నతంగా చదువుకుంటామో అనుకున్న లక్ష్యాలు చేరుకుంటామని ఆ విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నక్కపల్లి ఎస్సై ఏ.విభూషణలో పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని జానకయ్య పేట ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో పలు చట్టాలు విషయమై ముఖాముఖిగా మాట్లాడారు. ఆకతాయిలు బాధ్యత లేకుండా వ్యవహరిస్తారని అటువంటి వారి విషయంలో జాగ్రత్తగా వివరించాలని ఎవరి వల్ల అయినా ఎటువంటి నష్టం వాటిల్లిన తక్షణమే సమాచారం అందజేయాలని సూచించారు. అటువంటివాడు అదే పనిగా తిరుగుతున్నాడు అంటే సమాజానికి ఉపయోగపడే ఆలోచనతో ఉండాలని వాళ్లు చెప్పే మాయమాటలకు ఏ ఒక్కరు కూడా లోన వద్దని చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా చదవాలని కోరారు. జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రతి ఒక్కరు ప్రతిరోజు పరిశీలన చేసుకోవాలని అన్నారు. ఎటువంటి సమస్య ఏదైనా అందుబాటులో పోలీసులు ఉంటారని వారికి సమాచారం అందజేయాలని సూచించారు. బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే తల్లిదండ్రులకు అవగాహన కల్పించండి లేకపోతే తక్షణమే సమాచారం అందజేయాలని అన్నారు. విద్యార్థినులను ఎవరైనా ఇబ్బందులు పెట్టాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరికైనా ఎటువంటి సమస్య ఎదురైన 94407 96105 ఫోనుకి ఫోన్ చేసి సమాచారం అందచేయాలని కోరారు.





పదో తరగతి విద్యార్థుల కోసం డిసిఈబి ముద్రించిన పరీక్ష మెటీరియల్ 1200 మంది విద్యార్థులకు హెటిరో పంపిణీ చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు (మణిరాజు) మాట్లాడుతున్న దృశ్యం.. వారి సేవలను కొనియాడారు. (నక్కపల్లి ప్రభాతవార్త)

## హెటిరో సేవలను వెలకట్టలేం: ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు....

### విద్యకు పెద్దపీట వేస్తాం: కుల్లయ్య రెడ్డి... పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతి....



నక్కపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంతో పాటు అనకాపల్లి జిల్లాలో హెటీరో సంస్థ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు, చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి విద్య వైద్యం త్రాగునీరు గ్రామాల అభివృద్ధికి అందిస్తున్న సేవలకు వెలకట్టలేమని యలమంచిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు కొనియాడారు. మండలంలోని వేంపాడు ఉన్నత పాఠశాలలో గురువారం సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు సిద్ధం చేసిన స్టడీ మెటీరియల్, 2023 సంవత్సరంలో పదో తరగతి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు మాట్లాడుతూ మండలంలోని హెట్టిరో సంస్థ అందిస్తున్న సేవలను ఉపయోగించుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు మాట్లాడుతూ డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న సహకారం ఊహించని, మండలంలోని వేంపాడు పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు అందించారని అన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు గ్రామంలో తాగుతున్నామంటే హెటిరో సంస్థ అందిస్తున్న సహాయమని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి నరేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గత పదేళ్లగా విద్యాసంస్థల అభివృద్ధికి విద్యార్థుల చదువులకు అందిస్తున్న సేవలు వలన ఎంతోమంది ఉన్నత చదువులు చదువుకునేందుకు అవకాశాలు ఏర్పడ్డాయని అన్నారు. మండలంలోని నాడు నేడు ద్వారా కొన్ని పాఠశాలలు అభివృద్ధికి నోచుకున్నప్పటికీ కొన్ని పాఠశాలలు అభివృద్ధికి నోచుకోలేదని అవకాశం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఫర్నిచర్ పదో తరగతి అనంతరం ఉన్న చదువులుకి వెళ్లేందుకు కోచింగ్ అందించే ఉపాధ్యాయులను నియమించాలని నవోదయ కోచింగ్‌కు ఉపాధ్యాయులు నియమించాలని కంప్యూటర్ టీచర్స్‌ను పాఠశాల అందించాలని భవనానికి సహాయం అందజేయాలని, ఈ విధంగా పలు సమస్యలను యాజమాన్య దృష్టి తీసుకు వచ్చారు. స్పందించిన హెటిరో సేఫ్టీజియం కుల్లయ్య రెడ్డి, ఫైనాన్స్ జిఎం ఎం.సుబ్బారెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి పేదవాళ్ల జీవితాలు తెలిసిన వ్యక్తిని అని అందు కోసమే ప్రధానంగా విద్య విషయంలో వెనుకడుగు వేయకుండా ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన అన్ని వసతులు సమకూర్చాలని ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలతో ముందుకు పోతున్నామని అన్నారు. పది సంవత్సరాలుగా మండలంలోని పలు పాఠశాలలు కాకుండా మిగతా పాఠశాలలో కూడా అభివృద్ధి చెందే విషయంలో ఆలోచిస్తూ చదువు లేకుండా సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. 1200 మంది 10 వ తరగతి విద్యార్థులకు రెండు లక్షల 40 వేలు రూపాయలు ఖర్చు చేసి 13 పాఠశాలలకు ఈ ఏడాది కూడా 10వ తరగతి పరీక్ష స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగిందని అన్నారు. 2023 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 21 మంది విద్యార్థులకు సుమారు 6 లక్షల రూపాయలు నగదు బహుమతిగా అందజేయడం జరిగిందని, మొదటి బహుమతి 10000, రెండో బహుమతి 7500, మూడో బహుమతి 5000 చొప్పున అందించమని అన్నారు. కొన్ని నిబంధనలు బట్టి తప్ప ప్రాథమిక ఉన్న మేరకు పాఠశాలల అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. అందరం కింద స్థాయి నుంచి వచ్చిన వారమేనని పేదవాళ్లు కష్టాలు ఏంటో తెలిసిన వాళ్ళమని అందుచేతనే చైర్మన్ విద్య వైద్యం తాగునీరు గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా ముందడుగు వేస్తూ పయనిస్తున్నామని అన్నారు. అనకాపల్లి జిల్లా లోనే నక్కపల్లి మండలం పదో తరగతి పరీక్షల్లో మొదటి స్థానంలో నిలిచాలని ఆకాంక్షించారు ప్రధానంగా ఇంగ్లీష్ మీడియం విషయంలో విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. నోడల్ హెచ్ఎం వేమగిరి నూకరాజు మాట్లాడుతూ హెటిరో సంస్థ సహకారం వలన గత తొమ్మిదేళ్లగా మండలంలోని విద్యాలయాలు అన్ని విధాలుగా అభివృద్ధిలోకి వచ్చాయని పాఠశాల విషయంలో ఏ సహకారం అడిగిన ఆనాడు కాదనలేదు ఈనాడు కాదనలేదని అన్నారు. డాక్టర్ బండి పార్థసారథి రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. పాఠశాల వారీగా పదో తరగతి పరీక్షా స్టడీ మెటీరియల్ తో పాటు నగదు బహుమతులను కూడా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు ఉపవిద్య శాఖ అధికారి అప్పారావు, జిఎంలు కుల్లయ్య రెడ్డి, సుబ్బారెడ్డి, అయినంపూడి మణి రాజుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద నూక రత్నం, ప్రధానోపాధ్యాయులు సుందర్రావు, నర్సింగరావు, రాజయ్యపేట ప్రధానోపాధ్యాయులతోపాటు సహోపాధ్యాయులు ఫల్గుణ రావు, డివి సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో 30,919 మందికి రూ.20.33 కోట్ల విద్యా దీవెన : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

### 4వ విడత జగనన్న విద్యా దీవెన నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి



అనకాపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

జిల్లాలో జగనన్న విద్యాదీవెన క్రింద 30,919 మంది విద్యార్థులకు రూ.20 కోట్ల 33లక్షల 16వేల 588లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు. పేద విద్యార్థులు పెద్ద చదువులకై పూర్తి ఫీజు రీఎంబర్స్మెంట్ క్రింద జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, తదితర కోర్సులు చదివే విద్యార్థులకు 4వ విడత క్రింద జిల్లాలో బి.సి.కార్పొరేషన్ ద్వారా 27,099 మంది బి.సి,ఈబిసి, కాపు విద్యార్థులకు రూ.17,64,09,496లు, ఎస్.సి సంక్షేమ శాఖ ద్వారా 3,194 మంది విద్యార్థులకు రూ.2,33,51,626లు, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 431 మంది విద్యార్థులకు రూ.21,30,692లు, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 195 మంది క్రిస్టియన్, ముస్లిం,మైనారిటీ విద్యార్థులకు రూ.14,24,774లు మొత్తం 30 వేల 919మంది విద్యార్థులకు రూ.20 కోట్ల 33 లక్షల 16 వేల 588లను తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో జమ అవుతాయని వివరించారు. ఈ సందర్భంగా జగనన్న విద్యా దీవెన 4వ విడత నిధుల పంపిణీ నమూనా చెక్కును తల్లులు, విద్యార్థులకు అందజేశారు. ఇదే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా భీమ వరం నుండి లాంఛనంగా ప్రారంభిస్తూ 8,09,039 మంది విద్యార్థులకు లబ్ది చేకూరేలా రూ.584 కోట్లను బటన్ నొక్కి నేరుగా తల్లులు,విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో జమచేశారు. క్రమం తప్ప కుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపులు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నేడు అందిస్తున్న రూ.584 కోట్లతో కలిపి విద్యా దీవెన,వసతి దీవెనల క్రింద ఇప్పటివరకు రూ.18,576 కోట్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. అనకాపల్లి కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బి.వరాహ సత్యవతి, బీసీ సంక్షేమ శాఖ డిడి కే.రాజేశ్వరి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, ఏబిసిడబ్ల్యూవోలు ఏఎస్డబ్ల్యూఓలు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తిరువీధుల మెరసిన దేవ దేవుడు



నక్కపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఉపమాక క్షేత్రంలో ధనుర్మాస అధ్యయనోత్సవాల్లో భాగంగా శుక్రవారం పుణ్యకోటి వాహనంపై స్వామి వారు ఊరేగుతూ మాఢ వీధుల్లో భక్తులకు అపురూప దర్శనమిచ్చారు. ఉభయ దేవేరుల తో కూడిన స్వామివారి ఉత్సవమూర్తిని పుణ్యకోటి వాహనంపై పుష్ప మాలలు,పట్టు పీతాంబరాలతో అలంకరించి తిరువీధి సేవ నిర్వహించారు. పల్లకిపై గోదాదేవి అమ్మవారిని అలంకరిం చి తిరువీధి సేవ నిర్వహించారు.అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు పూజా కార్యక్రమాలు చేసి, హారతులిచ్చారు.భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఎస్.సి.ఎస్.టి.లపై అత్యాచారాలు జరగకుండా పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి డిసెంబర్ 29, ప్రభాతవార్త

జిల్లాలో ఎస్సీఎస్టీలపై ఎటువంటి అత్యాచారాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని తెలిపారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లో పౌర హక్కుల దినోత్సవం గురించి విస్తృత అవగాహన పెంచాలన్నారు. జిల్లా ఎస్పి కె.మురళి కృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, అనకాపల్లి ఆర్డిఓ చిన్ని కృష్ణ, నర్సీపట్నం ఆర్డిఓ జయరాం, అనకాపల్లి పరవాడ డీఎస్పీలు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అజయ్‌బాబు సభ్యులు డిహెచ్ఓ జి.ప్రభాకర్ రావు, విఐపిఆర్ఓ కే.ఇంద్రావతి, డిపిఓ ఆర్.శిరీష రాణి, ఆర్ మధుబాబు, ఎం.అప్పలరాజు ఈశ్వరరావు బి.అప్పారావు, జే.తరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలను సందర్శించిన జేసి



పాడేరు, డిసెంబర్29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా సంయుక్త కలెక్టర్ కే.కార్తిక్ శుక్రవారం హుకుంపేట కెజిబివి పాఠశాలను మొట్టమొదటి సారిగా సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో పలు విషయాలు చర్చిం చారు. నాడు-నేడు కింద జరిగిన అభివృద్ధిని జిల్లా విద్యాశాఖాధికారి గౌరీశంకర్ జేసికి వివరించారు. పాఠశాలలో అందుబాటులో వున్న మౌలిక సదుపాయాలు, టాయిలెట్ సదుపాయాలపై ఆరా తీసిన జేసి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని, సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని, పరీక్షలకు మానసికంగా సంసిద్ధులు అయ్యే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు.

## సీఎం చిత్రపటానికి విద్యార్థులు పాలాభిషేకం...



నక్కపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత చదువులకు వెళ్లేందుకు ప్రోత్సహించే విద్యా దీవెన సకాలంలో విద్యార్థులకు అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రుణం తీర్చుకునేందుకు ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు సిద్ధపడి ఉండాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. విద్యా దీవెన కార్యక్రమంలో భాగంగా స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థి విభాగపు వైఎస్ఆర్సిపి జిల్లా కన్వీనర్ కొప్పిశెట్టి హరిబాబు నాయకత్వంలో రామకృష్ణతో పాటు విద్యార్థులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జగన్ నాయకత్వం వర్థిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వేంపాడు పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు (మణిరాజు), మండల పరిషత్తు ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదరపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను సురేష్ రాజు, మాజీ ఎంపిటిసి మన బాల తాతారావు, మాజీ ఉప సర్పంచ్ దేశెట్టి గంగా నాగేశ్వరరావు, గొడుగుల బంగారు రాజు, అల్లాడ కొండబాబు, సకురు రమణ, ముద్ద శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఆడుదాం- ఆంధ్ర క్రీడా శిబిరాన్ని పరిశీలించిన శాప్ ఎం.డి



పాడేరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర క్రీడా ప్రాధికరిక సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.ఎంధ్యాన్ చంద్ర శుక్రవారం పాడేరు జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఆడుదాం.. ఆంధ్ర క్రీడా పోటీలను తిలకించారు. నేటి ఉదయం విశాఖపట్నం నుండి జిల్లా ప్రధాన కేంద్రం పాడేరు చేరుకున్న ధ్యాన్ చంద్రను జేసి కార్తిక్ స్వాగతం పలికి క్రీడా మైదానానికి తీసుకు వెళ్ళారు. అక్కడ వివిధ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం అనంతరం విసి అండ్ ఎండి మాట్లాడుతూ క్రీడాకారులు వారికి ఇష్టమైన క్రీడలలో పాల్గొని విజయం సాధించటానికి కృషి చేయాలని సూచించారు. ఒక వేల ఓడిపోయినా భాద పడకుండా క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని సూచించారు.

## స్పందనకు 76 వినతులు



పాడేరు,డిసెంబరు29, ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం- స్పందనకు 76 ఫిర్యాదులు అందాయి. జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, సబ్కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సంయుక్తంగా వివిద మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. చింతపల్లి మండలం అంజలి శనివారం పంచాయతీ పాలమామిడి గ్రామస్తులు సి.హెచ్.వెంకటరావు, ఎస్.కామేశ్వరరావు తదితరులు మాడెంబంధ గ్రామం నుండి పాలమామిడి గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. పాడేరు మండలం పాత పాడేరు జగనన్న గృహకల్ప లేఅవుట్లో రహదారి, విద్యుత్తు, తాగునీటి సదుపాయాలు కల్పించాలని పల్టాసింగ్ లక్ష్మి, కె.రాములమ్మ తదితరులు వినతిపత్రం అందజేసారు. దుంబ్రిగుడ మండలం రంగిలిసింగి పంచాయతీ కుడబీర్ గ్రామస్తులు గ్రామంలో బోర్వెల్ పాడైపోయి తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని బోర్వెల్ మరమ్మతులు చేయాలని కె.రాము, కిల్లో మల్లేశ్వరరావు అర్జీపత్రంలో కోరారు. పాడేరు మండలం కుజ్జెలి గ్రామస్తులు టి.ఈశ్వరమ్మ, కిల్లో సత్యవతి, టి.మణి, చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ గెద్రలగెడ్డ గ్రామస్తుడు కొర్రా మల్లేశ్వరరావు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కోసం దరఖాస్తులు చేసారు. పాడేరు మండలం మినుములూరు సర్పంచ్ లంకెల చిట్టెమ్మ మినుములూరు నుండి సంగోడి వరకు ఉపాధిహామీ పథకంలో రోడ్డు నిర్మించాలని మినుములూరు గ్రామంలో అసం పూర్తిగా ఉన్న జల్‌జీవన్ తాగునీటి పథకాన్ని పూర్తి చేయాలని వినతి పత్రం అందజేసారు. డిఆర్ఓ వి.వి.రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వి.వి.ఎస్.శర్మ, పి.మురళీ కృష్ణ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు, డివిజనల్ పంచాయితీ అధికారి పి.ఎస్.కుమార్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాలసుందరబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ యువజన విభాగం చింతపల్లి మండలాధ్యక్షులుగా గెమ్మిలి రవి



పాడేరు, డిసెంబర్29, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం చింతపల్లి మండల అధ్యక్షుడిగా గెమ్మిలి రవి నియమితులయ్యారు. ఈ సందర్భంలో రవిని పాడేరు శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తన క్యాంపు కార్యాలయంలో దృశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో యువత భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలని దానికోసం రవి లాంటి వారంతా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యువజన విభాగం మండల అధ్యక్షులుగా నియమి తులైన రవికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి. పాడేరు, జి.మాడుగుల, గూడెం, జీకె వీధి నాయకులు పాల్గొన్నారు.

## 2022 - 23 ఏడాది నాల్గవ విడత జగనన్న విద్యా దీవెన విడుదల

### అల్లూరి జిల్లాలో 11,622 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు రూ.5.65 కోట్లు నిధులు జమ



పాడేరు,డిసెంబర్ 29, ప్రభాతవార్త

జగనన్న విద్యా దీవెన క్రింద జిల్లాలో 11,622 మంది విద్యార్థులకు చెందిన రూ.5,65,09,829లు సంబంధిత విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ అయ్యాయి. 2022 -23 ఏడాది నాల్గవ విడత జగనన్న విద్యా దీవెన ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన రెడ్డి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నుండి శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్రంలో 584 కోట్లు తల్లుల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జమచేశారు. కలెక్టరెట్ మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ఏ సమస్యనైనా అధిగమించాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. డిగ్రీ తర్వాత సివిల్ సర్వీసెస్‌కు ఉన్న పథకాన్ని వినియోగిం చుకోవాలని సూచించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ప్రభుత్వం బిడ్డ పుట్టిన దగ్గర నుండి విదేశీ విద్య వరకు వివిధ పథకాలు అందజేయడం ప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. అలాగే విద్యకు పేదరికం అడ్డుకాకూడదు అన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జిల్లాలో 390 మంది ఎస్.సి విద్యార్థులకు రూ.28,27,919లు, 9,669 మంది ఎస్.టి విద్యార్థులకు రూ.4,40,04, 610లు, 1,173 మంది బి.సి విద్యార్థులకు రూ.71,70,505లు, 108 మంది ఇ.బి.సి విద్యార్థులకు రూ.8,32,914లు, 233 మంది కాపు విద్యార్థులకు రూ.12,82,502లు మంజూరు జరిగింది. 39 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు రూ.2,64,254లు, 10మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకు రూ.1,27,125లు జమచేశారన్నారు.

## సామాజిక న్యాయానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్

### హుకుంపేట సామాజిక సాధికార యాత్రలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



హుకుంపేట, డిసెంబర్29,ప్రభాతవార్త

ఈ దేశంలోనే గిరిజన పక్షపాతిగా నిలిచిన ఏకైక నాయకుడు సి ఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఒకరేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సామాజిక సాధికార యాత్రలో ఆమె పాల్గొని మాట్లాడారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ ఐటి, భారీ పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన పక్షపాతిగా నిలిచిన జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా గిరిజనలు అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ ఆదివాసి ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు ఆయన చేసిన కృషి ఇదివరకు ఏ నాయకుడు చేయలేదని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కొనియాడారు. దేశంలోనే సామాజిక న్యాయానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారని ఆమె పునరుద్ఘాటించారు. పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ పాల్గొన్న ఈ కార్యక్రమానికి అరకు, పాడేరు నియోజకవర్గాల ప్రజలు భారీ ఎత్తున హాజరయ్యారు.

## డ్రైనేజీ పనులకు భూమి పూజ



యలమంచిలి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో 13వ వార్డులో కోర్టు పేట వీధిలో శుక్రవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ గుప్త డ్రైనేజీ పనులకు భూమి పూజ నిర్వహించారు. సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వీధిలో వర్షాలకు రోడ్లు జలమయమై ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలువలు లేకపోవడం వల్లే ఈ సమస్య వస్తుందని తక్షణం కాలువ నిర్మాణం చేపడుతున్నట్లు గుప్తా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేపీ కొండలరావు మున్సిపల్ ఏఈ కౌన్సిలర్లు చాగంటిరాజు వైసీపీ నాయకులు డా.త్రినాథ్ దొడ్డి వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.